మాగజైన్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-12-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 309, పేజీలు : 12 వెల : 6.50


మరో రెండుసార్లు అధ్యక్ష పదవిలో పుతిన్
5లో
ముగ్గురు సిఎంల ఎంపికకు కేంద్ర పరిశీలకులు

# నేనున్నా, సాయం చేస్తా

## తుఫాను బాధితులను ఓదార్చిన సిఎం జగన్

### ప్రతి ఇంటికి వలంటీర్లు వచ్చి సాయం పంపిణి

### స్వర్ణముఖిపై రూ.30కోట్లతో హైలెవెల్ బ్రిడ్జి మంజూరు



శుక్రవారం తిరుపతి జిల్లాలోని తుఫాను బాధిత ప్రాంతాలను పరిశీలిస్తున్న సిఎం జగన్

**వాకాడు, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** మిచౌంగ్ తుఫానుతో ఇబ్బందులు పడ్డ రైతులు, ప్రజలు ఓ ఒక్కరూ భయపడొద్దని అందర్నీ తప్పక తాను ఆదుకుంటానని ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం తిరుపతి జిల్లాలో ముఖ్యమంత్రి తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత తిరుపతి నుంచి హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే చేశారు. తుఫాను నష్టంపై జిల్లా కలెక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలిరెడ్డి పాళ్యం- గంగన్నపాళ్యం మధ్యలో స్వర్ణముఖి నదికి పడిన గండిని పరిశీలించారు. పంట నష్టపోయిన రైతుల ఆవేదన చూసి చలించి పోయారు. అనంతరం తుఫాను బాధితులు, రైతులతో నేరుగా మాట్లాడారు. సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. విద్యుత్, రహదారులు, తాగునీటి సౌకర్యాలను పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను సందర్భంగా ఈ ప్రాంతాల్లో 92 సహాయక శిబిరాలు ఏర్పాటుచేశామన్నారు. 8364 మందిని ఈ శిబిరాలకు తరలించామన్నారు. దాదాపు 60వేలమందికి రేషన్‌బియ్యం 25 కిలోలు, కందిపప్పు, పామాయిల్, ఎర్రగడ్డలు, బంగాళాదుంపలు అందించామన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ వాలంటీర్, సచివాలయ వ్యవస్థ ఉందన్నారు. ఏ ఒక్కరికీ నష్టం జరగకుండా చూస్తానని పేర్కొన్నారు. తుఫాను ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు తలా రూ.2500లు అందిస్తున్నట్లు తెలిపారు. మరో నాలుగు రోజుల్లో ప్రతి ఇంటికి వాలంటీర్లు వచ్చి నగదు అందిస్తారన్నారు. ఎవరెవరు పంటలు వదేశారో, నష్టపోయారో వారికి ఎనభైశాతం రాయితీతో విత్తనాలు అందిస్తామన్నారు. ప్రజలు, రైతులకు అవసరమైన సౌకర్యాలు జిల్లా కలెక్టర్లు దగ్గరుండి పూర్తి చేస్తారన్నారు. పలుచోట్ల కరెంట్ పునరుద్ధరణ చేపట్టామనిమరికొన్ని చోట్ల పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ల ≫2

# గ్రూప్-1 భర్తీకి నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం 24గంటలకు ముగియక మునుపే మరో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.గ్రూప్-1 సర్వీసుల్లో ఉద్యోగుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. నిన్న గ్రూప్-2 సర్వీసుల నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీపీఎస్సీ శుక్రవారం గ్రూపు-1 పరీక్షలకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఏపీలో 81 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదలైంది.ఈ పరీక్షలకు మార్చి17న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తారు. డిప్యూటీ కలెక్టర్-9, డీఎస్పీలు 26 పోస్టులకు నోటిఫికేషన్ విడుదలైంది.గ్రూప్‌వన్ సర్వీసులకు జనవరి 1 నుంచి జనవరి 21 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.డిప్యూటీ కలెక్టర్ 9, డిఎస్పీలు 26, ట్యాక్స్ అసిస్టెంట్లు 18,రీజినల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్లు ఆరు, కోఆపరేటివ్ సర్వీసెస్‌లో డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టులు5, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్లు-4, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి పోస్టులు-3, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్/ అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి పోస్టులు 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ పోస్టులు 2, జైళ్ల శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్,జిల్లా బీసీ వేల్ఫేర్ ఆఫీసరు,మున్సిపల్ కమిషనర్ గ్రేడ్11,అసిస్టెంట్ ప్రొబిషన్, అండ్ ఎక్సైజ్ సూపరిం టెం డెంట్ పోస్టులకు ఒక్కొక్కటికి నోటిఫికేషన్ విడుదలైంది.ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ≫2



# తృణమూల్ ఎంపి మహువాపై వేటు

### లోక్‌సభనుంచి బహిష్కరణ

### ప్రశ్నలకు డబ్బు వ్యవహారం

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాను లోక్‌సభ నుంచి బహిష్కరించారు.డబ్బులు తీసుకుని ప్రశ్నలు అడిగారన్నకేసులో ఆమె ఎథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదికను లోక్‌సభ ఆమోదించింది. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటూ ఎంపీ మహువామొయిత్రాపై బహిష్కరణ వేటు పడింది. ఈ వ్యవహారంపై విలువల కమిటీ ఇచ్చిన నివేదికను లోక్‌సభ ఆమోదించింది. 'ఎంపీ మహువా అనైతికంగా, అమర్యాదగాను ప్రవర్తించారని కమిటీ చేసిన తీర్మానాన్ని సభ అంగీకరించింది. ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దుచేస్తూ .. ≫2



# మిజోరం సిఎంగా లాల్దుహోమా ప్రమాణం

**ఐజ్వాల్, డిసెంబరు 8:** మిజోరామ్ ముఖ్యమంత్రిగా జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ అధినేత లాల్దుహోమా ప్రమాణ స్వీకారం చేసారు. ఇతర జడ్‌పిఎం నాయకులు కూడా మంత్రులుగా రాజ్‌భవన్ కాంప్లెక్స్‌లో ప్రమాణ స్వీకారాలుచేసారు. ముందురోజు జడ్‌పిఎం శాసనసభా పక్ష సమావేశం జరిగింది. నాయకుడిగా లాల్దుహోమాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిప్యూటి నేతగా కె.సప్దంగాను ఎన్నిక చేసుకున్నారు. జడ్‌పిఎం మీడియా సెల్ ప్రధానకార్యదర్శి ఎడీ జోసాంగ్లియానా మాట్లాడుతూ వాల్ ఉపా మండలి అంటే పార్టీ సలహా మండలి లాల్దుహోమాను కలిసి మంత్రివర్గం కూర్పుపై చర్చిం ≫2




# నేటి నుండి మళ్లీ లోకేష్ 'యువగళం'

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్ర 217వ రోజు కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ఉదయం 8గంటలకు శీలంవారిపాకలు జంక్షన్ నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు.9.30గంటలకు కోనపాపపేటలో మత్స్యకారులతో సమావేశం, శ్రీరాంపురంలో ఎస్సీలతో సమావేశం జరుగుతుందన్నారు.11.05గంటలకు పాదయాత్ర తుని అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశిసుంది.12.05గంటలకు జిఎంఆర్ హాస్పటల్ వద్ద భోజనం విరామం.3.00గంటలకు కాకినాడ సెజ్ బాధిత రైతులతో ముఖాముఖి సమావేశం.సాయంత్రం 4.00గంటలకు జిఎంఆర్ హాస్పిటల్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుంది. 4.30గంటలకు బుచ్చయ్యపేట సెంటర్‌లో గ్రామస్థులతో సమావేశం, 6.00గంటలకు వాకదారిపేట సెంటర్‌లో మాటామంతీ. 6.45 గంటలకు పెరుమాళ్లపురం దివీస్ ఫ్యాక్టరీ వద్ద స్థానికులతోసమావేశం. 7.00 గంటలకు ఒంటిమామిడి కొత్తపాకల ≫2

# ఓటర్ల జాబితాలో అన్నీ అవకతవకలే

### ముసాయిదాలో ఇంకా డబుల్ ఎంట్రీలు, మృతుల పేర్లు

### ప్రధాన ఎన్నికల అధికారికి చంద్రబాబు లేఖ



**అమరావతి, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార పార్టీ ఓట్ల అవకతవలకు పాల్పడుతోందని రాష్ట్ర ప్రధాన ఎన్నికలఅధికారికి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు శుక్రవారం లేఖ రాశారు. ఎలక్ట్రోరల్ మాన్యువల్ 2023 ప్రకారం ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు జరగటం లేదన్నారు. మాన్యువల్ ప్రకారం జనాభాపరమైన సారూప్య ఎంపికలు, ఫొటోగ్రాఫిక్ సారూప్య ఎంపికలు పరిశీలించి, డబుల్ ఎంట్రీలను తొలగించాలని, కానీ ఓటర్ల జాబితాలో అనేక నియోజకవర్గాల్లో ఇప్పటికీ డబుల్ ఎంట్రీలు గుర్తించబడుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు గుర్తించిన మరణాల సమాచారం, రాష్ట్ర డేటా బేస్‌లోని బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రార్ సమాచారం మేరకు ఇఆర్‌ఓలు మరణించిన వారి ఓట్లను తొలగించాలన్నారు. కానీ, దురదృష్టవశాత్తూ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఇప్పటికీ మరణించిన వారి ఓట్లు దర్శనమిస్తున్నాయని చంద్రబాబు లేఖలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్ -1960 ప్రకారం ఓట్లను ఇంటి నెంబర్ల ప్రకారం క్రమంగా ఉండేలా చూడాలని, కానీ,నేటికీ దీనికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అర్హత లేని వారికి సైతం ఫామ్ -6 ద్వారా ఆన్‌లైన్‌లో ఇష్టానుసారంగా ఓట్లు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా ఇష్టా నుసారం ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని, వీటిపై మా అభ్యంతరాలపై నేటికీ దృష్టిపెట్టలేదన్నారు. డైరెక్ట్‌గా గానీ, ఆన్‌లైన్‌లో గానీ, ఫామ్-7 దరఖాస్తులను స్వీకరించరాదని, ఓటుపై అభ్యంతరం లేవనెత్తి ఓట్లను తొలగించాలని కోరుతున్న వారు కచ్చితంగా ఆధారాలు చూపించాల్సి ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఎలాంటి విచార ≫2

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

### గ్రామాలనడుమ పక్కా రహదారుల ఏర్పాటు

### మండల, డివిజన్ కేంద్రాలకు రోడ్డు సౌకర్యం

### రహదారి రక్షణ ఏజెన్సీ ఏర్పాటు: సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రవాణా వ్యవస్థ సులభతరం చేసే దిశలో గ్రామీణ ప్రాంతాల్లో పటిష్టమైన రోడు నిర్మిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు,ప్రభుత్వం గ్రామీణ రహదారుల వ్యవస్థ విషయంలో పూర్తి శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.ఏపీలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా వ్యవస్థ సులభతరం కానున్నది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో దశలవారిగా మొత్తంగా రూ.నాలుగువేల కోట్లకు పైగా నిధులను వ్యయం చేస్తూ గ్రామాలలో రోడ్లకు మహర్దశను తీసుకుని వచ్చేందుకు చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని రహదారులను పీఎంజీఎస్‌పై నిధులతో ఆధునీకరిస్తున్నారు.ఇప్పటికే దగ్గర,దగ్గర మూడు కిలో మీటర్లు రోడ్లను ఆధునీకరించారు.100 కిలో మీటర్లు మేరకు రోడ్లు నిర్మాణాలు పూర్తయ్యే దశకు చేరకున్నాయి.మిగిలిన రోడ్ల నిర్మాణం ముందుకు సాగుతుంది.మరో 1000 కిలో మీటర్లు పొడువున రోడ్లను ఆధునీకరించనున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో 115 అధ్వాన్నంగా మారిన పాత తారురోడ్లును పునర్నించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించేందుకు ముందుకు వచ్చింది.ఈ రోడ్లతో పాటుగా 74 వంతెనలను కుడా నిర్మించేందుకు కార్యచరణతో రూపొందించి ముందుకు వెళ్ళాలని అధికారులను సీఎం జగన్ ఆదేశిం చారు.రోడ్ల నిర్మాణ, భద్రత, ప్రమాదాల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది.ఇందులో భాగంగా గ్రామాల్లో కొత్త రహదారుల నిర్మాణంతో పాటుగా కాలం చెల్లిన వంతెనలను గుర్తించి,వాటికి ప్రత్యామ్నాయ బ్రిడ్జిలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం ప్రణాళిక యుతంగా చర్యలు చేపట్టింది.రోడ్లు భవనాల శాఖ, సమాచార, పౌర సంబంధాల శాఖల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ రహదారుల నిర్మాణ ప్రగతిపై అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు.అందులో భాగంగా అధికారులకు పలు సూచనలు అందిస్తున్నారు.ఈ సందర్భంలో ఆయన రోడ్లనిర్వహణ విషయాన్ని క్రియాశీలకంగా తీసు కోవాలని అధికారులకు సూచించారు.గతంలో ఎన్నడులేని విధంగా రూ.2205 కోట్లు రోడ్ల నిర్మాణం,మరమ్మత్తులకు ఇచ్చిన సందర్భం లేదన్నారు.గత ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా రహదారుల నిర్మాణాన్ని, మరమ్మత్తులను విస్మరించిందన్నారు.రాష్ట్ర అభ్యుదయానికి అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తున్న విపక్షం అసమర్థతే రాష్ట్రానికి శాపంగా మారింద న్నారు. వాటినన్నింటి అధిగమించి రహదారుల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేస్తామని స్పష్టం చేసారు.రోడ్లు,భవనాల శాఖ,రోడ్డు భద్రత, 108 సర్వీసులపై ప్రత్యేకంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. తమ ప్రభుత్వం గ్రామీణ ≫2

# అందుబాటులో జనరిక్ ఔషధాలు

### నాణ్యతాప్రమాణాల్లో అగ్రశ్రేణి

### పర్సంటేజిలిచ్చే ఫార్మా కంపెనీలపై నిఘా

### రాష్ట్ర వైద్య, ఆరోగ్యమంత్రి రజని



**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** జన ఔషది కేంద్రాల అందించే మందులు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో ఉంటాయని ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ స్పష్టం చేసారు.ప్రజలకు నాణ్యమైన మందులను వారికి అందుబాటు ధరల్లో ఉండే విధంగా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో జనఔషది కేంద్రాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.ఈ కేంద్రాల్లో లభించే మందులన్ని జనరిక్ ఔషదాలని ఆమె వెల్లడించారు.ఈ మందులను వైద్యులు కచ్చితంగా సూచించాలన్నారు.వైద్యులకు మందుల విక్రయంలో పర్సంటేజ్ చూపుతూ మందుల్ని అధిక ధరలకు విక్రయించే ఫార్మా కంపెనీలపై నిఘా పెట్టాలన్నారు.ఇటువంటి కంపెనీలను వైద్యులు ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. కంపెనీల పేరుతో వైద్యులు మందులు చీటీలు రాస్తుంటే,వాటిని మెడికల్‌షాపులు ప్రోత్సహిస్తున్నాయన్నారు.ఈ విషయాన్ని గమనించి డ్రగ్ ఇన్స్పెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ విషయంలో ఎటువంటి ఉపేక్ష ఉండకూడదన్నారు.వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజనీ తన కార్యాలయం నుంచి విడుదలైన ఒక ప్రకటనలో రాష్ట్రంలో 145 జనఔషది కేంద్రాల్లో 1,759 జనరిక్ మందులు అందుబాటులోకి రానున్నట్లు వివరించారు.రానున్న రోజుల్లో సంఖ్య మరింతగా పెంచుతామన్నారు. నిర్మలా ఫార్మసీ కళాశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర స్దాయి జనఔషది దివస్‌ని నిర్వహించినట్లు తెలిపారు.వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా అమలు చేస్తున్నా మన్నారు.ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి పల్లెలోను, పట్టణాలు, నగరాల్లోను క్షేత్రస్దాయిలో వైద్యం అందించేందుకు విలేజీ/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.వైద్య ఆరోగ్యరంగంలో విప్లవాత్మకసంస్కరణలను సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా ≫2

# స్కిల్ కేసు: బాబు బెయిలు రద్దు పిటిషన్

## విచారణ జనవరి19కి వాయిదా



**విజయవాడ,డిసెంబర్8,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బెయిల్ రద్దు కోరుతూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది.తదుపరి విచారణను వచ్చే ఏడాది జనవరి19కి వాయిదా వేసింది. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు కీలకనిందితునిగా ఉన్నారు. ఆయనకు విజయవాడ ఏసీబీ కోర్టు బెయిల్ ఇవ్వడానిక నిరాకరించడంతో ఆరోగ్యకారణాలతో బెయిల్ మంజూరు చేయాలని ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టు మొదట ఆయనకు ఆరోగ్యకారణాల రీత్యా కొన్ని షరత్తులతో నాలుగు వారాలు బెయిల్ మంజూరు ≫2



శుక్రవారం నందివెలుగులో తుఫాన్‌కు దెబ్బతిన్న వరిపొలాలను పరిశీలిస్తున్న చంద్రబాబు

# రైతులంటే సిఎంకు లెక్కలేదు

### ఎక్కువ అప్పులున్న రాష్ట్రాల్లో ఎపి అగ్రస్థానం

### ప్రకృతి విపత్తుకు మానవతప్పిదం తోడవటంతో అపార నష్టం

### తుఫాన్ హెచ్చరికలున్నా ముందస్తు చర్యలు శూన్యం

### తుఫాన్‌కు దెబ్బతిన్న ప్రాంతాల పర్యటనలో చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 8,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకృతి విపత్తుకు మానవతప్పిదం తోడవటం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని టిడిపి జాతీయఅధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం ఉదయం ఉమ్మడి గుంటూరు జిల్లా రేవంద్రపాడు, నందివెలుగుగ్రామాల్లో మిచౌంగ్‌తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను టిడిపి నేతలతో కలిసి చంద్రబాబు పరిశీలించారు.. రైతులతో మాట్లాడి వారి కష్టాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. తుఫాన్‌తో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కౌలు రైతుల్ని చూస్తుంటే మనసు తరుక్కుపోతోందని అన్నారు. చేతికి పంట వచ్చే సమయంలో నీళ్లపాలైందన్నారు.ఈ ఏడాది కరవు వల్ల సగం మంది రైతులు పంటలు సాగుచేయలేదన్నారు. వేసినవారు కష్టపడి పంట నిలబెట్టుకుంటే ఇపుడు ఈ తుఫాన్ మింగేసిందన్నారు. వేసిన పంట నీళ్ల పాలైందన్నారు. నష్టపోయిన వారిలో ఎక్కువ మంది కౌలు రైతులే అన్నారు. ఎకరాకు రూ.20వేలు కౌలు, పెట్టుబడికి మరో రూ.20నుంచి రూ.40 వేలు ఖర్చుచేశారన్నారు. మరో 15 రోజులుంటే పంట చేతికొచ్చేది కానీ, తుఫాన్‌తో పంట అంతా నీటిపాలైందన్నారు. ప్రకృతి విపత్తులు ≫2



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర మాజీ మంత్రి నరేంద్రసింగ్ తోమర్‌తో కేంద్రమంత్రి అర్జున్‌ముండా

# నేనున్నా, సాయంచేస్తా

ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తుఫాను బాధితులకు తోడుగా ఉంటుందన్నారు. స్వర్ణముఖి నదిపై హైలెవెల్ వంతెన నిర్మాణంకు 30కోట్లు మం జూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో 110 ట్యాంకులు ఉంటే కొన్ని చోట్ల బ్రీచ్ అయ్యా యన్నారు. రోడ్ల మరమ్మత్తులు, తాత్కా లిక పనులు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లు, ఆర్ డబ్ల్యుఎస్, ఆర్‌అండ్‌బి రోడ్లు, ట్యాంకుల మర మ్మత్తులకు రూ. 32కోట్లతో ప్రతిపాదనలు వచ్చాయన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈపనులు చేపట్టాలని అధికారులను ఆదే శించారు. తమ ప్రభుత్వంలో ఏ ఒక్కరికైనా మంచి జరుగుతుందే తప్ప చెడు జరగదన్నారు. ఏ చిన్న సమస్య అయినా ఏంటే జగనన్నకు చెబుదాం 1902కు ఫోన్ చేయాలని సూచించారు.

# గ్రూప్-1 భర్తీకి నోటిఫికేషన్

గ్రూప్-2 సర్వీసులకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయింది.331 ఎగ్జిక్యూటివ్ పోస్టులకు 566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఏపీ పబ్లిక్ సర్వీస్ నోటిఫికేషన్ జారీ చేసింది.ఫిబ్రవరి25వ తేదిన గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పబ్లిక్ సర్వీసు కమిషన్ తెలిపింది.ఈ పరీక్షలకు సంబంధించి దరఖాస్తులను ఈ నెల 21నుంచి జనవరి10వరకు ఆన్‌లైన్ విధానంలో స్వీకరిస్తారు. పరీక్షార్థులకు అర్హతలు,అనుసరించాల్సిన విధానాలు పబ్లిక్ సర్వీసు కమిషన్ నోటిఫికేషన్‌లో వివరించింది.మొత్తం 897 పోస్టులకు విడుదలైన ఈ నోటిఫికేషన్‌లో 331 ఎగ్జిక్యూటివ్ పోస్టుల వివరాలు,566 నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల వివరాలు తెలిపింది. ప్రభుత్వం మరిన్ని గ్రూప్ సర్వీసులకు సంబంధించి నోటిఫికేషన్లు విడుదల చేస్తోందని అధికారులు తెలిపారు.

## అన్నీ అవకతవకలే

ఐ చేయకుండా,తెల్ల పేపర్‌పై పేర్లు రాసిస్తే, ఓట్లను తొలగిస్తున్నారని లేఖలో తెలిపారు. నేటికీ ఇఆర్ఓలు ఓటర్లకు నోటీసులు జారీ చేస్తూ ఓటర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఓట్లు మార్పులు-చేర్పులకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక రివిజన్ సమ్మరీ సం దర్భంగా చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. గ్రాఫ్ ఓటరు జాబితాలో ఓట్ల అవకతవకలు మరలా పునరావృతం కాకుం డా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సం బంధించి ఇఆర్ఓలకు, డిఇఓలకు నిర్ణీత సమయం కల్లా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేయాలని కోరుతూ చంద్రబాబు తన లేఖలో విజ్ఞప్తి చేశారు.

## విచారణ జనవరి19కి వాయిదా

చేసింది. అనంతర పరిణామాలలో చంద్రబాబు అభ్యర్థనపై ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు ఆయనకు సాధారణ బెయిల్ ఇచ్చారు.సభలు,సమావేశాల్లో,ర్యాలీల్లో పాల్గొనే అవకాశం కల్పించారు.దీనిపై ఏపీ సీఐడీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.ఈ రోజు చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్రశర్మల ధర్మాస నంపై విచారణ జరిపింది.జనవరి19కి వాయిదా వేసిం ది.ఈ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇప్పటికే తీర్పు రిజర్వు చేసింది.ఇంకా తీర్పు వెలువడాల్సి ఉంది.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

రహదారులకు,ఆర్‌అండ్‌బి దారులకు మహర్దశను తీసుకుని రానున్నదన్నారు.నూతన రోడ్ల నిర్మాణం,పాడైన వాటికి మరమ్మత్తులు, నిర్వహణాంశాల్లో అత్యంత బాధ్యతగా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు.రోడ్ల నిర్మాణ పురోగతిపై అధికారులను ఆరా తీసారు.రాష్ట్ర చరిత్రలో రోడ్ల నిర్మాణ, నిర్వహణ,మరమ్మత్తులకు రూ.2205 కోట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు.అధికారులు వెల్లడించినట్లు ఈ ఏడాది మే వివరినాటికి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.గత ప్రభుత్వ హయంలో 33 ఆర్వోబీలు చాలా కాలం పాటు పెండింగ్‌లో ఉంచిందన్నారు. వాటిని తమ ప్రభుత్వ హయంలో పూర్తి కాలేదనే ఆవవారు వేయాలని ప్రయత్నించి భంగపడిం దన్నారు.వీటిని పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం రూ.571.38కోట్లు ఖర్చు చేస్తున్నా మన్నారు. విశాఖ పట్టణం పోర్టు నుంచి భీమిలి-భోగాపురం తిరిగి ఎన్‌హెచ్-16 అను సంధానం అయ్యే బీచ్ కారిడార్ నిర్మాణం కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్‌కు సమావేశంలో అధికారులు వివరించారు.రోడ్డు నిర్మాణ తీతులు(డిజైన్)పై ప్రత్యేక శ్రద్ధను పెట్టాలన్నారు.ఈ బీచ్ కారిడర్ ప్రవంచంలోనే అత్యుత్తమైనదిగా నిలవాలన్నారు.విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు వీలైనంత త్వరగా చేరుకోవాలన్నారు.అదే విధంగా ఎయిర్‌పోర్టు నుంచి కుడా నగరానికి వీలైనంత త్వరగా రావాలన్నారు.దీంతో పాటుగా రహదారిని అనుకుని పర్యాటక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయన్నారు.దీని వలన రోడ్డుకు అత్యంత ప్రాధాన్యత పెరుగుతుం దన్నారు.ఇప్పుడున్న విమానాశ్రయంలో పౌర విమానాల రాకపోకలపై నిరంతరం ఆంక్షలు ఉంటు న్నాయన్నారు.రాత్రి పూట ల్యాండింగ్ కుడా నేవి ఆంక్షల కారణంగా కష్టం అవుతోందన్నారు.ఇటువంటి నేపథ్యంలో బీచ్ కారిడార్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.108 సర్వీసులు మరింత సమర్థవంతంగా పని చేయాలన్నారు.ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడటం,నిర్ణీత సమయంలో ఆస్పత్రులకు చేర్చడంలో 108 కీలక పాత్రను పోషిస్తోందని అధికారులు సమావేశంలో అధికారులు సీఎం జగన్మోహనరెడ్డికి తెలిపారు.

# అందుబాటులో జనరిక్ ఔషధాలు

అమలు చేస్తున్నా మన్నారు.ప్రతి ఇంటికి అందుబాటులో ఉండే విధంగా వైద్యశాలలను ఏర్పాటు చేసామ న్నారు.ప్రతి పల్లెలోను,పట్టణాలు, నగరాల్లోను క్షేత్ర స్థాయిలో వైద్యం అందించేందుకు విలేజ్/వార్డు క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయ న్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ నెల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అందుబాటులోకి తీసుకుని వచ్చా మన్నారు.వైద్యం సేవలపై పూర్తి దృష్టి పెట్టి ప్రభుత్వం పనిచేస్తుం దన్నారు. బాలికలు, బాలింతల్లో అత్యధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యచరణను చేపట్టినట్లు మంత్రి విడదల రజని తెలిపారు.ఇందుకు అనుగుణంగా విరివి బి-12 విటమిన్ మాత్రలను పంపిణీ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి రజని తెలిపారు.కొత్త ప్రోసీజర్లుతో కలిపి 3,255 ఆరోగ్యశ్రీ వైద్యసే వలు వెంటనే అందుబాటులోకి వచ్చినట్లు తెలి పారు.ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న ఆసుపత్రుల ఆవరణలోనే ఆరోగ్యశ్రీ వైద్య సేవల వివరాలను అందరికి కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు. ఇవే బోర్డులు ఆ ఆసుపత్రి పరిధిలోని సచివాలయంలో కూడా కనిపించేలా ఏర్పాట్లు చేసామన్నారు.అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకోచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సహజ కాన్పులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కాన్పులకు కూడా ఆరోగ్యశ్రీ వర్తిస్తోంది. కాబట్టి ప్రభుత్వ వైద్యశాలకు ఇది ఎంతగానో దోహదం అవుతుందని తెలిపారు.ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఎటు వంటి బకాయిలు లేకుండా చూస్తున్నామన్నారు.ఎంపానెల్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం, విశ్వాసం కలిగిందన్నారు.మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారుఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందాక రికవరి పిరియడ్ లోపే మళ్లీ అనారోగ్య సమస్య వస్తే ఆ రోగికి ఆరోగ్యశ్రీ కిందే మళ్లీ వైద్యం అందాలని చెప్పారు. సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పనిచేస్తేనే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయని పేర్కొన్నా రు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నారు.అనుభవం.సమర్ధత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.

## నేటి నుండి మళ్లీ లోకేష్ 'యువగళం'

వద్ద ఆక్వా రైతులతో సమావేశం.7.45 గంటలకు ఒంటిమామాడి వద్ద విడిది కేంద్రంలో బసచేస్తారు. పాదయాత్ర రాజమండ్రి చేరుకున్న యువనేత లోకేష్‌కు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.



శుక్రవారం డెహ్రాడూన్‌లో జరిగిన 'ఉత్తరాఖండ్ గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు'లో ప్రధాని మోడీ

# రైతులంటే సిఎంకు లెక్కలేదు

సాధారణంగా వస్తాయని,కానీ, ఇందులో మానవ తప్పిదం కూడ ఉందన్నారు.. తుఫాన్ వస్తుందని ముందస్తు సమాచారం ఉన్నా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదన్నారు. కనీసం గోనె సంచులు కూడ ఇవ్వలేదన్నారు. డ్రైనేజీ వ్యవస్థకు నాలుగున్నరేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు. మురికి కాలవలను గాలికొదిలేశారన్నారు.ఈ నీరంతా పొలాల్లోకి వెళ్లిమునిగిపోయాయని అన్నారు. పంటలు మునిగి రైతులు అల్లాడుతుంటే, ఇంతవరకు ప్రభుత్వ యంత్రాంగం రాలేదన్నారు. ఫసల్ బీమా మీలో ఒక్కరికైనా వచ్చిందా? అని రైతుల నుద్దేశించి చంద్రబాబు అడిగారు.ఖరీఫ్‌కు జూలై15 కి ఫసల్ బీమా ఫైనలైజ్ చేయాలని, పోర్టల్‌లో చూస్తే కేవలం 16 మంది రైతులకే ఫసల్‌బీమా ఉందన్నారు. ఇలాంటి సమయంలో సిఎం ప్రతిపక్షాల కంటే ముందే రైతుల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవాలన్నారు.కానీ నేను ఇవాళ పర్యటనకు వస్తున్నానని తెలిసి ఆయన నేడు చుట్టపు చూపు కోసం పర్యటనకు వెళ్లారన్నారు. తుఫాన్ బాపట్ల తీరంలో క్రాస్ అయితే జగన్ మాత్రం తిరుపతిలో తిరుగుతున్నారన్నారు. 2014లో ఇన్‌పుట్ సబ్సిడీ ఎకరాకు రూ.10 వేలుంటే, మేం రూ.20 వేలకు పెంచామన్నారు.ఐదేళ్లలో రైతులకు జగన్‌రెడ్డి ఏంచేశారు? రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా? అంటూ నిలదీశారు..

**ఏతప్పు చేయని నన్ను అక్రమ కేసుపెట్టి జైల్లో పెట్టి వేధించారు:** 45 ఏళ్ల నుంచి ఏ తప్పు చేయలేదని, అలాంటి నన్ను అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టి వేధించారన్నారు. చేయని తప్పుకు ఎంతో క్షోభ అనుభవించానని అన్నారు. అధికారం ఉందికదా అని విర్రవీగొద్దని, 3 నెలల తర్వాత మీ పరిస్థితి ఏంటో ఆలోచించండి అని సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అహంకారంతో విర్రవీగిన తెలంగాణలో పరిస్థితి ఏమైందో చూడండి అని అన్నారు. రేపు మీ పరిస్థితి అంతే ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నించిన నాయకులు, ప్రజలపై అక్రమ కేసులు పెట్టి జైలులో వేస్తున్నారని దుయ్యబట్టారు.

**ఎక్కువ అప్పులున్న రైతులున్న రాష్ట్రాల్లో ఏపి మొదటిస్థానం:** ఎక్కువ అప్పులున్న , రైతులున్న రాష్ట్రాల్లో ఏపి నెంబర్1స్థానంలో ఉందన్నారు. కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2వ స్థానంలో ఏపి ఉందన్నారు. రైతులు ఎలా బ్రతకాలని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లుతెరవాలన్నారు. నష్టపోయిన వారందరికీ న్యాయం చేయాలనిపేర్కొనాననరు. మీకు జరిగిన అన్యాయంపై పోరాడుతానని, మీకు నేను అండగా ఉంటానన్నారు. అందరం కలిసి పోరాడదామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందంచకుంటే మీకు పరిహారం ఇప్పించేబాధ్యత 3 నెలల తర్వాత మేమే తీసుకుంటామని చంద్రబాబు హామీ నిచ్చారు. అంతకుముందు రేవేంద్రపాడులో దెబ్బతిన్న పంటలను చంద్రబాబు పరిశీలించారు. తుఫాన్‌తో తీవ్రంగా నష్టపోయామంటూ ఉరి తాడులు వేసుకుని చంద్రబాబు ఎదుట రైతులు వాపోయారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, చేతికొచ్చిన పంట మునిగిపోయి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. శ్రమించి పండించిన పంట ప్రభుత్వ వైఫల్యం వల్లే నీటిపాలైందన్నారు. తుఫాన్ వస్తుందని తెలిసినా, ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టటంలో విఫలమైందన్నారు. తుఫాన్ తర్వాత బాధితులను ఆదుకోవటంలోనూ విఫలమైందన్నారు. తుఫాన్ వచ్చి ఇన్ని రోజులైనా పంటనష్టం అంచనా వేయలేదంటే ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? అని నిలదీశారు. రైతులంటే సిఎంకు లెక్కలేదని, పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేవరకు ప్రభుత్వాన్ని వదిలిపెట్టమని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి ఆలపాటిరాజేంద్రప్రసాద్, పలువురు సీనియర్ నేతలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:08/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 175783
2nd Prize Rs.7000/- 58443
3rd Prize Rs.3500/-
10660 11272 32551 41608 70876
72006 75479 76968 79692 85483
4th Prize Rs.200/-
2583 4778 5639 6139 6223 6402 6549
7071 7689 8707
5th Prize Rs.100/-
1483 4197 5809 5917 6071 6579 6740
6995 7580 7875
6th Prize Rs.50/-
0129 1446 2609 4036 6259 8007 9023
0213 1503 2711 4233 6585 8102 9050
0339 1775 2859 4375 6723 8200 9100
0385 1787 2913 4513 6952 8360 9213
0664 1838 2922 4933 6958 8502 9329
0838 1921 3047 5090 7159 8509 9662
0971 1984 3425 5127 7199 8619 9702
0982 2003 3450 5336 7353 8628 9843
0999 2004 3481 5524 7623 8667 9879
1035 2033 3521 5581 7694 8669 9990
1162 2057 3583 5637 7711 8791
1236 2126 3794 5672 7841 8813
1361 2306 3869 6060 7879 8828
1375 2384 3947 6175 7902 8845
1438 2545 3986 6233 7905 8896

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 738309
2nd Prize Rs.7000/- 60013
3rd Prize Rs.3500/-
06615 12900 33009 34649 68516
72972 80126 90284 96218 99024
4th Prize Rs.200/-
0460 0934 1522 2171 2775 4136 4204
7916 8288 9702
5th Prize Rs.100/-
1246 2643 2647 2810 3392 4276 4346
4584 5273 7770
6th Prize Rs.50/-
0054 2096 3465 4868 6565 8001 8896
0206 2336 3809 4904 6591 8068 8967
0558 2427 3860 5170 6824 8262 8983
0570 2428 3866 5238 6966 8332 9050
0833 2533 3885 5260 7292 8466 9274
1038 2554 3978 5791 7304 8501 9297
1174 2632 4197 5893 7352 8591 9486
1491 2766 4236 5907 7440 8684 9710
1601 2869 4279 5930 7507 8686 9952
1626 2898 4362 6022 7524 8711 9955
1811 2944 4381 6200 7588 8713
1825 2993 4462 6208 7751 8724
1909 3211 4538 6268 7936 8768
2061 3324 4759 6272 7979 8795
2090 3333 4867 6393 8000 8845

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:08/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 529345
2nd Prize Rs.7000/- 81288
3rd Prize Rs.3500/-
01892 20212 22986 25581 26200
28377 42135 49789 54437 88748
4th Prize Rs.200/-
0951 1887 3610 3738 4443 5467 8344
8413 9689 9969
5th Prize Rs.100/-
1068 3172 3764 5283 5942 6110 6294
6466 7913 8897
6th Prize Rs.50/-
0042 1270 3146 4591 5890 7979 9129
0064 1575 3183 4831 5897 8220 9209
0124 1798 3189 5127 5920 8278 9234
0168 1905 3230 5130 5950 8438 9389
0196 2007 3377 5262 6129 8459 9479
0326 2072 3390 5328 6153 8485 9510
0459 2082 3439 5436 6245 8531 9657
0496 2083 3488 5458 6472 8547 9740
0594 2297 3732 5459 7233 8655 9804
0755 2371 4039 5472 7453 8704 9874
0876 2596 4201 5504 7709 8725
0969 2651 4244 5579 7804 8973
1116 2833 4284 5629 7849 9042
1193 3111 4297 5641 7931 9048
1231 3117 4568 5753 7932 9083

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 331461
2nd Prize Rs.7000/- 70479
3rd Prize Rs.3500/-
17275 24123 49649 54055 73458
74908 83484 96318 99436 99544
4th Prize Rs.200/-
2161 2956 4256 4592 4927 4946 5971
7042 8211 8216
5th Prize Rs.100/-
3147 4894 4969 5385 5643 5875 6167
6181 7997 8249
6th Prize Rs.50/-
0021 1776 3094 4768 6642 7906 9314
0180 1777 3425 4887 6733 8042 9338
0217 2034 3577 4932 6930 8100 9448
0257 2193 3612 5054 6984 8120 9538
0524 2280 3759 5112 7010 8163 9608
0665 2389 3813 5141 7024 8239 9616
0864 2398 3864 5232 7393 8308 9622
0923 2485 3873 5404 7404 8367 9644
1056 2497 4090 5491 7625 8378 9692
1168 2502 4274 5842 7729 8595 9751
1169 2794 4284 5844 7744 8755
1227 2827 4357 6125 7761 8988
1327 2845 4508 6234 7791 9053
1374 2854 4532 6394 7828 9222
1584 2983 4669 6450 7842 9306

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:08/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 257208
2nd Prize Rs.7000/- 37042
3rd Prize Rs.3500/-
14482 16348 17314 24434 29026
46184 67886 72469 77923 89953
4th Prize Rs.200/-
0931 2166 2812 2874 3788 6731 8305
8711 8990 9763
5th Prize Rs.100/-
1465 1706 1807 2478 3035 4170 5564
6557 7173 9996
6th Prize Rs.50/-
0107 1991 3420 4435 6017 7722 8960
0380 2215 3503 4505 6040 7727 9170
0490 2260 3520 4558 6042 7928 9188
0591 2327 3711 4603 6059 7937 9324
0796 2538 3736 4858 6082 8121 9359
0802 2626 3746 4870 6157 8255 9488
0927 2668 3757 4969 6231 8364 9607
0942 2679 3917 5024 6300 8372 9614
1430 2754 4054 5100 6537 8406 9742
1483 2844 4062 5263 6666 8493 9991
1676 2943 4237 5273 7186 8506
1708 2946 4353 5414 7209 8642
1726 3292 4375 5725 7214 8713
1906 3325 4385 5822 7343 8821
1954 3374 4431 5857 7473 8927

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 948151
2nd Prize Rs.7000/- 76526
3rd Prize Rs.3500/-
37864 58601 61890 63442 68729
77799 87232 89265 89409 91419
4th Prize Rs.200/-
2287 3029 3246 3735 4388 4857 5489
7742 9246 9900
5th Prize Rs.100/-
1236 1747 2225 2346 4813 7017 7909
8072 8799 9136
6th Prize Rs.50/-
0042 1301 3209 4606 5841 7503 8894
0088 1381 3264 4694 5990 7556 9263
0124 1393 3573 4766 6037 7588 9355
0130 1404 3611 4859 6107 7863 9411
0178 1541 3628 4884 6210 7894 9486
0356 1725 3664 4968 6260 7923 9601
0392 2241 3676 5131 6589 8117 9795
0395 2253 3697 5266 6685 8129 9860
0639 2345 3734 5366 6704 8212 9942
0659 2398 3875 5394 6801 8309 9969
0689 2709 4026 5727 6946 8326
0779 2777 4138 5732 7196 8554
1185 2787 4477 5747 7342 8577
1223 2807 4492 5773 7387 8626
1280 2995 4515 5818 7500 8683

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:08/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 128933
2nd Prize Rs.7000/- 20968
3rd Prize Rs.3500/-
07134 13422 31675 35676 44236
45520 49862 50897 59612 93760
4th Prize Rs.200/-
0303 0785 0947 5750 6554 7962 8255
8635 8900 9681
5th Prize Rs.100/-
0718 4506 4552 5109 5504 5703 6837
6998 7026 9905
6th Prize Rs.50/-
0158 1736 3460 4474 5666 6899 8788
0166 1776 3468 4493 5941 6993 8920
0192 1940 3483 4521 5947 7027 9040
0279 2322 3484 4610 5956 7044 9076
0391 2385 3495 4891 6011 7275 9474
0397 2598 3626 4990 6041 7535 9574
0541 2620 3841 5001 6059 7556 9584
0555 2816 3928 5069 6066 7910 9667
0774 2849 3938 5077 6178 7935 9702
0796 2876 3969 5128 6207 8010 9755
0821 2895 4195 5141 6495 8338
1126 2969 4287 5381 6591 8471
1542 2974 4324 5479 6632 8514
1583 3165 4394 5489 6695 8557
1643 3295 4425 5617 6862 8709

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 859687
2nd Prize Rs.7000/- 52968
3rd Prize Rs.3500/-
20031 24984 25561 26265 49376
54843 58046 64631 73348 98070
4th Prize Rs.200/-
3272 3834 3989 4093 5681 6539 6857
7307 8011 9207
5th Prize Rs.100/-
0711 1069 1525 1528 3159 3448 3462
5061 6427 6680
6th Prize Rs.50/-
0059 2124 3259 4791 6837 7818 8765
0193 2196 3303 4924 7082 7842 8851
0421 2374 3330 5328 7124 7887 9038
0890 2539 3524 5462 7167 7907 9436
0970 2561 3572 5500 7182 8082 9540
1208 2562 3593 5792 7198 8109 9619
1327 2601 3707 5847 7286 8166 9638
1496 2612 4072 5858 7420 8234 9783
1543 2647 4073 6067 7470 8268 9891
1552 2800 4108 6227 7485 8273 9911
1638 2851 4122 6361 7510 8279
1732 2888 4196 6411 7517 8376
1834 3172 4301 6425 7644 8448
1955 3189 4313 6583 7759 8489
2019 3241 4418 6783 7805 8584

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:08/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 432149
2nd Prize Rs.7000/- 83751
3rd Prize Rs.3500/-
12846 13152 14624 22873 28824
52514 61786 62072 67314 90330
4th Prize Rs.200/-
0002 0122 0910 1140 1631 2884 3215
6656 7373 7498
5th Prize Rs.100/-
0591 0864 1165 1776 2402 2657 2760
3169 7822 8715
6th Prize Rs.50/-
0138 2169 3883 5344 7113 8681 9415
0316 2195 3926 5457 7160 8707 9465
0333 2256 4042 5630 7304 8721 9524
0695 2444 4162 5899 7405 8833 9569
0709 2481 4187 6041 7447 8847 9596
0753 2627 4242 6141 7734 8856 9632
0818 2652 4257 6228 7745 8885 9659
1069 3016 4477 6507 7813 8897 9661
1115 3122 4584 6854 7840 8898 9751
1374 3134 4847 6879 7992 8971 9807
1517 3239 5055 7000 8033 9018
1544 3436 5152 7027 8058 9142
1590 3486 5162 7057 8201 9264
1763 3735 5170 7068 8362 9282
1772 3788 5266 7087 8563 9388

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 945497
2nd Prize Rs.7000/- 57929
3rd Prize Rs.3500/-
28640 47513 51108 55658 56034
60451 69737 72302 73503 76176
4th Prize Rs.200/-
0190 0470 0579 1650 3683 4116 4357
5708 6714 6765
5th Prize Rs.100/-
0366 1280 1632 3431 3922 4420 6625
6968 7741 8432
6th Prize Rs.50/-
0322 2199 4148 5612 6703 7650 9425
0407 2205 4337 5711 6716 7777 9433
0443 2475 4381 5808 6812 7813 9491
0684 2615 4436 5838 6852 7914 9500
0745 2688 4475 5840 6908 8033 9697
0747 2700 4513 5970 7049 8053 9706
0911 2731 4526 6078 7236 8318 9723
1078 2807 4589 6174 7339 8652 9770
1144 2844 4821 6299 7400 8664 9774
1213 2962 4871 6316 7414 8670 9821
1511 3081 5048 6382 7501 8736
1623 3124 5146 6463 7572 8944
1964 3186 5439 6615 7593 8991
1975 3610 5474 6680 7594 9004
2042 3861 5508 6702 7628 9305

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:08/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 262809
2nd Prize Rs.7000/- 84200
3rd Prize Rs.3500/-
16195 27220 38101 49492 51281
51775 62172 73430 84881 95328
4th Prize Rs.200/-
0400 0657 1288 1564 3508 3523 3860
4173 5884 8781
5th Prize Rs.100/-
0072 0553 1118 1827 4608 6117 6445
8062 9536 9709
6th Prize Rs.50/-
0091 2027 3433 4862 6460 7834 9289
0236 2092 3482 4934 6520 7851 9578
0258 2382 3520 5073 6553 7901 9645
0320 2390 3614 5235 6601 7962 9676
0340 2635 3631 5253 6610 7977 9688
0370 2667 3698 5264 6611 8093 9829
0379 2706 3707 5305 6715 8203 9847
0582 2828 3798 5448 6748 8348 9880
0661 2866 3902 5468 6776 8358 9929
1137 3053 4241 5619 6801 8633 9982
1415 3098 4529 5681 6833 8669
1447 3138 4650 5732 6930 8832
1657 3277 4716 5886 7119 8929
1681 3318 4718 6163 7345 9180
1795 3428 4744 6274 7733 9221

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 126311
2nd Prize Rs.7000/- 48940
3rd Prize Rs.3500/-
15390 15613 26537 37469 48158
59901 61506 72145 83293 94387
4th Prize Rs.200/-
1611 2109 3082 3472 4892 6305 7322
7369 8318 8913
5th Prize Rs.100/-
0249 1869 2666 3754 6241 6759 6772
8473 8934 9620
6th Prize Rs.50/-
0182 1630 3176 4275 6099 6924 8631
0190 1645 3217 4294 6152 6995 8668
0200 1729 3234 4298 6157 7101 8807
0289 1787 3282 4409 6244 7175 9055
0330 1938 3288 4495 6440 7232 9140
0337 2044 3302 4680 6538 7321 9311
0570 2190 3610 4775 6576 7323 9391
0588 2363 3676 4941 6690 7619 9481
0639 2405 3677 4958 6732 7673 9712
0692 2452 3716 5078 6750 8090 9898
0718 2739 3844 5082 6789 8116
0752 2783 3972 5114 6818 8167
0899 2845 4029 5456 6849 8169
1588 2903 4096 5484 6881 8225
1594 3075 4233 5972 6918 8279

# 14న కేబినెట్ భేటీ

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రి మండలి సమావేశం ఈ నెల 14న సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధ్యక్షతన జరుగునున్నది.ఆ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం ప్రకట విడుదల చేసింది.వాస్తవానికి ఈ సమావేశం ఈ నెల11న జరుగుతుందని భావించారు.సాంకేతికంశాల దృష్ట్యా ఈ నెల14వ తేదికి వాయిదా వేసార.రాష్ట్ర సచివాలయంలో సీఎం జగన్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది. సమావేశం అజెండా రూపకల్పన,చర్చనీయాంశాలకు సంబంధించి ఈ నెల12 తేది సాయంత్రం నాలుగు గంటల లోపుగా అన్ని మంత్రిత్వశాఖ అధికార యంత్రాంగం నుంచి సమగ్ర సమాచారంతో కూడిన దస్త్రాలు పంపించాలని సీఎస్ కార్యాలయం ఆదేశించింది,ఈ సమావేశంలో ఏపీలో కొన్ని సంక్షేమాంశాల గురించి చర్చించి ప్రతిపాదనలు చేసారు.వాటిని ఏకగ్రీవంగా ఆమోదిస్తారు.ఈ ఏడాదికి ఇదే చివరి మంత్రి వర్గ సమావేశం అయినందున పలు అంశాలు ప్రతిపాదనకు వచ్చే అవకాశం ఉంది.

**సీఎం జగన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి ధన్యవాదాలు:** తెలంగాణ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన రేవంత్‌రెడ్డి ఏపీ సీఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు.ముఖ్యమంత్రిగా రెవెంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర పదవుల్లో బాధ్యతలు స్వీకరించిన ఉత్తమకుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి సీఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు.ఇందుకు తెలంగాణ సీఎం రెవంత్ ధన్యవాదాలు తెలిపారు.ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు పరస్ప సోదరభావంతో ముందుకు అడుగులు వేద్దామని ఆకాంక్షించారు

**కేసీఆర్ ఆరోగ్యం పట్ల సీఎం జగన్ ఆరా**

ప్రమాదవశాత్తు కిందపడటంతో మోకాలికి దెబ్బతగిలి హైదారాబాద్ యశోదర ఆస్పత్రిలో శస్త్ర చేయించుకుంటున్నారు.ఆయన ఆరోగ్య స్థితిపై ఏపీ సీఎం జగన్ ఆరా తీసారు.కేసిఆర్ కుమారుడు.మాజీ మంత్రి కేటీఆర్‌కు ఫోన్ చేసిన సీఎం జగన్ కేసిఆర్ త్వరగా కొలుకొని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.

# లాల్డుహోమా ప్రమాణం

చిందని తెలిపారు. 12 మంది మంత్రివర్గంలో లాల్‌రిన్‌పులి ఏకైక మహిళా మంత్రిగా ఉన్నారు. వీరిలో ఏడుగురు మొదటిసారి ఎన్నికల్లో పోటీచేసి గెలిచిన వారే ఉన్నారు. మంత్రులుగా ప్రమాణం చేసినవారిలో కె.సప్డంగా, వన్‌లాల్‌హనా, సి.లాల్‌తావివుంగా, లాల్‌తన్‌సంగా, డా.వన్‌లాల్తనా, పిసి వన్‌లాల్‌రువాతా, లాలరిన్‌పుయ్‌లు కేబినెట్‌మంత్రులుగా ప్రమాణాలుచేసారు. రోడింగ్లియానా, లాల్‌చన్‌జోవా, లాల్నిలావమా, లాల్‌నిగిన్‌గ్వోవా హమర్‌లను సహాయమంత్రులుగా నియమించారు. 2019లో రాజకీయ పార్టీగా రిజిస్టరు అయిన జడ్‌పిఎం ఈ ఎన్నికల్లో అప్రతిహత విజయం సాధించింది. మొత్తం 27 స్థానాలు గెలుచుకుని ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటివరకూ జోరాంతంగా నాయకత్వంలో ఉన్న మిజో నేషనల్‌ఫ్రంట్ ప్రభుత్వాన్ని కాదని ఇపుడు జడ్‌పిఎం అధికారం చేపట్టింది. 2018లో ఎంఎన్‌ఎఫ్ 26 స్థానాలు గెలిచింది. ఈసారి ఎన్నికల్లో కేవలం పది మాత్రమే గెలిచింది.

# మహువాపై వేటు

ఆమెను సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఆమెపై వచ్చిన ఆరోపణలపై ఏథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదిక శుక్రవారం (ఈరోజు) మధ్యాహ్నం లోక్‌సభ అనంతరం ఆమెను బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి తీర్మానాన్ని పెట్టారు. అయితే ఈ తీర్మానాన్ని విపక్షాలు వ్యతిరేకించాయి. ఎథిక్స్ కమిటీ ఇచ్చిన నివేదికపై అధ్యయనం చేసేందుకు తమకు కొంత సమయమివ్వాలని, నివేదికపై ఓటింగ్‌కు ముందు సభలో జరపాలని టిఎంసి సహా పలువురు విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నివేదికపై కొంతసేపు చర్చించేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతిచ్చారు. ఈ క్రమంలోనే అధికార, విపక్షాల మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. అయితే, చర్చలో తనకు అవకాశమివ్వాలని మహువా కోరగా సభాపతి అందుకు నిరాకరించారు. అనంతరం మూజువాణీ ఓటింగ్ ద్వారా .. ఈ నివేదికను ఆమోదించింది. అనంతరం మహువాను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన స్పీకర్ సభను వచ్చే డిసెంబర్ 11కి వాయిదా వేశారు. విపక్షాలు వాకౌట్ చేశారు. తన బహిష్కరణను మహువా తీవ్రంగా వ్యతిరేకించారు. ఎథిక్స్ కమిటీ ప్రతి నిబంధనను ఉల్లంఘించిన మమ్మల్ని అణగదొక్కేందుకు ఈ కమిటీని ఓ ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం ఇద్దరు వ్యక్తులు చెప్పిన మాటలను నమ్మి నన్ను దోషిగా నిర్ధారించారు. ఇక, రేపు మాఇంటికి సిబిఐని పంపించి నన్ను వేధిస్తార్లో అని మహువా మండిపడ్డారు. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందకు హిరానందానుంచి మెయిత్రా డబ్బులు,ఖరీదైన కానుకలు తీసుకున్నారని పార్లమెంట్ లాగిన్ వివరాలు దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్స్ కమిటీ ఆమెపై ఫిర్యాదు చేసిన బిజెపి ఎంపీ నిషికాంత్ దూబె, న్యాయవాది అనంత్ దెవద్రాయ్‌ను విచారించి అనంతరం 500 పేజీల నివేదిక రూపొందించిన అనైతిక ప్రవర్తన, సభాధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంది. పార్లమెంట్ లాగిన్ వివరాలు బయటవ్యక్తులకు ఇచ్చినట్లు కమిటీ నిర్ధారించింది.

## వారం - వర్జ్యం

తేది : 09-12-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ద్వాదశి ఉ.6.12, చిత్త ఉ.10.43,
వ.సా.4.34-6.15,
దు.ఉ.6.25-7.09
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** దూరప్రాంత విషయాలు సానుకూల దిశలో ఉంటాయి. వ్యాపార పరంగా అభివృద్ధి బాగుంటుంది.

**వృషభం :** స్టేషనరీ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంది. ఉద్యోగంలో నిపుణతను నిరూపించు కోగలుగుతారు.

**మిథునం :** వర్గ రాజకీయాలను సమర్థవంతంగా నడుపుతారు. జీవిత భాగస్వామి సలహాలను పాటిస్తారు.

**కర్కాటకం :** వృత్తి, ఉద్యోగాల పరంగా ఉన్నతిని సాధించడానికి గాను దృష్టిని సారిస్తారు.

**సింహం :** ఆర్థికపరమైన లాభాలను పూర్తి స్థాయిలో అందుకోవడానికి గాను శ్రమిస్తారు. ధనలాభం.

**కన్య :** చెల్లించవలసిన ఇన్‌స్టాల్ మెంట్లను వాయిదా వేస్తారు. విదేశీ ప్రయాణ యత్నాలు కలిసి వస్తాయి.

**తుల :** ఇ-మెయిల్స్‌ను సకాలంలో సరిచూసుకోవడం వలన ఉపయుక్తమైన సమాచారాన్ని తెలుసుకుంటారు.

**వృశ్చికం :** అసమర్థవంతమైన సన్నిహిత వర్గం వలన కొన్ని చికాకులను ఎదుర్కొన వలసి వస్తుంది.

**ధనుస్సు :** రహస్య ప్రయాణాలను, చర్చలను సాగిస్తారు. మీ అభిప్రాయాలతో కుటుంబ సభ్యులు ఏకీభవిస్తారు.

**మకరం :** కొంతమంది మిమ్మల్ని ఇరుకున పెట్టే ప్రయత్నాలు సాగిస్తారు. అయితే ఆ ప్రయత్నాలేవీ ఫలించవు.

**కుంభం :** ప్రతి పని నిదానంగా నింపాదిగా సాగుతుంది. ఆత్మస్థైర్యం కొండంత అండగా నిలుస్తుంది.

**మీనం :** అనుకున్న పనులు అతి కష్టం మీద సానుకూల పడతాయి. రాజకీయ సమీకరణలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం:భక్తుల సంబరాలు



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 8 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు. దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్యాత్మిక చింతన కల్గుతుంది.

ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.



దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న గిడుగు రుద్రరాజు

# రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి : ఎపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ, డిసెంబర్ 7, ప్రభాతువార్త' :** ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో తీవ్రంగా పంటనష్టపోయిన రైతులకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇవ్వాలని ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. శుక్రవారం ఆయన ఎన్‌టిఆర్ జిల్లా జూపూడి, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లోని పంటపొలాలను పరిశీలించారు. నష్టపోయిన రైతులను వివరాలడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతాంగం తమకు వెంటనే సహాయక చర్యలను చేపట్టేలా సహాయం చేయాలని ఆయనను కోరారు. దీనిపైస్పందిస్తూ గిడుగు రుద్రరాజు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకునేలా తాము ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బుర్రా కిరణ్, జనరల్ సెక్రటరీ ఏసుదాసు, పలువురు నేతలు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీవారి సేవలో మహారాష్ట్రమంత్రి ముంగంటివార్

**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** మహారాష్ట్ర మంత్రి సుధీర్ ముంగంటివార్ శుక్రవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోపలకు వెళ్ళారు. స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదాశీర్వచనం అనంతరం టిటిడి అధికారులు తీర్థప్రసాదాలుఅందజేశారు.



## వెంకన్న ఆశీస్సులకోసం తిరుమలలో బీహార్ మాజీ సిఎం లాలూ కుటుంబం



**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** చాలా కాలం తరువాత బీహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ కుటుంబంతో కలసి శుక్రవారం రాత్రి తిరుమలకుచేరుకున్నారు. ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన లాలూప్రసాద్‌యాదవ్ ,రబ్రీదేవి, బీహార్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి తేజస్వియాదవ్ కుటుంబానికి జిఎంఆర్ అతిధి గృహం వద్ద వసతికల్పన విభాగం ఓఎస్‌డి రామకృష్ణ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. శనివారం(నేటి)ఉదయం స్వామివారి సేవలోపాల్గొననున్నారు.

# అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలి

## - డాక్టర్ గజల్ శ్రీనివాస్ , చైతన్య రాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ గైట్ కళాశాల ప్రాంగణంలో జనవరి 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆంధ్ర సారస్వత అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు చైతన్య రాజు కోరారు. గైట్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు మహాసభల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా చైతన్యరాజు మాట్లాడుతూ చైతన్య విద్యా సంస్థల ఆంధ్ర సరస్వతా పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభలతో పాటు జనవరి 4వ తేదీ నుంచి 5 రోజుల పాటు చతుర్వేద మహాయాగం విశ్వశాంతి కోసం టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని శ్రీవారి ఆలయంతో తొమ్మిది ప్రముఖ దేవాలయాల నమూనాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ 5 రోజుల్లో సుమారు రెండు లక్షల మంది హాజరు కావచ్చుని అంచనా వేస్తున్నామన్నారు. ఆంధ్ర సరస్వతా పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు రోజులు జరిగే అంతర్జాతీయ తెలుగు మహాసభలకు 5గురు గవర్నర్లు, 4గురు జడ్జీలతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరవుతారన్నారు. సినిమా టీవీ రంగాలకు చెందిన నటీనటులు, ప్రముఖ పత్రికా సంపాదకులు కూడా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్య అంతర్జాతీయ తెలుగు మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. తెలుగు భాషా వికాసం కోసం ఈ కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని గజల్ శ్రీనివాస్ తెలిపారు. ముఖ్య అతిధిగా హాజరైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే.పద్మరాజు మాట్లాడుతూ మన భాష, మన యాస మర్చిపోతున్న రోజులలో మన ప్రాచీన తెలుగు భాష గొప్పతనం సంస్కృతి వెలుగులోనికి తేవడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ అంతర్జాతీయ మహాసభలు విజయవంతం కావడానికి తమ వంతు సహకారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు భద్రం, ప్రిన్సిపాల్ పీఎంఎంఎస్ శర్మ, ఎంవికె వల్లి మాధవి, పిజి రామానుజన్, డైరెక్టర్లు డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, డాక్టర్ టీవీ ప్రసాద్ పాల్గొన్నారు.




# స్వర్ణమ్మ హారతులకు సన్నాహాలు: ఏర్పాట్ల పరిశీలన

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 8 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో ఈ నెల 12న చేపట్టనున్న 'స్వర్ణమ్మ హారతుల'ఏర్పాట్లను చేపట్టారు. ఆలయ ఇఓగా గతంలో ఇక్కడ పని చేసిన ఆర్‌డిఓ రామారావు ఇఓగా మొదటి నదీ హారతులను నిర్వహించనున్నారు. ధార్మిక చింతన కల్గిన ఆయన సంప్రదాయ కార్యక్రమాలకు ప్రాదాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 12న నదీ హారతులను నిర్వహించుటకు విశేష కృషి చేస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో 'స్వర్ణమ్మ హారతులను' నూతనంగా 2019లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి శ్రీకారం చుట్టారు. ఇదోనూతన సంప్రదాయంగా కార్తీక మాసంలో నదిలో నిండుగా నీరు ప్రవహిస్తుంది కాబట్టి హారతుల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది స్వర్ణమ్మకు నదీ హారతులకు నిర్ణయం తీసుకున్నపుడు వర్షాల్లేదు. నదిలో నీరు లేదు. ఎలా నిర్వహించాలనే మీమాంశలో పడ్డారు. గత నాలుగు రోజులుగా మి చాంగ్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసాయి. స్వర్ణమ్మకు జల కల వచ్చింది. స్వర్ణమ్మ హారుతులకు ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది పరస్థితులు అనుకూలించటంతో ప్రతిష్టాత్మకంగానిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి అధికారులు, అర్చకులు, వేద పండితులతో సమీక్షించారు. పలుమార్లు ధర్మకర్తల మండలి చైర్మెన్‌కు పలు సూచనలు ఇచ్చారు. జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమాలు జనరంజకంగా భక్తి భావంతో నిండి ఉండాలని సూచించారు.



**నదిలో పరిశీలనలు:** శ్రీకాళహస్తీశ్వరాలయం కార్తీక మాసంలో నిర్వహించే' కార్తీక స్వర్ణమ్మ హారుతుల ఏర్పాట్ల'ను శుక్రవారం ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి పరిశీలించారు. ఎంఎల్ఏ సూచన మేరకు ఏర్పాట్లను పరిశీలించారు. జలవినాయక ఆలయం నుంచి నదిలోకి దిగువకు వెళ్ల మార్గంలో ఒక వేళ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 12న మాస శివరాత్రి పర్వదినాన స్వర్ణమ్మ హారతులు నిర్వహించాలని వేదపండితులు, అర్చకులు నిర్ణయించారు. ఈ సందర్భంగా నదిలో ఎలాంటి అపరిశుభ్రత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. హారతులు నిర్వహించటానికి ఇబ్బంది లేకుండా 80కి 80 ప్రత్యేక షెడ్డు నిర్మించాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు అత్యధికంగా మహిళలు హాజరౌతారు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ రోజు మహిళలు నదిలో దీపాలు వెలిగించుటకు ప్రయత్నిస్తారు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయటానికి ఆలయాధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇక భద్రత దృష్ట్యా ముందుజాగ్రత్తగా నదిలో బారికాడ్లునిర్మించాలని సూచించారు. కాగా అంజూరు తారక శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో 500 సంవత్సరాలకు పూర్వం ఈ నదీహారతుల కార్యక్రమాలు జరిగేవని కానీ వాటిని విస్మరించారని వివరించారు. శాసనసభ్యుడు వాటిని పునరుద్దరించారని వివరించారు. సంప్రదాయాలు, సంస్కృతికి ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఈ పరిశీలనల్లో డిఇఇ శ్రీనివాసులు రెడ్డి, ఎఇఇ కిషోర్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో అక్రమాలపై చర్యలు తీసుకోండి

## - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి నేతల వినతి



**అమరావతి, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటర్ల జాబితాలోని తప్పుల్ని సరిదిద్దాలని, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని టిడిపికిందిస్థాయి అధికారులతోపాటు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి కూడ పలుమార్లు విజ్ఞప్తి చేసిందని శాసన మండలి మాజీ చైర్మన్, టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు మొహమ్మద్ షరీఫ్ అన్నారు. శుక్రవారం రాష్ట్రఎన్నికల ప్రధానాధికారిని కలిసి ఓటర్ల జాబితాలో అవకతవలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావుతో కలిసి తెదేపా జాతీయ కార్యాలయంలో షరీఫ్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ప్రధానాధికారి ఇచ్చే ఆదేశాలను కిందిస్థాయి అధికారులు కొందరు జిల్లాకలెక్టర్లు పూర్తిగా పెడచెవిన పెడుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వైకాపా నేతల ఆదేశాలకు లోబడి కిందిస్థాయి అధికారులు గంపగుత్తగా ఫామ్6, ఫామ్ 7 దరఖాస్తులను అప్‌లోడ్ చేస్తున్నారన్నారు.

గ్రామ, మండల, నియోజకవర్గస్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లకు టిడిపినేతలు ఫిర్యాదు చేయటమే తప్ప సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోవటంలేదన్నారు. పరిస్థితి చేయిదాటిపోతోందని గ్రహించిన మీదట టిడిపి అధినేత చంద్రబాబు రాష్ట్రంలో జరుగుతున్న ఓట్ల అక్రమాలపై నేరుగా కేంద్ర ఎన్నికలసంఘానికి లేఖ రాయటం జరిగిందన్నారు. ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్న ఓటర్ల సంఖ్య ఇప్పటికే 3లక్షలకు పైగా ఉన్నారని, వారిని ఎందుకు ఓటర్ల జాబితా నుంచి తొలగించలేదన్నారు. మృతిచెందినవారి ఓట్లను ఎందుకు తొలగించలేదని ఎన్నికల కమిషన్‌ను ,అధికారులను టిడిపి ప్రశ్నిస్తోందన్నారు. జనన, మరణ జాబితాను అనుసరించి చనిపోయినవారి ఓట్లు తొలగించే అవకాశం ఉన్నా అధికారులు ఆదిశగా ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదన్నారు. అలాగే టిడిపికి పడే ఓట్లను ఉద్దేశ్యపూర్వకంగానే బూత్‌ల వారీగా చెల్లాచెదురు చేస్తున్నారన్నారు. ఒకే డోర్ నెంబర్‌లో ఉండాల్సిన ఓట్లను , వివిధ పోలింగ్ బూత్‌లకు మార్చటం, ఒకే పోలింగ్ బూత్‌లో ఉండాల్సిన ఓట్లను ఇష్టమొచ్చినట్టు మార్చటం చేస్తున్నారన్నారు. భార్య ఓటు ఒకచోట, భర్త ఓటు ఒక చోట ,తండ్రి,బిడ్డల ఓట్లు వేరుచేయటం వంటి ఉదాహరణలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు.

ఫామ్ 6 దరఖాస్తులను దుర్వినియోగం చేస్తూ దొంగ ఓట్లు చేర్పిస్తున్నారన్నారు. ఫామ్7 లు గంపగుత్తుగా నమోదు చేస్తూ ఉరవకొండ , పర్చూరు, కొండెపి నియోజకవర్గాల్లో టిడిపికి పడే సాంప్రదాయ ఓట్లను తొలగిస్తున్నారని అన్నారు. పార్టీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలోని అవకతవకలు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తున్న అధికారులు, సిబ్బందిపై టిడిపి ఇచ్చిన ఫిర్యాదులపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో కూడ తక్షణమే పూర్తివివరాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

# న్యూఢిల్లీ.. గోరఖ్‌పూర్‌లకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 8 ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీ, డిమాండ్‌లను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ నుంచి హజరత్ నిజాముద్దీన్ (న్యూఢిల్లీ), గోరఖ్‌పూర్‌లకు ఈనెల 10న ఆదివారం ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి హజరత్ నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 07574 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10న ఆదివారం రాత్రి 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మంగళవారం తెల్లవారు జామున 4:15 గంటలకు హజరత్ నిజాముద్దీన్ చేరుకుంటుంది. ఈ రైలు మార్గ మధ్యంలో జనగామ, ఖాజీపేట, మంచిర్యాల, సిర్పూర్ కాగజ్‌నగర్, బల్హార్ష, చంద్రాపూర్, సేవగ్రాం, నాగ్‌పూర్, చేతుల్, ఇటర్సీ, భోపాల్, బిన, ఝూన్సీ, గ్వాలియర్, ఆగ్రాకంటోన్‌మెంట్, మధుర, ఫరిదాబాద్ స్టేషన్లలో నిలుస్తోంది. అలాగే సికింద్రాబాద్ నుంచి గోరఖ్ పూర్ వెళ్లే నెంబర్ 07573 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 10న ఆదివారం రాత్రి 9:35 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి గోరఖ్‌పూర్‌కు మంగళవారం ఉదయం 6 : 40 గంటలకు చేరుకుంటుంది. మార్గ మ ధ్యంలో ఈ రైలు ఖాజీపేట, మంచిర్యాల, సిర్పూర్ కాగజ్ నగర్, బల్హార్ష, చంద్రపూర్, సేవగ్రాం, నాగ్‌పూర్, బెతుల్, ఘోరడోంగ్రీ, ఇటార్సి, భోపాల్, లలిత్‌పూర్, ఝూన్సీ, ఒరయ్, ఫోఖ్రాన్, కాన్పూర్, ఉన్నో, ఆశీష్‌బాగ్, బాద్షానగర్, బారబంకీ, గోండా, మనక్‌పూర్, బస్తీ, ఖాళీలాబాద్ స్టేషన్లలో నిలుస్తోంది.

# ఎపిలో తెలంగాణ ఎన్నికల ఫలితాల ప్రభావం ఉండదు

## - బిజెపి రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు



**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తెలంగాణా ఎన్నికల ఫలితాల ప్రభావం ఉండదని రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు స్పష్టం చేసారు. ఆయా రాష్ట్రాలో ఉన్న రాజకీయ పరిస్థితులను ఎన్నికలు నిర్ధారిస్తాయన్నారు. ఏపీలో ఉన్న రాజకీయ,స్థానిక పరిస్థితులు వేరన్నారు, ఇక్కడ ప్రజల ఆలోచన విధానం మరో రకంగా ఉంటుందన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఒక రాష్ట్రం ప్రభావం ఇంకో రాష్ట్రంపై పెద్దగా ఉండదన్నారు. తెలంగాణాలో వచ్చే లోక్‌సభ ఎన్నికలలో పోటీ కాంగ్రెస్, బీజేపి మధ్యే ఉంటుందన్నారు. ఏపీలోను బిజెపితో జనసేన పొత్తు ఉందన్నారు. తెలంగాణాలో బిజెపి, జనసేన కలిసి పోటీ చేసాయన్నారు. టీడీపీ- జనసేన కూటమితో బిజెపి పొత్తుపై తాము నిర్ణయం తీసుకోమన్నారు. తమది జాతీయ పార్టీ అన్నారు. అధిష్టానాన్ని అనుసరించి తమ పార్టీ నిర్ణయాలు ఉంటాయన్నారు. తెలంగాణాలో తమ పార్టీ కెసిఆర్ నియంతృత్వ పార్టీకి వ్యతిరేకంగా చేసిన పోరాటం కాంగ్రెస్‌కు లాభించిందన్నారు. నాలుగు నెలల్లో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణాలో పోటీ తమ పార్టీ కాంగ్రెస్ మధ్యనే ఉంటుందన్నారు. కాంగ్రెస విజయం ద్వారా ఏపీలో ఆ పార్టీకి ఏ మాత్రం ఉపయోగం ఉండన్నారు. తెలంగాణాలో భారతీయ రాష్ట్రసమితి మనుగడ ఇక కష్టమన్నారు. విశాఖ గ్రోత్ హబ "ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాలో ఆర్ధికాభివృద్ధి సాధించేందుకు కేంద్రం ప్రణాళికలు చేస్తోందన్నారు,. దేశంలో వారణాసితో పాటు సూరత్, ముంబై,. విశాఖపట్టణం నగరాలను కేంద్రం ప్రత్యేకం ఎంపిక చేసింది. దక్షిణాదిలో విశాఖపట్టణం ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు, దీనితో పాటు ఏపీలో ఉపాధి అవకాశాలు పెరగడం, పెద్ద ఎత్తున పెట్టుబడులు కుడా వస్తాయని జీవీఎల్ పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయం వల్ల ఏపీకి పెద్ద ఎత్తున పలు ప్రయోజనాలున్నారు. గ్రోత్ హబ్‌లో కేంద్రం తనను సభ్యున్ని చేసిందన్నారు. ఈ హబ్ ద్వారా వచ్చే రెండు దశాబ్దాల్లో సమగ్ర ఆర్ధిక ప్రగతి సాధించేందుకు వీలుందని తెలిపారు.

# కెసిఆర్ త్వరగా కోలుకోవాలి: చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ మాజీసిఎం కెసిఆర్‌కు గాయంపట్ల టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం ట్వీట్ చేశారు. కేసిఆర్ పూర్తిగా, వేగవంతంగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం మెరుగుపడి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ట్వీట్‌చేశారు.

# అప్పుల బాధతో వారణాసిలో మండపేట వాసుల ఆత్మహత్య

## - దర్యాప్తు చేస్తున్న యుపి పోలీసులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** అప్పుల బాధ తట్టుకోలేక డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటకు చెందిన ఓ కుటుంబం వారణాసిలోని ఓ కాటేజీలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచలనమైంది. ఈ ఘటన యూపీలో చోటుచేసుకోవడంతో అక్కడి పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు. భార్య భర్తతో సహా ఇద్దరు కుమారులు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం మండపేటలో సంచలనం రేపింది. వారణాసిలోని దశాశ్వమేధ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవనాథ్‌పూర్ ప్రాంతంలోని ధర్మశాలలో కాటేజ్‌లో ఓ గదిలో గురువారం సాయంత్రం ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతదేహాలు లభ్యం కావడం సంచలనంగా మారింది. వీరంతా డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మండపేటకు చెందిన గుండవరపు కొండబాబు (50), లావణ్య (45) దంపతులతో పాటు వారి కుమారులు రాజేష్ (25), జైరాజ్ (23)లు అక్కడ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కొండబాబు మండపేట పెద్ద కాల్వ సమీపంలో మోటార్ సైకిల్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్నారు. ఈయన కుమారుడు రాజేష్ సత్యశ్రీ సెంటర్‌లో ఉన్న ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. డిసెంబర్ 3న వీరంతా వారణాసి వెళ్లారు. గతంలో వీరు పెద్ద కాల్వ ప్రాంతంలో ఉండేవారు. ఇప్పుడు గాంధీనగర్‌లో అద్దెకు ఉంటున్నారని తెల్సింది. కొన్ని అప్పులు వడ్డీలు పెరిగి పోవడంతో అప్పు ఇచ్చిన వారి నుండి వేధింపులు అధికం కావడంతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు ప్రాథమిక విచారణలో వెల్లడించారు. ఈ కేసులో మృతుడి సుసైడ్ లెటర్ కీలకంగా మారింది. అందులో పూర్తి వివరాలు, ఇబ్బంది పెట్టిన వారి పేర్లు సైతం ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా మృతదేహాలు ఇక్కడికి తెస్తారా లేకుంటే అక్కడే దహన సంస్కారాలు చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. కాశీ మండలం దశాశ్వమేధ ప్రాంతంలోని కైలాష్ భవన్ సత్రం రెండో అంతస్తులోని ఎస్6 రూమ్ తీసుకున్నారని పోలీసులు తెలిపారు. వీరంతా రాత్రే చెక్ అవుట్ చేసినట్లు తెలిపారు. అయితే గురువారం సాయంత్రం వరకు వారి తలుపులు లోపల నుంచి తాళం వేసి ఉన్నాయని చెప్పారు. 5గంటల ప్రాంతంలో రూమ్‌ను క్లీన్ చేసేందుకు స్వీపర్ వచ్చి తలుపు తట్టినా తెరవకపోవడంతో కిటికీలోంచి లోపలికి చూశారన్నారు. చూడగానే నలుగురి మృతదేహాలు వేలాడుతూ ఉండటంతో స్వీపర్ కంగారుగా కిందికి వచ్చి సమాచారాన్ని అధికారులకు తెలపడంతో వారు పోలీసులకు సమాచారం అందించారని ఘటనపై పోలీసులు విచారణ చేపట్టగా అప్పులే కారణంగా తేల్చారు. బస చేసిన గదిలో పలు వస్తువులు కూడా కనిపించాయని, గదిలో నుంచి పెట్రోల్ నింపిన మూడు బాటిల్స్ కూడా స్వాధీనం చేసుకున్నారని, గదిలో కొంత విషపూరిత పదార్థం, కొన్ని మందులు సైతం పోలీసులు కనుగొన్నారని, ఆత్మహత్య చేసుకోవాలనే కుటుంబమంతా కాశీకి వచ్చారని పోలీసులు తెలిపారు. అప్పుల వివరాలను సూసైడ్ నోట్‌లో రాశారని పేర్కొన్నారు. సూసైడ్ నోట్‌లో పేర్కొన్న వ్యక్తులను విచారించేందుకు ఏపీ పోలీసులను సంప్రదించినట్లు తెలిపారు.

# కెసిఆర్ సంపూర్ణంగా కోలుకోవాలి: పవన్ కళ్యాణ్

**అమరావతి, డిసెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ మాజీ సిఎం, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రావుకు గాయమైందని తెలిసి బాధపడ్డానని జనసేన పార్టీఅధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. కేసీఆర్ సంపూర్ణంగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఎన్నో సవాళ్లను అధిగమించిన కేసీఆర్ ఈ అనారోగ్య పరిస్థితులనూ మనోధైర్యంతో అధిగమిస్తారనే నమ్మకం ఉందన్నారు. పూర్తి స్వస్థత పొంది మళ్లీ ప్రజలకు, సమాజానికి తన సేవలు కొనసాగిస్తారని ఆకాంక్షిస్తున్నానని పవన్ ప్రకటన చేశారు.

# వెంకన్న దర్శనాలపై మిచౌంగ్ తుఫాన్ ప్రభావం - భారీగా తగ్గిన భక్తులు

**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలపై చూపింది. లక్షమంది వరకు తిరుమలకు చేరుకునే భక్తులు ప్రతిరోజూ సరాసరి 80వేలమంది వరకు ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేవారు. ప్రతినెలా కూడా సరాసరి 23లక్షలమంది వరకు భక్తులు దేవదేవుడిని దర్శనం చేసుకొంటున్నారు. డిసెంబర్ నెలలో వరుసగా నాలుగురోజులు కురిసిన తుఫాన్ వర్షాలకు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలనుండేగాక తెలుగురాష్ట్రాల్లో కూడా భారీ వరదలకు భక్తులు తిరుమలకు చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో గత నాలుగురోజులుగా తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగానే ఉంది. తుఫాన్ పూర్తిగా తగ్గుముఖం పట్టినా వెంకన్నను దర్శించుకునే భక్తుల సంఖ్య నామమాత్రంగా కనిపిస్తోంది. శుక్రవారం సాయంత్రం వరకు 34వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకోగలిగారు. డిసెంబర్ 7వతేదీ గురువారం అర్ధరాత్రి వరకు 56,344మంది భక్తులు మహాలఘులో స్వామివారిని దర్శనం చేసుకున్నారు. 6వతేదీ 45,275మంది, 5వతేదీ 44,547మంది, 4వతేదీ 55,909మంది భక్తులు, 3వతేదీ 70,349మంది, 2వతేదీ 66,612మంది భక్తులు మహాలఘులో స్వామివారి దర్శనం చేసుకోగలిగారు. డిసెంబర్ 1వతేదీ 56,950మంది భక్తులకు దర్శనం కల్పించారు. గత వారంరోజుల్లో తిరుమలకు చేరుకుని దేవదేవుడిని దర్శనం చేసుకున్న భక్తుల సంఖ్య గణనీయంగా తగ్గింది. తుఫాన్ ప్రభావంతో తమిళనాడులో అనేక నగరాలు, చెన్నై జలమయం కావడంతో ప్రజలు ఇళ్ళనుండి బయటకు రాలేని దుస్థితిలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
నిట్ నెం.187/ఎటిఓ/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 05.12.2023
పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ నిధుల క్రింద మంజూరు కాబడిన ఒక పని అంచనా విలువ: రూ.30.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ డాక్యుమెంట్ల లభ్యత: 12.12.2023 నుండి తదుపరి వివరాలను www.apeprocurement.gov.in నుండి పొందవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.ఐ. డివిజన్, ఏలూరు.
DIPR.No.11973/CL/Advt/1/1/2022-23 తేదీ: 08.12.2023

వార్త

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే
పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.

-హెర్బర్ట్ హూవర్

# విస్తరిస్తున్న విద్యావ్యాపారం!

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి పూజించిన విద్యరానురాను అంగడి సరుకుగా మారిపోతుంది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. బాలబాలికలకు పుస్తకాల బరువు తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. రోజురోజుకు ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం విస్తరించి వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యం ఉన్న అధికారగణం ఉన్నా పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కాదు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను ఆరికట్టే అవసరం లేకుండా పోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వరంగంలో కూడా అంతో ఇంతో పటిష్టంగానే నడిచేవి. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యనానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అనే ఆందోళన వ్యక్తమవుతున్నది. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపే మొగ్గుచూపుతున్నారు. ఏమాత్రం ఆర్థిక వసతి లేనివారు, మరో దారి లేనివారే విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు కూడా ఈప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరించింది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్ ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఎందుకు ఈ పరిస్థితి దాపురిస్తున్నది? కారకులెవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియందికాదు. అయినా ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. అయితే ప్రభుత్వాలు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. కానీ ఆచరణకు వచ్చేసరికి అసలు సమస్యలే కారణమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. అన్ని పాఠశాలల్లో కలిపి ఒకటో తరగతిలో నలభైలక్షల మందికి పైగా చేరుతున్నారు. వీరిలో యాభై శాతం కూడా ఉన్నత విద్య దశకు చేరుకోవడం లేదు. రకరకాల కారణాలతో ప్రాథమిక విద్య దశలోనే చదువుకుస్వస్తి చెప్తున్న లక్షలాది మంది బాలబాలికలు ఉన్నారు. మొన్న కరోనా రక్కసి సృష్టించిన బీభత్సంతో బడిబాట వదిలిపెట్టిన వారు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉన్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించేందుకు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించి ప్రయత్నం చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటి కంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. తెలంగాణ రాష్ట్రం వరకే పరిశీలించినా దాదాపు పదమూడువేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నట్లు అంచనా. ఈ ఖాళీలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విద్యా వలంటర్లీను నియమించారు. కరోనా సమయంలో కొందరిని తొలగించారు. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో ప్రధానంగా బాలికలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఏడున్నర దశాబ్దాలు గడిచిపోయినా అందరికి విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపు మేరలో సాధించే అవకాశాలు కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవ జాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పద్నాలుగేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలని ఈ కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్, ఎపెప్, సర్వశిక్షణ అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. కానీ లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. మారిన పరిస్థితులకు అనుగుణంగా చట్టాలు రూపొందించాలి. విద్యావిధానానికి రూపకల్పన చేయాలి. ఇప్పటికైనా విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్‌లో ఎలాంటి విపరీత పరిణామాలు చోటుచేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి. కొత్త చట్టాల సంగతి అటుంచి ఉన్నచట్టాలను త్రికరణశుద్ధిగా అమలుకు కృషి జరగాలి.

మంచి ధానుష్కుడు వదిలిన బాణం ఒకర్ని చంపుతుంది. కానీ అరాచక రూపంలో ఉన్న మేధావి ఆలోచన దేశాన్నంతటిని నాశనం చేస్తుంది.



చాణక్యుడు

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.



జాన్ రస్కిన్

# చింతించి వగచిన ఏమి ఫలం!

**ప్రజాస్వామ్యంలో ఎంతటి పెద్దనేత అయినా ఐదేళ్లకొకసారి అయినా ప్రజల వద్దకుపోక తప్పదు. అందుకే అంటారు కావడి ఎన్ని వంకర్లు తిరిగినా ఇంటికి చేరక తప్పదని. ఇలా ఒకటి ఒకటి పెరిగి ప్రభుత్వంలో ఉండే పెద్దలపై ప్రజలకు ఒకసారి విముఖత ఏర్పడితే ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు, నిర్మాణాత్మక పథకాలు చేపట్టి కోట్లాది రూపాయలు వెచ్చించినా, రంగురంగుల పుస్తకాలు ముద్రించి పంపిణీ చేసినా అవి నిరుపయోగం అవుతాయనేది నిన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది.**

దామెర్ల సాయిబాబ

కడుపునింపే దారిచూపకపోయినా మాట తీపితోనైనా సంతృప్తిపరిచారనే సంతోషం ఉండాలన్నారు పెద్దలు.

పనిచేసినా చేయకపోయినా నోరారా మాట్లాడాడు, మనస్ఫూర్తిగా ఆదరించాడు. అరనిమిషమైనా చెప్పింది విన్నాడు. ఇచ్చిన కాగితం చూశాడు. అదేచాలు. పనికాకపోతే తమ దురదృష్టమని అనుకునేవిధంగా ప్రజానాయకులు వ్యవహరించాలి. అయితే కొన్ని వందల మంది రోజూ వివిధ అభ్యర్థనలతో కీలకపదవుల్లో ఉన్ననేతలను కలుసుకునేందుకు వస్తుంటారు. వారి పనులన్నీ పరిష్కరించి అందరిని సంతృప్తి పరచడం సాధ్యమయ్యేపనికాదు. కానీ వచ్చినవాడు కనీసం వినే ఓపిక లేదు. ఇచ్చిన దరఖాస్తు చూడనైనా లేదు. ఇక పని ఏమవుతుందోనన్న అసంతృప్తితో మనసులో తిట్టుకుం టూ వెళ్లేవిధంగా ప్రవర్తించడం ప్రజానాయకులనుకున్న వారి లక్షణం కాదు. ప్రజాస్వామ్యంలో ఎంతటి పెద్దనేత అయినా ఐదేళ్లకొకసారి అయినా ప్రజల వద్దకుపోక తప్పదు. అందుకే అంటారు కావడి ఎన్ని వంకర్లు తిరిగినా ఇంటికి చేరక తప్పదని. ఇలా ఒకటి ఒకటి పెరిగి ప్రభుత్వంలో ఉండే పెద్దలపై ప్రజలకు ఒకసారి విముఖత ఏర్పడితే ఎన్ని సంక్షేమ కార్యక్రమాలు, నిర్మాణాత్మక పథకాలు చేపట్టి కోట్లాది రూపాయలు వెచ్చించినా, రంగురంగుల పుస్తకాలు ముద్రించి పంపిణీ చేసినా అవి నిరుపయోగం అవుతాయ నేది నిన్నటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రుజువు అయింది. వాస్తవంగా చూస్తే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉద్యమనేత తెలంగాణ సాధనలో అలుపెరుగని పోరాటం చేశారు. మంచి వ్యూహకర్త, రాజకీయ చాణక్యత ఉంది. వీటన్నిం టిని మించి వాక్‌చాతుర్యం ఉంది. మంచి ఊటకలిగిన బావిలో నీరు ఎలా తన్నుకు వస్తుందో అలా ఆయన నోటి వెంట మాటలధారలు పొంగి వస్తుంటాయి. ముఖ్యమంత్రి అయినతర్వాత తెలంగాణ అభివృద్ధికి ఆయన చేసినకృషి విస్మరించలేము. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతు బంధు, కల్యాణలక్ష్మి, వృద్ధాప్యపెన్షన్ లాంటి ఎన్నో కార్యక్ర మాలు చేపట్టి ప్రజాభిమానం ఉందనుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి మొన్నటి ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తిరస్కరించారు. దీనికి కొంతవరకు అధినేతే బాధ్యుడైనా ఆయన చుట్టూ సలహాదారుల రూపంలో ఉన్న అధికార, అనధికారు లందరూ భాగస్వాములే. కనీసం క్లిష్ట సమయంలోనైనా వాస్తవాలు చెప్పగలగాలి. ప్రత్యర్థుల వల్ల జరిగే నష్టం కంటే ఇలాంటి వారివల్లే కలిగే నష్టమే ఎక్కువ. అసలు విషయానికిపోయే ముందు ఒక్కమాట. ఇదేదో విమర్శల కోసమో, కించపరచడం కోసమో రాయడం లేదు. వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే ఇది. అధినేత వ్యవహార శైలితోకొంత, కొందరు ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరు, అవినీతి, ఆశ్రిత పక్షపాతం లాంటివి ప్రభుత్వాన్ని క్రమేపీ ప్రజలకు దూరం చేశాయి. ఇక ముఖ్యమంత్రిని కలవడం అనేది సామాన్యులకు కలగా మారిపోయింది. సామాన్య ప్రజలే కాదు కొందరు ఎమ్మెల్యేలు, మరికొందరు ఎంపిలు, ఆమాటకొస్తే కొందరు మంత్రులకు కూడా ముఖ్యమంత్రి దర్శన భాగ్యం లభించడం గగనమైపోయింది. అదృష్టం కలిసి వచ్చి అపాయింట్మెంట్ దొరికినా ముఖ్యమంత్రి ముక్తసరిగా మాట్లాడి ఎప్పుడెప్పుడు వెళ్తారా అన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆవేదన కొందరు మంత్రులు, ప్రైవేట్ సంభాషణల్లో వ్యక్తమయ్యేది. మంత్రుల పరిస్థితే ఇలా వుంటే మామూలు ప్రజలకు ముఖ్యమంత్రి దర్శన భాగ్యం కలగడం ఎంత కష్టతరమో చెప్పనక్కర్లేదు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ఎన్టీఆర్ కానీ, వైఎస్సార్ కానీ అంతకుముందు ముఖ్యమంత్రులు కానీ ఏదో కొంత

## ఒక్క మాట

సమయం ప్రజలకు కేటాయించేవారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, రోజుల తరబడి ఎదురుచూసి ముఖ్యమంత్రిని కలుసుకున్న సామాన్య ప్రజలు ఈ తీపి జ్ఞాపకాలను మరిచిపోలేరు. ముఖ్యమంత్రి సంతకంతో ఆయన కార్యాలయాల నుంచి వెళ్లిన ఉత్తరాలను ఎంతో భద్రతంగా దాచుకునేవారు ఎందరో ఉన్నారు. అదికూడా నోచుకోకుండా అసలు దర్శనం అవకాశం లేకుండా తిప్పిపంపితే ఎంతో అసంతృప్తికిలోనవుతారు. అది ఎంతో మందికి చెబుతారు. మంచి అయినా, చెడు అయినా అంతే. ఆనోట, ఆనోట అందరి చెవుల్లోపడి నెగిటివ్ పబ్లిసిటీ ఎక్కువైతే చాలా ప్రమాదం. కెసిఆర్‌ను అభిమానించే కొందరు అధికారుల్లో కూడా అదే అభిప్రాయం. ఏదో చెప్పాలని ఉంది. అవకాశం దొరకడం లేదనేదే వారి ఆవేదన. వాస్తవంగా అధినేత అలా వ్యవహరిస్తుంటే ఎక్కడైనా పొరపాట్లు జరుగుతుంటే ఆయన మనసు కష్టపెట్టకుండా సరైనసలహాలు ఇచ్చి ఆయన ప్రతిష్టకు భంగం కలగకుండా సలహాదారులు కానీ, కార్యదర్శులు కానీ వ్యవహరించాలి. ఇక్కడ ఒక రాజుగారి గుర్రం కథ గుర్తొస్తుంది. రాజుగారికి అత్యంత ప్రీతిపాత్రమైన ఓ గుర్రం ఆకస్మికంగా చనిపోయింది. రాజుగారు పడిపోయి ఉన్న గుర్రాన్ని చూసి ఏమైందని అక్కడ ఉన్న బంట్రోతుని అడిగాడు. చనిపోయిందని చెప్పడంతో ఒక్కసారిగా ఉగ్రుడై తన గుర్రం చనిపోయిందనడానికి ఎంత ధైర్యం అంటూ బంట్రోతును ఉరి తీయాల్సిందిగా ఆదేశించారు. పక్కనున్నవారు తెలియక అన్నాడని, సర్దిచెప్పి ఆ బంట్రోతును రాజుకాళ్లపై కట్టిపడేశారు. మొదటి తప్పుగా క్షమిస్తూ ఎవరైనా ఈ గుర్రం చనిపోయిందంటే అన్నవారి తల తీయించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చి ఆయన విసవిసా రాజభవనంలోనికి వెళ్లిపోయారు. దీంతో గుర్రం చనిపోయిందని చెప్పడానికి ఎవరికీ ధైర్యం చాలలేదు. కానీ భజనపరులేమో రాజుగారి వద్దకు వెళ్లి ఇతర పొగడ్తలతోపాటు గుర్రాన్ని గూర్చి ప్రస్తావిస్తూ బ్రహ్మాండంగా నిద్రపోతున్నదని, నిద్రలో ఎంతో అందంగా ఉన్నదంటూ యధాశక్తిగా భజన చేస్తూనే ఉన్నారు. ఇలా నాలుగైదు రోజులు గడిచిపోయాయి. అక్కడ గుర్రం మృతకళేబరం కుళ్లిపోయి భరించరాని దుర్గంధం వెదజల్లుతున్నది. ఆ పరిస్థితుల్లో రాజుగారి సలహాదారుల్లో ఒకరు ధైర్యం చేసి పనికల్పించుకొని రాజభవనంలోకి వెళ్లాడు. వచ్చిన పని గూర్చి వివరించి చివరున... గుర్రం గుర్రం అంటూ చిన్నగా నసిగాడు. గుర్రం ప్రస్తావన రావడంతో రాజుగారు గుర్రం ఎలా ఉందని ప్రశ్నించాడు. మీరు చూసినప్పటిలాగానే ఉందని జవాబు చెప్పాడు. అంటే అప్పటి నుంచి లేవనేలేదా? లేదని సలహాదారు చెప్పడంతో మళ్లీ రాజుగారు కల్పించుకొని గడ్డి తింటుందా? నీరుతాగుతుందా? అని అడిగితే లేదని జవాబు ఇచ్చారు. కనీసం శ్వాస అయిన ఆడుతుందా? అంటూ రాజుగారు అడగడంతో శ్వాసకూడా ఆడడంలేదని జవాబు చెప్పారు. అయితే అది చనిపోయినట్లే కదా అని రాజుగారే అన్నారు. అయ్యో ఇంతమంది మేము ఉన్నాం. మాకు ఎవరికి తెలియని విషయం మీకు తెలిసింది అంటూ రాజుగారిని మళ్లీ పొగిడి బయటకు వచ్చి గుర్రం చనిపోయిందనే విషయం మనకు ఎవరికి తెలియలేదు. లోపల ఉన్నరాజుగారికి తెలిసింది. ఆ విషయం రాజుగారే స్వయంగా చెప్తున్నారు అంటూ గుర్రం కళేబరాన్ని తరలించారు. కెసిఆర్ కొలువులో ఎంతో మంది సలహాదారులు, అధికారులు ఉన్నారు. పాలనాపరంగా ఎన్నో నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. ఆ నిర్ణయాలు తీసుకునే ముందు సలహాలు ఇవ్వడమే కాదు అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి చుట్టూ ఉన్న అధికారులు, ఉంటుంది. అందుకే అక్కడ సీనియర్లు, సమర్థులైన, నమ్మకస్తులైన అధికారులను నియమించుకుంటారు. ప్రధాన కార్యదర్శిది కూడా ఎంతో కీలకమైన పాత్ర. గతంలో పనిచేసిన ప్రధాన కార్యదర్శి ఒకరు తాను తప్ప ముఖ్యమంత్రికి ఎవరూ దగ్గర కాకూడదనే తాపత్రయంలో సర్వం తానే అన్నట్లుగా వ్యవహరించారు. అందుకు అనుగుణంగా ఆయన అనుకూలమైన కొందరు అధికారులను నియమించుకొని వాస్తవాలను ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లకుండా చూడగలిగారు. సమర్థత ఉన్న కొందరు అధికారులు ఉన్నాఎందుకో వారు చొరవ చూపలేకపోయారు. పిలవని పేరంటానికి ముత్తైదు వేషం ఎందుకు కట్టాలనుకున్నారేమో. మౌనంగా ఉండిపోయారు. కొందరి పాత చరిత్ర చూస్తే సిఎం సలహాదారుగా పదవి పొందే అవకాశమే లేదు. ఇలాంటి కారణాలు ఎన్నో పరిపాలనపై ప్రభావం చూపింది. ఏదిఏమైనా కెసిఆర్ ప్రజలను, ప్రజాప్రతినిధులను కలవకపోవడం, క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తెలుసుకోలేకపోవడంతో మూడోసారి ముఖ్యమంత్రి కావాల్సిన సువర్ణ అవకాశాన్ని కోల్పోయారు. ఏ ప్రజానాయకుడికైనా భరింపరాని వేదనాపూరితమైన పరిస్థితి ఇది. ఆయనను అభిమానించేవారు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు. ఏదిఏమైతేనేమీ ఆయన చేతులను ఆయన్నే కాల్చుకున్నారు. ●

# మంత్రివర్గంలో మైనార్టీలు అవసరం లేదా?

ఫిరోజ్ ఖాన్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్రం రెండో సీఎంగా ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మరో 11 మంది మంత్రులు సైతం బాధ్యతలు తీసుకున్నారు. అయితే వీరిలో ఒక్క ముస్లిం కూడా లేకపోవడం గమనర్హాం. మరోవైపు అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలో ఒక్క ముస్లిం ఎమ్మెల్యే లేకపోవడం రాష్ట్రచరిత్రలోనే ఇది మొదటిసారి, కాగా, ముస్లింలను మంత్రివర్గంలోకి తీసుకొని న్యాయం చేయడానికి కాంగ్రెస్ వద్ద అనేక మార్గాలు ఉన్నాయి. ఒక్కసీనియర్‌నైనా మంత్రివర్గంలోకి తీసుకొని ఆ తర్వాత ఎమ్మెల్సీగా ఎంపిక చేసుకోవాలనే డిమాండ్ మైనార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ తరపున 64 మంది ఎమ్మెల్యేలు విజయం సాధించారు. బీఆర్ఎస్ నుంచి 39 మంది, బీజేపీ 8, ఎంఐఎం ఏడుగురు, సీపీఐ నుంచి ఒకరు అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు. అయితే వీరిలో ఎంఐఎం మినహా వేరు ఏ ఇతర పార్టీ నుంచి ఒక్క ముస్లిం ఎమ్మెల్యే కూడా లేకపోవడం గమనార్హం. ఎంఐఎం పార్టీ నేరుగా ప్రభుత్వంలో చేరిన సందర్భం ఇప్పటికీ లేదు. మరోవైపు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బహిరంగంగా మద్దతు తెలిపిన ఆపార్టీని కాంగ్రెస్ అక్కున చేర్చుకునే పరిస్థితి లేదు. దీంతో మైనార్టీలకు ఈ సారి మంత్రివర్గంలో ఛాన్స్ఎలా అనే చర్చ మొదలైంది. కాంగ్రెస్ ఎన్నికల్లో ఆరుస్థానాలను ముస్లింలకు కేటాయించింది. నిజామాబాద్ అర్బన్ నుంచి మహమ్మద్ షబ్బీర్ అలీ, జబ్లీహిల్స్ నుంచి మహమ్మద్ అజారుద్దీన్, నాంపల్లి నుండి ఫిరోజ్ ఖాన్, మలక్‌పేట నుంచి షేక్ అక్బర్, చార్మినార్ నుంచి ముజీబ్ షరీఫ్, కార్వన్ నుంచి ఉస్మాన్ అల్‌హాజ్రీ పోటీ చేశారు. అయితే కార్వాన్, చార్మినార్, మలక్‌పేట్‌లో ఎంఐఎం డామినేషన్ ఉన్నందున.. అక్కడ గెలుపుపై ఎవరికీ ఆశలు లేవు. వీరిని ప్రజలు డమ్మీ అభ్యర్థులుగానే భావించారు. అక్కడ ఎంఐఎం గెలిచింది. మరోవైపు జుబ్లిహిల్స్‌లో కూడా ఎంఐఎం తన అభ్యర్థిని నిలబెట్టడంతో అక్కడ అజారుద్దీన్ ఓడిపోయారు. అక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. నాంపల్లి నుంచి ఫిరోజ్ ఖాన్ టఫ్‌ఫైట్ ఇచ్చినా ఎంఐఎం అభ్యర్థి మాజిద్ హుస్సేన్‌చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిని చవి చూశారు. మహమ్మద్ షబ్బీర్ అలీ నియోజకవర్గం చేంజ్ చేయడంతో ఆయన ఓడిపోయారనే చర్చ జరుగుతున్నది. ఆయన కామారెడ్డి నుంచి గతంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే ఈసారి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోటీ చేయడంతో టిపీసీసీ ఛీఫ్‌గా ఉన్న రేవంత్ రెడ్డి సైతం అక్కడి నుంచి బరిలోకి దిగారు. అక్కడ బీజేపీ విజయం సాధించింది. షబ్బీర్ అలీకి నిజామాబాద్ అర్బన్‌నుంచి పోటీ చేసే అవకాశం కల్పించగా, ఆయన ఓడిపోయారు. తెలంగాణలో సీఎంతో కలిపి మొత్తం 18 మంది మంత్రులుగా ఉండే అవకాశమున్నది. కేసీఆర్ కేబినెట్‌లో 17 మంది మంత్రులు ఉన్నారు. ఈటలను తొలగించిన తర్వాత మంత్రి పదవి ఖాళీగా ఉంచిన కేసీఆర్.. ఎన్నికలసమయంలో దాన్ని పట్నం మహేందర్‌తో భర్తీచేశారు. అయితే ప్రస్తుతం సీఎం రేవంత్‌తోపాటు 11మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. అంటే మరో ఆరుగురికి మంత్రి పదవి ఇచ్చేఅవకాశముంది. దీంతో రెండోదశ మంత్రి విస్తరణసమయంలో కనీసం ఒక ముస్లింకైనా మంత్రి పదవి కేటాయించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. దీంట్లో ముఖ్యంగా కామారెడ్డి నుంచి రేవంత్ రెడ్డిపోటీ చేయడంతో నియోజకవర్గం మారి ఓడిపోయిన షబ్బీర్ అలీకి అవకాశం కల్పిస్తేబాగుంటుంది. మహ్మద్ అజారుద్దీన్, ఫిరోజ్ ఖాన్‌లలో ఒకరికి అవకాశం ఇచ్చినా సరిపోతుంది. సీఎం రేవంత్ చేసినట్వీట్ 'తెలంగాణలో ప్రజా ప్రభుత్వ కొలువు దీరింది. బానిస సంకెళ్లు బద్దలయ్యాయి. ఇక తెలంగాణస్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటుంది. సామాజికన్యాయం, సమాన అభివృద్ధి తో తెలంగాణ ఉజ్వలంగా వెలుగొందుతుంది' నిజమవుతుంది. కానీ మంత్రివర్గంలో మైనార్టీలు లేకపోవడమంటే తెలంగాణలో సామాజిక న్యాయం పూర్తి కానట్లే. ●

# గిరిజన యూనివర్సిటీ కోసం ఎదురు చూపులు!

రేలా

కారడవుల్లో కకావికలమైన బతుకులతో కాలం వెళ్లదీస్తున్న ఆదివాసుల్లో చదువుల వెలుగు నింపడానికి కేంద్ర ప్రభుత్వం వారి విద్య కోసం 889.07 కోట్ల రూపాయలతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణానికి పూనుకుంది. ఆదివాసీల ఆరాధ్య దైవాల పేరు మీదుగా ఆ విశ్వవిద్యాలయానికి సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంగా పేరు పెడుతూ పార్లమెంట్‌లో బిల్లు పెట్టడం హర్షణీయం. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలను కేంద్రం పరిగణనలోకి తీసుకొని కొన్ని ప్రత్యేకమైన హామీలను కల్పించారు. అందులోభాగంగా రెండు రాష్ట్రాలకు సెక్షన్ 93 షెడ్యూల్ 13(3) ప్రకారం రెండు గిరిజన యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని కేంద్ర ప్రభుత్వం 2017లోనే ఆమోదం తెలిపింది. గిరిజనులు భాష, సంస్కృతి, ఆచా రాలు, కళలలో ప్రత్యేకశైలి కలవారు, అటవీ ఆధారిత ఉత్ప త్తులు, ఔషధాలను ఉపయోగించుకొనే ప్రావీణ్యం వారి సొంతం. కాబట్టి వారికి నాణ్యమైన విద్యను అందించి, వారి సేవలను సామాజిక పునర్నిర్మాణానికి అందించాలనే ఉద్దేశమంతో యూపిఏ ప్రభుత్వం 2008 మధ్యప్రదేశ్‌లోని అమర్ కంటక్ ప్రాంతంలో తొలి నేషనల్ ట్రైబల్ యూని వర్సిటీ నెలకొల్పింది. మన రాష్ట్రం అక్షరాస్యతలో దేశంలో చివరి నుంచి రెండోస్థానంలో ఉంది. కానీ గిరిజనుల అక్షరా స్యత రాష్ట్ర అక్షరాస్యతతో పోల్చితే సుమారు 17 శాతం తక్కువ. రాష్ట్రంలో వీరి జనాభా 10శాతంగా ఉంది. కళలు, సాహిత్యం, భాష ఆచార సంప్రదాయాలలో గిరిజనులది ప్రత్యేక శైలి. అలాగే నైపుణ్యాలు, సామర్థ్యాల విషయాల్లో అత్యంత ప్రతిభావంతులు. కానీ స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా ఉన్నత విద్యను అభ్యసించే సగటు జనాభాతో పోల్చి చూసినప్పుడు గిరిజనుల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉంది. రాష్ట్రం విడిపోయాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవతో అక్కడ గిరిజన యూనివర్సిటీని విజయనగరం జిల్లా కొత్తవలస మండలం రెల్లి ప్రాంతంలో 2019లో ఏర్పాటు చేశారు. అక్కడ తాత్కాలికంగా తరగ తులు ప్రారంభమైనవి. కానీ, తెలంగాణలో ఇంకా ప్రారం భానికి నోచుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ములుగు ప్రాంతంలో యూనివర్సిటీ కోసం 335.04 ఎకరాల భూమి కేటాయించింది. దీనిని కేంద్ర ప్రభుత్వం నియమించిన ఐదుగురు సభ్యుల కమిటీ కూడా పరిశీలించింది. 2019లో తాత్కాలిక



తరగతులు ప్రారంభించడానికి హెచ్‌సియుకి బాధ్యత అప్పగించినప్పటికీ కొంత అలసత్వం ఏర్పడింది. అలాగే ఈ గిరిజన యూనివర్సిటీలో 30 శాతం సీట్లు రాష్ట్ర కోటాగా కేటాయించాలని గత ప్రభుత్వంలో రాష్ట్ర గిరిజన శాఖా మంత్రి కోరారు. కానీ తెలంగాణ గిరిజన అభ్యర్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా 50శాతం సీట్లు గిరిజనులకే కేటాయించాలి. అలాగే ఉద్యోగాలు 50శాతం వారికే కల్పించాలి. నేడు ఆదివాసీలు విద్య, ఉపాధి రంగాల్లో చాలా వెనుకబడిపోయారు. ఉన్నత చదువులు చదవలేక ఈ నాగరికత సమాజంలో ఇతరులతో పోటీపడలేకపోతున్నారు. పశుపోషణ, అటవీ ఉత్పత్తుల సేకరణ, వ్యవసాయం చేసుకుంటూ ఏజెన్సీకి పరిమితం అయ్యారు. ఐదవ షెడ్యూల్‌కు చెందిన ఆదివాసీ భూభాగంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ఆదివాసీలకు సరైన ఉన్నత విద్యావకాశాలు అందక చాలా మంది నేడు నిరాశ్రయులుగా మిగులుతున్నారు. విద్య, ఉపాధి అవకాశాలు ఆదివాసీల దరికి చేరక పట్టణ ప్రాంతాల్లోకి వెళ్లే అవసరాలు సన్నగిల్లు తున్నాయి. ఆదివాసీలకు ప్రత్యేకంగా ఉన్నత విద్యను అందించే ఆదివాసీ యూనివర్సిటీ త్వరగా ఏర్పాటు చేస్తే ఆదివాసీ సమాజం విద్య, ఉపాధి రంగాల్లో ముందడుగు వేస్తుంది. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, అస్థిత్వం మనుగడ అంతమవుతున్న నేపథ్యంలో ఆదివాసీ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తేనే ఆదిమ జాతి సంరక్షణ సాధ్యం అవుతుందని రాజకీయ విశ్లేషకులు, మేధావులు సూచిస్తున్నారు. ఈ యూనివర్సిటీ ద్వారా ఆదివాసీ సమాజాన్ని మేల్కొల్పే అవకాశం ఉంది. కాబట్టినేడు ఆదివాసీల స్థితిగతులను సంపూర్ణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ఆదివాసీ యూనివర్సిటీ వల్ల భవిష్యత్ తరాలను ఉన్నత విద్యావంతులుగా చూపించాలంటే యూనివర్సిటీ ఏర్పాటు అనివార్యం. ఇప్పటికే ఆదివాసీలది 75యేళ్ల వెనుకబాటు. ప్రతి రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ఎన్నికల సమయంలో ఏజెన్సీలోని ఆదివాసీల హక్కుల గురించి మాట్లాడుతున్నారే గానీ చేసేదేమీ లేదు. నేడు ఆదివాసీలు విద్యారంగంలో పోస్టు గ్రాడుయ్యేషన్, మెడిసిన్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్, వంటి వృత్తి విద్య, ఉన్నత చదువులు పొందాలంటే వారికి ప్రైవేట్ కళాశాలలే దిక్కు. వేలు, లక్షలు పెట్టి చదవాలంటే ఆర్థిక స్తోమత ఆదివాసీలకు లేదు. మైదాన ప్రజలతో చాలా మంది ఆదివాసీలు పోటీ పడలేక చదువును మధ్యలోనే మానేస్తున్నారు. ఆదివాసీ గ్రామాల్లో సరైన పాఠశాలలు, కళాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నింటికి పరిష్కార మార్గంగా ఏజెన్సీలో విద్యా రంగాన్ని అభివృద్ధి చేయాలంటే ప్రత్యేక గిరిజన

# ప్రజావాక్కు



### నిరాటంకంగా కొనసాగించాలి

**విద్యావ్యవస్థలో** విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారంఅందించే పథకాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. తెలంగాణ రాష్ట్రంలో 28,807 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో22,05,081మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పథకం వల్ల సర్కారు బడుల్లో చదువుతున్న వారందరికీ లబ్ధి చేకూరుతుంది. గ్రామాల్లో ఉంటున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసి పెట్టే తీరికఉండదు. కావున పాఠశాలల్లో పొద్దున్నే అల్పాహారం పెట్టడం వల్ల మధ్యాహ్నం భోజనం పెట్టడం వల్ల విద్యార్థులు ఆకలి బాధ లేకుండా ఉంటారు. కనుక ఈ పథకాన్ని ఇలాగే కొనసాగించాలి.

-సి.చంద్రశేఖర్‌రావు, నల్గొండజిల్లా

### అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**ఇప్పటివరకు** అగ్నిమాపక కేంద్రాల కొరత అధికంగా వేధిస్తున్నది. ప్రస్తుతం చాలా వరకు ఈ అగ్నిమాపక కేంద్రాలు రెవెన్యూ డివిజన్ కేంద్రాలకే పరిమితమైనవి. అవి పల్లెలకు చాలా దూరంలో ఉండటం వల్ల అగ్నిప్రమాదాలు సంభవిస్తే అగ్నిప్రమాదాలను అదుపు చేయలేకపోతున్నారు. ఈ అగ్నిమాపక కేంద్రాలను పాత మండల కేంద్రాలలో అయినా ఏర్పాటు చేస్తే కొంతవరకు అగ్ని ప్రమాదాలను నివారించవచ్చును. కావున ప్రభుత్వయంత్రాంగం ప్రజాసంక్షేమం కొరకు ఎన్నోనిధులు ఖర్చుచేస్తుంది. ఈఅగ్నిప్రమాదాల నివారణకు, అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటుకు నిధులు విడుదల చేసి అవి నిర్మితం కావడానికి చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### శబ్దకాలుష్యాన్ని నివారించాలి

**మనిషి** జీవన విధానానికి ఆటంకం, ప్రమాదం, ప్రాణాంతకం కలిగిస్తున్న వాటిలో శబ్దకాలుష్యం చాలా తీవ్రమైనది. తట్టుకోలేనంత శబ్దధ్వని మనిషికి, పక్షులకు, జంతువులకు ప్రాణాంతకమైంది. ఒకవైపు ప్రకృతి సృష్టించే ఉరుములు, పిడుగుల శబ్దాలతోపాటు అనేక దేశాలు ప్రయోగిస్తున్న అణుబాంబుల శబ్దాలు వాహనాల సైలెన్సర్లరొద, చాలా ప్రదేశాల్లో ఎయిర్ హారన్ కొట్టకూడదనే నిబంధన ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

### రిజర్వేషన్లు మారుతాయా?

**తెలంగాణ** రాష్ట్రంలోని 12,769గ్రామ పంచాయతీలకు 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రస్తుత కొనసాగుతున్న పాలకవర్గం పదవీ కాలం 2024 జనవరి 31న ముగియనున్నది. 2024 ఫిబ్రవరి నుండి నూతన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నిక కావలసి ఉంది. 2018 పాలకవర్గం రిజర్వేషన్ ఐదు సంవత్సరాలకు ఒక కాల పరిమితి. మరొక ఐదుసంవత్సరాల కాలపరిమితికి రెండు పర్యాయాలు సర్పంచులు, వార్డు సభ్యులు 10 సంవత్సరాల కాలానికిఒకే రిజర్వేషన్ కొనసాగుతుందని చట్టం చేయడం జరిగింది. ఈ విధానం రూపొందించిన బిఆర్ఎస్ ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రెకెస్ పార్టీ అధికారంలో కొనసాగుతున్నా ప్రభుత్వం గత ప్రభుత్వం రూపొందించిన 10 సంవత్సరాల కాల పరిమితి, రెండు పర్యాయాల రిజర్వేషన్ మారుస్తుందా? లేదా అనేది రాజకీయ పార్టీల సమాలోచన.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ఎన్నికల గుర్తు మార్చడం మంచిది

**పంతొమ్మిది** వందలఎనభై, తొంభైల్లో హీరోహోండా, యమహా, సుజికీ వంటి మోటారు బైకులు ఉండేవి. జనాలు వాటి మీదే తిరుగుతుండేవారు. అయితే ఇప్పుడు మార్కెట్‌లోకి సరికొత్త మోడళ్లు ఎన్నో వచ్చాయి. పాతవన్నీ మూలన పడిపోయాయి. మోటారు బైకుల్లో కార్లలోను కొత్త రకాలు వచ్చాయి. ఈ కారణంతో పాత మోటారు సైకిళ్లలానే అంబాసిడర్ కార్లు కూడా మూలన పడ్డాయి. చుద్దామనుకున్నా ఇప్పుడు ఎక్కడా అంబాసిడర్ కారు కనిపించడం లేదు. పాతకాలం నాటి అంబాసిడర్ కారు ఎన్నికల గుర్తుగా ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీ ఇటీవల జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ఓడిపోయింది.

-మిథునం, హైదరాబాద్

### ప్రాధాన్యత కల్పించాలి

గతదశాబ్ద కాలానికిపైగా భారతదేశంలో మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్‌లను కల్పించాలని ప్రయత్నాలు చేస్తూ చేసిన పోరాటానికి ఫలితం లభించింది. కానీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినా దానిని అమలు చేయకపోవడం చాలా బాధాకరం. రిజర్వేషన్ అమలులో జాప్యం వహించడం మంచిది కాదు. ఈ బిల్లును వెంటనే అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆలోచన చేయాలి.

-కె.నాగమణి, కొండాపూర్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ముగ్గురు సిఎంల ఎంపికకు కేంద్ర పరిశీలకులు!



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** బిజెపి గెలిచిన మూడు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థులను ఎంపికచేసేందుకు బిజెపి హైకమాండ్ తొమ్మిది మంది పరిశీలకులను నియమించింది. వారిలో ముగ్గురు కేంద్ర మంత్రులు కూడా ఉన్నారు. వీరంతా కలిసి మూడురాష్ట్రాల్లో పర్యటించి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా నియమించింది. శుక్రవారం ఇందుకు సంబంధించి పార్టీ ప్రకటన విడుదల చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, జాతీయ కార్యదర్శి వినోద్ తావ్‌డే, రాజ్యసభ ఎంపి సరోజ్ పాండేలు రాజస్థాన్‌కు నియమితులయ్యారు. హర్యానా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్, పార్టీ నాయకత్వంలోని ఇద్దరు సభ్యులు నియమితులయ్యారు. ఒబిసి అధ్యక్షుడు కె.లక్ష్మణ్, కార్యదర్శి ఆశా లక్రాలను మధ్యప్రదేశ్‌కు పంపించారు. ఇక వ్యవసాయ గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా, షిప్పింగ్ మంత్రి శరబానంద సోనోవాల్, జాతీయ ప్రధాన కార్యదర్శి దుష్యంత్‌కుమార్ గౌతమ్‌లు ఛత్తీస్‌ఘర్‌కు వెళతారు. పరిశీలకులు కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలతో కలిసి చర్చలు జరుపుతారు. ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై వారి అభిప్రాయాలను తీసుకుంటారు. ఆతర్వాత వాటన్నింటినీ పార్టీ జాతీయ నాయకులకు పంపిస్తారు. శుక్రవారం ప్రధాని నరేంద్రమోడీ నివాసంలో ప్రత్యేక సమావేశం జరిగిన తర్వాత పరిశీలకుల నియామకాలు జరిగాయి. కేంద్రహోంమంత్రి అమిత్‌షా, పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా, మొత్తం 12 మంది ఎమ్మెల్యేలుగా గెలిచిన ప్రస్తుత ఎంపిలు కూడా ఈ సందర్భంగా ప్రధాని నివాసంలో ఉన్నారు. ఎమ్మెల్యేలుగా గెలిచిన ఎంపిల్లో దియాకుమారి, బాబా బాలక్‌నాథ్ రాజస్థాన్‌నుంచి ఎన్నికయితే మధ్యప్రదేశ్‌లో ఇద్దరు మాజీ కేంద్ర మంత్రులు నరేంద్రసింగ్ తోమర్, ప్రహ్లాద్‌పటేల్‌లు కూడా ఉన్నారు. వారు కూడా వారి పార్లమెంటరీ కేబినెట్ బెర్తులను ఖాళీచేసారు. ఈరెండు రాష్ట్రాల్లో కూడా బిజెపికి సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్నవారే ఉన్నారు. ఒకరు శివరాజ్‌సింగ్ చౌహాన్ కాగా మరొకరు వసుంధరరాజే సింధియాలు ఇపుడు గట్టిపోటీ ఇస్తున్నారు. ఈమూడు రాష్ట్రాల్లోను యువతేజాలను ఎంపికచేసే దిశగా బిజెపి హైకమాండ్ నడుస్తోంది. పరిశీలకుల పర్యటన అనంతరం ఆదివారం నాటికి ముఖ్యమంత్రి అభ్యర్థులపేర్లు కొలిక్కి వస్తాయని చెపుతున్నారు.

# ఆర్మీనియా, అజర్‌బైజాన్‌మధ్య శాంతి ఒప్పందం



**నాగార్నోకారబాక్(ఆర్మేనియా):డిసెంబరు 8:** ఐరోపా ఖండంలోని రెండు చిన్నదేశాలు, సుదీర్ఘకాలంగా దాడులకు తెగబడుతున్న ఆర్మేనియా, అజర్‌బైజాన్ దేశాలు రెండూ కూడా పరస్పర శాంతి ఒప్పందానికి చొరవచూపిస్తున్నాయి. అంతేకాకుండా ఈరెండు దేశాలు ఖైదీలను మార్పిడిచేసుకునేందుకు కూడా అంగీకరించాయి. ఇందులోభాగంగా అజర్‌బైజాన్ 32 మంది యుద్ధఖైదీలను ఆర్మేనియాకు అందిస్తుంది. ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమత్వాలకు భంగం కలుగకుండా ఈ శాంతి ఒప్పందానికి ఈరెండుదేశాలు ముందుకు వస్తున్నాయని అజర్‌బైజాన్ అధ్యక్షుడు, ఆర్మేనియా ప్రధానమంత్రులు వెల్లడించారు. అమెరికా విదేశాంగ ప్రతినిధి మాథ్యూ మిల్లర్‌మాట్లాడుతూ ఖైదీల మార్పిడి అంశం రెండుదేశాల్లో పరస్పర ఖైదీల మార్పిడి అంశం మంచి పరిణామమని, శాంతి ఒప్పందం జరుగుతుందన్న విశ్వాసాన్ని మరింత పెంపొందిస్తుందని అన్నారు. అజ.ర్‌బైజాన్ అదనయక్షుడు అలియేవ్, ఆర్మేనియా ప్రధాని పాషిన్యాన్‌లు సంయుక్తంగా కృషిచేస్తే సత్వర శాంతి ఒప్పందం జరుగుతుందని రెండుదేశాల ప్రజలకు ఎంతో మేలు జరిగినట్లవుతుందని అమెరికా ప్రతినిధి మిల్లర్ అన్నారు. రెండుదేశాలమధ్య శాంతి ఒప్పందంలో జరిగే కృషికి అమెరికా మద్దతుగా నిలుస్తుందని మిల్లర్ అన్నారు. రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలు కొనసాగించడం మంచి అంశమని ఐరోపా ఖండంలోని బ్రస్సెల్స్‌లో చర్చలుజరగాలని ఈయూ అధ్యక్షుడు ఛార్లెస్ మిచేల్ అన్నారు. కాకసస్ పర్వతశ్రేణుల్లో ఉన్న నాగార్నో కారబాక్ పైనే సుదీర్ఘకాలంగా రెండుదేశాలమధ్య వివాదం నడుస్తోంది. గత సెప్టెంబరులో అజర్‌బైజాన్ ఈ ప్రాంతంపై పట్టుసాధించింది. 24 గంటల మెరుపుదాడులతో ఈ ప్రాంతం స్వాధీనంచేసుకుంది. నాగార్నో కారబాక్ అంతర్జాతీయంగా అజర్‌బైజాన్ ప్రాంతంగా గుర్తింపుపొందింది. అయితే కొన్ని దశాబ్దాలనుంచి ఆర్మేనియా వేర్పాటువాదుల అధీనంలో ఉంది. ఆర్మేనియా అజర్‌బైజాన్ ఇప్పటికే రెండుసార్లు యుద్ధాలుచేసాయి.

# విదేశాల్లో 403 మంది భారత్ విద్యార్థులు మృతి

## కెనడాలోనే అత్యధికం

**ఒట్టావో, డిసెంబర్ 8:** హత్యలు, ఆత్మహత్యలు, ప్రమాదాలు, అనారోగ్యం ఇలా పలు కారణాలతో గత కొన్నేళ్లుగా విదేశాల్లో చదువుకునేందుకు వెళ్లిన అనేక మంది భారతీయ విద్యార్థులు అక్కడే ప్రాణాలు కోల్పోయారు. 2018 నుంచి ఇప్పటి వరకు 400 మందికిపైనే విద్యార్థులు విదేశాల్లో మృతి చెందినట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఇందులో అత్యధిక మరణాలు కెనడాలోనే చోటు చేసుకున్నట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి వి.మురళీధరన్ రాజ్యసభకు సమర్పించిన లిఃత పూర్వక సమాధానంలో వెల్లడించారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత ఐదేళ్లలో మొత్తంగా 34 దేశాల్లో 403 మంది భారతీయ విద్యార్థులు మరణించారు. అత్యధికంగా కెనడాలో 91 మంది మృతి చెందారు. ఆ తర్వాత యూకేలో 48, రష్యాలో 40, అమెరికాలో 36, ఆస్ట్రేలియాలో 35, ఉక్రెయిన్‌లో 21, జర్మనీలో 20, సైప్రస్‌లో 14, ఇటలీ, ఫిలిప్పీన్స్‌లో 10 మంది చొప్పున విద్యా ర్థులు ప్రాణాలు కోల్పోయారు.

అయితే అత్యధికంగా కెనడాలోనే భారతీయ విద్యార్థులు మరణించడంపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి అరీం దమ్ బాగ్చిని ప్రశ్నించగా, ఆ దేశానికి వెళ్లే విద్యా ర్థుల సంఖ్య కూడా పెరిగిందని చెప్పడం విశేషం. ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే సమస్య అవునో కాదో ఇప్పుడే చెప్పలేం. ఇందులో కొన్ని వ్యక్తిగత కారణాలతో చోటుచేసుకున్న మరణాలున్నాయి. కుట్రలు, ఇతర కారణాలతో చోటు చేసుకున్న మరణాలపై ఇప్పటికే మా కాన్సులేట్ అధికారులు ఆయా కుటుంబాలను సంప్రదించాయి. అలాంటి కేసులను మేం స్థానిక అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లాం'అని బాగ్చి వెల్లడించారు. ఇటీవల కెనడాలో కొందరు భారతీయ విద్యార్థులపై దాడులు జరిగిన విషయం విదితమే. మరోవైపు భారత్–కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కూడా కొనసాగుతున్నాయి. కెనడాలో భారత వ్యతిరేక కార్యకలాపాలు, రాజకీయ అండతో జరుగుతున్న విద్వేషపూరిత నేరాలు పెరుగు తున్నాయని, అందువల్ల అక్కడి భారతీ యులంతా అప్రమత్తంగా ఉండాలని ఆ మధ్య కేంద్రం అడ్వైజరీ కూడా జారీచేసింది.

# కెనడా కీలక నిర్ణయం.. స్టూడెంట్ వీసా డిపాజిట్ రెట్టింపు



**ఒట్టావా,డిసెంబర్ 8:** కెనడా స్టూడెంట్ పర్మిట్ డిపాజిట్‌ను ప్రస్తుతమున్న 10వేల డాలర్లకు పెంచుతున్నట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ఉన్నత విద్యకోసం కెనడా వెళ్లే అంతర్జాతీయ విద్యార్థులపై అక్కడి ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తోంది. స్టడీ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకొనే విద్యార్థుల ఆర్థిక సంసిద్ధతను పెంచేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈక్రమంలో స్టూడెంట్ డిపాజిట్‌ను భారీగా పెంచింది. దీనిని ప్రస్తుతం ఉన్న10,000 డాలర్లనుంచి 20,635 డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. జనవరి1 2024 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. కెనడాలో జీవన వ్యయం విషయంలో అంతర్జాతీయ విద్యార్థులు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అందుకే జీవన వ్యయ పరిమితిని సవరిస్తున్నాం. తద్వారా ఇక్కడి పరిస్థితులను వారు అర్థం చేసుకోగలరు. విద్యార్థుల అవసరాలకు తగిన వసతి కల్పనకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నాం. ఆర్థిక బలహీనత దోపిడీ నుంచి అంతర్జాతీయ విద్యార్థులను తాజా నిర్ణయాలు రక్షిస్తాయి అని కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ పేర్కొన్నారు. తాజా నిర్ణయం కేవలం పెరుగుతోన్న జీవన వ్యయానికి సంబంధించే కాకుండా తగిన వసతిని పొందడంలోనూ అంతర్జాతీయ విద్యార్థులకు దోహదపడుతుందన్నారు. వీటితోపాటు అంతర్జాతీయ విద్యార్థులు క్యాంపస్ బయట పని పరిమితిపై ఇచ్చిన మినహాయింపును వచ్చే ఏడాది ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే కెనడాలో ఉన్న వారితోపాటు డిసెంబర్ 7 నాటికి దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుందన్నారు. కెనడాలో ఉన్నత చదువుల కోసం దరఖాస్తు చేసుకునే వారికి అవసరమైన జీవన వ్యయం డిపాజిట్‌ను అక్కడి ప్రభుత్వం కొన్నేళ్లుగా మార్చలేదు. స్టూడెంట్ క్యాడ్ కింద నివాస, వసతి కోసం ఒక్కో దరఖాస్తు దారుడు 10వేల డాలర్లు డిపాజిట్ చేయాలి. కాలక్రమేణా జీవన వ్యయం పెరగడంతో విద్యార్థులు ఇక్కడకు చేరుకున్న తర్వాత అవి సరిపోవడం లేదని కెనడా ప్రభుత్వం భావిస్తోంది. ఈనేపథ్యంలో వీటి కోసం 20,635 డాలర్లు ఉన్నట్లు దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఈ మార్పు వర్తిస్తుందని కెనడా ఇమ్మిగ్రేషన్ విభాగం ఓ ప్రకటనలో తెలిపింది. ఇంటర్నేషనల్ స్టూడెంట్ ప్రోగ్రాంలో సంస్కరణలు చేపట్టనున్నట్లు ఈ ఏడాది అక్టోబర్ 27న వెల్ల డించిన కెనడా ప్రభుత్వం.పలు నిర్ణయాలను వెల్లడిస్తోంది.

# మరో రెండుసార్లు అధ్యక్షపదవిలో పుతిన్

## రాజ్యాంగ సవరణలతో మరింత పట్టుసాధించిన క్రెమ్లిన్‌నేత

**మాస్కోడిసెంబరు 8:** రాజ్యాంగ సవరణలు తీసుకురావడంద్వారా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ తనకు 80ఏళ్లు దాటేంతవరకూ అధ్యక్షపదవిలో కొనసాగే వెసులుబాటు దక్కించుకున్నారు. రెండుపర్యాయాలు రష్యా రాజ్యాంగానికి సవరణలు తెచ్చి ఆరేళ్లు చెప్పున రెండుసార్లు పోటీచేసిన తర్వాత కూడా మరో రెండుపర్యాయాలు తగ్గకుండా అధ్యక్షపదవిలో కొనసాగవచ్చన్న సవరణలకు రష్యా సభలు ఆమోదం తెలిపాయి. బలవంతంగాను, అణిచివేత ధోరణిలోనో మొత్తం విపక్ష వాణి లేకుండా చేసుకున్న పుతిన్ వచ్చే మార్చి 17నజరిగే ఎన్నికల్లో తనకు ప్రతిపక్షం నామమాత్రమేనన్న ధీమాతో ఉన్నారు. నిన్నమొన్నటివరకూ ఉక్రెయిన్ యుద్ధంలో పోరాడిన కిరాయి సైన్యం వాగ్నార్ అధిపతి, పుతిన్ విధేయుడు యెవగిని ప్రిగోజిన్ తిరుగుబాటుచేసిన సంగతి తెలిసిందే. ఈ తర్వాత ప్రిగోజిన్ ప్రయాణిస్తున్న విమానం కుప్పకూలడంతో చనిపోయిన సంగతి కూడా తెలిసిందే. ఇదికూడా పుతిన్ యుద్ధకుట్రలో భాగమేనని అప్పట్లో అమెరికా తీవ్రస్థాయి ఆరోపణలుచేసింది. ఇక ప్రిగోజిన్ మరణంతో పుతిన్‌కు ఎదురులేకుండాపోయింది. సుమారు 25ఏళ్లపాటు తనపదవిలో ఎలాంటి ఢోకాలేకుండా కొనసాగుతాడని అంచనా. ఉక్రెయిన్‌పై యుద్ధం, రష్యాలో నిరసనలు అన్నింటినీ కూడా ఉక్కుపాదంతో అణిచివేసారు. ప్రతిపక్ష వాణిని వినిపించిన అలెక్సి నవాల్నీని కూడా జైలుకు పంపించారు. తద్వారా ఎలాంటి విపక్షం తనకు ఎదురుకాకుండా తీసుకోగలిగిన పుతిన్ వచ్చే ఎన్నికల్లో కూడా తానే గెలుస్తానన్న ధీమాతో ఉన్నారు. 80శాతం రష్యా జనాభా పుతిన్ పనితీరుపట్ల సంతృప్తిగా ఉన్నారు. లెవాడా సెంటర్ నిర్వహించిన సర్వేలో ఇదే స్పష్టం అయింది. వచ్చే ఎన్నికల్లోకూడా పుతిన్‌కు నామమాత్రపు విపక్షమే ఉంటుందన్నది నేటి సర్వేలను బట్టి తెలుస్తోంది. ప్రస్తుతం 71 ఏళ్ల పుతిన్ ఈ ఎన్నికల్లో గెలిస్తే తనకు 80వ సంవత్సరం దాటేంతవరకూ కూడా పదవిలో కొనసాగే వీలుంటుందని అంచనా. రష్యాలో జోసెఫ్ స్టాలిన్ తర్వాత సుదీర్ఘకాలం అధ్యక్షుడుగా పనిచేసిన వారిలో రెండో అధ్యక్షుడుగా పుతిన్ నిలిచారు.

# 24 గంటల్లో తొమ్మిది మంది శిశువులు మృతి

## దర్యాప్తునకు ఆదేశించిన బెంగాల్ ప్రభుత్వం

**కోల్‌కత్తా, డిసెంబరు 8:** బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌వైద్య కళాశాలలో గడచిన 24 గంటల్లోనే తొమ్మిది మంది శిశువులు మృతిచెందడం కలకలం సృష్టించింది. వారితోపాటు మరో రెండేళ్ల చిన్నారి కూడా ప్రాణాలు విడిచింది. ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి దర్యాప్తు కమిటీని ఏర్పాటుచేసింది. ప్రాథమిక నివేదిక ప్రకారం ఈచిన్నారులంతా పోషకాహారలోపం, అతి తక్కువ బరువుతో ఉన్నారని, ఒకరు తీవ్రమైన హృద్రోగ సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిసింది. మృతిచెందిన శిశువుల్లో ముగ్గురు ముర్షిదాబాద్ వైద్యకళాశాలలో జన్మించారని, మిగిలిన శిశువుల్ని చుట్టుపక్కలప్రాంతాలనుంచి ఇక్కడకు తీసుకువచ్చారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. అప్పుడు వారికి ఆరోగ్యం క్షీణించిందని, మెరుగైన చికిత్స నిమితం ఇక్కడకు తరలించారని పేర్కొన్నాయి. అలాంటి కేసుల్లో చికిత్సకోసం కొంచెం సమయం కావాలని కానీ అప్పటికే సమయం మించిపోయిందని చెప్పారు. జాంగిపూర్ సబ్‌డివిజనల్ ఆసుపత్రిలో కొద్దిరోజులుగా పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని దాంతో చిన్నారులను ముర్షిదాబాద్‌కు రిఫర్‌చేసారని అధికారులు తెలిపారు.

# విచారణకు ముందు ఎక్కువ రోజులు జైలులో ఉంచొద్దు

## మద్యం కేసులో సుప్రీం కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** విచారణకు ముందు నిందితులను ఎక్కువ రోజులు జైలులో ఉంచడం సరైన చర్య కాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న పెర్నాడ్ రికార్డ్ ఇండియా ప్రతినిధి బినోయ్ బాబు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం, ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థల వ్యవహారశైలిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది.' విచారణకు ముందు నిందితులుగా ఉన్న వ్యక్తులను ఎక్కువ కాలం జైలులో ఉంచడం సరైంది కాదు. నిందితులపై ఇడి, సిబిఐ చేసిన ఆరోపణల మధ్య వ్యత్యాసం ఉంది. ఈ విచారణ ఎలా సాగుతుందో తెలియడం లేదు' అని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన బినోయ్ బాబు గత 13 నెలలుగా జైలులో ఉన్నారు. ఇదే విషయాన్ని బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆయన తరపు న్యాయవాది హరీషన సాల్వే సుప్రీం ధర్మాసనానికి తెలియచేశారు. ఈ సందర్భంగా బినోయ్ బాబు బెయిల్ పిటిషన్‌లో లేవనెత్తిన అంశాల ఆధారంగా ఆయనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# మాజీ సీఎంపై పునర్విచారణకు సుప్రీం నో!

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** హైవేటెండర్ కుంభకోణంపై పునర్విచారణకు అనుమతించాలని కోరుతూ తమిళనాడు రాష్ట్ర విజిలెన్స్ శాఖ దాఖలుచేసిన అప్పీలును సుప్రీంకోర్టు కొట్టివేసింది.



తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిసామిపై హైవే టెండర్ కుంభకోణం జరిగిందని గతంలో విచారణ కొనసాగింది. తాజాగా పునర్విచారణ దర్యాప్తునకు అనుమ తించాలని వేసిన అప్పీల్‌ను శునరకవారం ఇద్దరుసభ్యుల సుప్రీం బెంచ్ కొట్టివేసింది. జస్టిస్ బేలా ఎం త్రివేది, సతీష్‌చంద్రశర్మలతోకూడిన బెంచ్ డివిఎసి దాఖలుచేసిన పిటిషన్‌ను విచారణచేసింది. మద్రాసు హైకోర్టు 2018లోదాఖలయిన ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. డిఎంకెసభ్యుడు ఆర్‌ఎస్‌భారతి దాఖలుచేసిన ఈ పిటిషన్‌లో పళనిసామిపై దర్యాప్తులు జరిపించాలని కోరారు. మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను సమర్థించిన సర్వోన్నత న్యాయస్థానం ఈ ఉత్తర్వుల్లోజోక్యంచేసుకోలేమని, ఈ ఉత్తర్వులు ఖచ్చితత్వం, స్పష్టంగా ఉన్నాయని స్పష్టం చేసింది. రాష్ట్ర హైవే ప్రాజెక్టుల్లో అనేక అవకతవకలు అవినీతిజరిగిందని, ఈ టెండర్ల కేటాయింపులో లుకలుకలు బయటపడ్డాయని పిటిషనర్ ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వానికి నాలుగువేల కోట్ల భారం పడిందని అన్నారు. సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే డివిఎసి తరపున వాదనలు వినిపించారు. ప్రభుత్వం మార్పువల్ల మరోసారి విచారణచేయాల్సి ఉందని, చట్టాలు మరోసారి దర్యాప్తునకు న్యాయసూత్రాలు అంగీకరించవా అని వాదించారు. తీవ్రస్థాయిలో కుంబకోణం జరిగిందనినాలుగువేల కోట్లు ప్రభుత్వానికి నష్టం వచ్చిందని అందువల్లనే విచారణ కోరుతున్నట్లు దవే వాదించారు. హైకోర్టు మరోసారి తాజా విచారణకు అంగీకరించడంలేదని, అందువల్లనే సుప్రీంను ఆశ్రయించామని స్పష్టం చేసారు. అయితే సుప్రీంకోర్టు బెంచ్‌మాత్రం దవే చేసిన వాదనలను పరిగణనలోనికి తీసుకోలేదు. ఈ తీర్పులో జోక్యం చేసుకోలేమని డివిఎసి అభ్య ర్థనను తోసిపుచ్చింది.

# కన్నడ సీనియర్ నటి లీలావతి ఇకలేరు

**బెంగుళూరు,వార్తప్రతినిధి, డిసెంబరు 9:** కన్నడ సీని యర్ నటి అలనాటి అందాల నటి లీలావతి ఇకలేరు. బెం గళూరు శివారులోని సోలదేవనహళ్లి ప్రైవేట్ ఆసు పత్రిలో శుక్రవారం



సాయంత్రం తుదిశ్వాస విడిచారు. వయోసహజ రుగ్మతలకు గురైన ఆమె తన తనయుడు వినోద్‌రాజ్‌తో కలిసి సోలదేవనహళ్లి సమీ పంలోని మైలనహళ్లి ఫారం హౌస్‌లో నివసిస్తున్నారు. ఆమెకు 87 సంవత్స రాలు.కన్నడ సూపర్ స్టార్ రాజ్‌కుమార్‌తో కలిసి 39 సిన్మాల్లో హీరోయిన్‌గా నటించారు. కన్నడ, తమిళం, మళయాళం భాషల్లో 600 సిన్మాల్లో నటించారు. 1960,70 దశకాల్లో కన్నడ భాషలో తీసిన అలనాటి హిట్ సిన్మాల్లో కథానాయికగా నటించారు. దక్షిణకన్నడ జిల్ల బెళ్తంగడి తాలూకాలో 1938లో జన్మించిన లీలావతి చిన్నతనంలోనే తల్లి తండ్రులను కోల్పోయి బంధువుల చెంతలో పెరిగారు. కన్నడ జానపద సిన్మాలు వీరకేసరి, రత్న మంజరి,భక్తకుంబార మొదలైన హిట్ సిన్మాల్లో నటించి కన్నడిగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు.కన్నడ రాజ్యోత్సవ అవార్డుతో పాటు పలు అవార్డులను ఈమెకు లభించాయి. లీలావతి మృతిపట్ల మాజీ సిఎం బియస్ యడియూరప్ప, ముఖ్యమంత్రి సిద్దరామయ్య పలువురు చిత్రరంగ నిర్మాతలు దర్శకులు సంతాపం వెలిబుచ్చారు. లీలావతి అంత్యక్రియను ప్రభుత్వ లాంఛనాలతో జరపాలని సిఎం సిద్దరామయ్య ఆదేశించారు.

# దేశంలో 1.6 లక్షల ప్రాణాలు హరించిన రోడ్డుప్రమాదాలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** దేశవ్యాప్తంగా గత ఏడాది మొత్తం 1.6 లక్షల రోడ్డుప్రమాదాలమరణాలు సం భవించినట్లు కేంద్రం ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్ లోనే ఎక్కువ మంది రోడ్డుప్రమాదాల్లో చనిపోయినట్లు స్పష్టంచేసింది. కేంద్ర రవాణా హైవే మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ గత ఏడాది ప్రమాదాలకారణంగా 1,68,491 మంది చనిపోయినట్లు వెల్లడించింది. 2021లో 1,53, 972 కాగా కొవిడ్ సమయంలో అంటే 2020లో 1,38,383 రోడ్డుప్రమాద మరణాలు జరిగినట్లు తేలింది. అలాగే 2022లో 4,61,312 రోడ్డుప్రమాదాలు జరిగాయి. అంతకుముందు ఏడాది 4,12,432 ప్రమాదాలు జకరిగితే 2020లో 3,72,181 రోడ్డుప్రమాదాలు జరిగాయని కేంద్ర మంత్రి ప్రకటించారు.

ఉత్తరప్రదేశ్‌లో ఎక్కువ రోడునడప్రమాదాల్లో మృతిచెందిన వారు ఎక్కువ ఉన్నాయి. 22,595 ప్రాణాలు హరించిన రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఆ తర్వాత తమిళనాడులో 17,884, మహారాష్ట్రలో 15,224, మధ్యప్రదేశ్‌లో 13,427, కర్ణాటకలో 11,7092 ప్రాణాలు హరించిన రోడ్డుప్రమాదాలుజరిగాయి. ఎక్కువశాతం ప్రయాణాల్లో మొబైల్ ఫోన్లు వాడటం, మద్యంసేవించి నడపడం, రాంగ్ రూట్‌లో నడపడం, లేన్లవారీగా నడపకపోవడం, రెడ్‌లైట్ జంపింగ్, భద్రతా సూచీలు వాడకపోవడం, హెల్మెట్లు, సీట్‌బెల్ట్‌లు, వాహణ కండిషన్, వాతావరణ పరిస్థితి, రోడ్డుపరిస్థితి వంటి వాటి వల్లనే జరుగుతున్నట్లు తేలింది. మోటారు వాహ న చట్టం కింద అనేక భద్రతా ప్రమాణాలను విడుదలచేసామని కేంద్ర మంత్రి ప్రకటించారు. జరి మానాలు పెంచామని, మితిమీరిన వేగంతో నడిపితే లైసెన్సు ను రద్దుచేయడం, ప్రమాదకర డ్రైవింగ్, తాగి నడపడం, భద్రతలేని వాహనాలు, హెల్మెట్లు వాడకపోవడం వంటివాటిని శిక్షార్హమైన వాటిగా అమలుచేయాల్సి ఉందన్నారు. లోపా లున్న వాహనాలను రీకాల్‌చేయడం, నాలు గేళ్లకు పైబడిన వారికి రక్షణకవచాలు విధిగా ధరించేట్టు చూసేవిధంగా ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ వ్యవస్థను అమలుచేస్తున్నట్లు గడ్కరీ తెలిపారు.

# నేను రాజ్యాంగ సేవకుడిని :సిజెఐ జస్టిస్ చంద్రచూడ్



**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** ఓ న్యాయమూర్తిగా చట్టం, రాజ్యాంగానికి తానో సేవకుడినని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. నిర్దేశించి స్థాయిని అనుసరించాల్సి ఉంటుందని చెప్పారు. కొలీజియం వ్యవస్థలో సంస్కరణలు అవసరమనే అంశాన్ని ధర్మాసనం దృష్టికి సంస్కరణలు అవసరమనే అంశాన్ని ధర్మాసనం ఓ న్యాయవాది తీసుకువచ్చిన నేపథ్యంలో సీజేఐ ఇలామాట్లాడారు.కోర్టులో రోజువారీ కార్యకలాపాలు ప్రారంభంకాగానే సీజేఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం సమావేశమైంది.ఇదే సమయంలో మాథ్యూస్ జే నెడుంపారా అనే న్యాయవాది కోర్టు ముందు ఓ అంశాన్ని ప్రస్తావించారు. కొలిజియం వ్యవస్థలో సంస్కరణల అవసరంతోపాటు సీనియర్ న్యాయవాది హోదా రద్దు వంటి అంశాలను ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. వీటిపైన ధర్మాసనం స్పందిస్తూ మీ మనసుకు నచ్చిన అంశాన్ని చెప్పే స్వేచ్ఛ మీకు ఉంది. భారత ప్రధాన న్యాయమూర్తిగా, ముఖ్యంగా ఓ న్యాయమూర్తిగా మొదట నేను చట్టం, రాజ్యాంగానికి సేవకుడిని నిర్దేశించిన స్థాయిని అనుసరించాల్సి ఉంటుంది. నాకు ఇది నచ్చింది. నేను ఇది చేస్తా అని చెప్పలేను అని జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పష్టం చేశారు.

ఇదిలా ఉంటే, న్యాయవాదుల్లో కొందరికి సీనియర్ న్యాయవాది హోదా ఇవ్వడానికి సవాల్ చేస్తూ నెడుంపారా దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని గతేడాది అక్టోబర్‌లోనే సుప్రీం కోర్టు కొట్టివేసింది. అడ్వొకేట్స్ చట్టం–1961లోని నిబంధనల ప్రకా రం సీనియర్ న్యాయవాది హోదాను ఇచ్చే యంత్రాంగం ఏకపక్షంగా కృత్రిమంగా లేదని, ప్రతిభ ఆధారిత ప్రక్రియ అని స్పష్టంచేసింది.

# అమెరికాలోనూ పిల్లలకు అంతుచిక్కని న్యూమోనియా, చైనా వైరస్సేనా?

**వాషింగ్టన్, డిసెంబరు 8:** చైనాలో సరిగ్గా నాలుగేళ్ల క్రితం వెలుగుచూసిన కోవిడ్–19 యావత్ ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ఆర్థిక వ్యవస్థతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసింది. మహమ్మారితో మిలియన్ల మంది ప్రాణాలు కోల్పోగాకోట్లాది మంది బాధితుల య్యారు. ఈ నష్టం నుంచి ప్రపంచం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. చైనా ఉత్తర ప్రాంతంలోని చిన్నారులు పెద్ద సంఖ్యలో అంతుచిక్కని న్యూమోనియాతో ఆస్పత్రుల్లో చేరుతున్నారనే వార్త యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అక్టోబరు మధ్య నుంచి పెద్ద సంఖ్యలో ఈ రకం కేసులు నమోదవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. తాజాగా, అమెరికాలో కొత్తరకం న్యూమోనియా కేసులు నమోదు కావడం ఆందోళనకు గురిచేస్తోంది. ఒహియో రాష్ట్రంలోని పెద్దసంఖ్యలో పిల్లలు మిస్టీరియస్ న్యూమోనియాతో బాధపడుతున్నారు. అధిక సంఖ్యలో బాధితులు ఆస్పత్రుల్లో చేరుతున్నారు. దీంతో ఒహియోలో చైనా న్యూమోనియా వ్యాప్తి చెందినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేరొన్నాయి.వారెన్ కౌంటీ ఆరోగ్య అధికారుల ప్రకారం ఆగస్టు నుంచి వైట్ లంగ్ సిండ్రోమ్‌గా పిలిచే ఈ వింత వ్యాధికి సంబంధించి 3 నుంచి 14 యేళ్లలోపు పిల్లల్లో 142కేసులు నమోదయ్యాయి. ఒహి యోలో ఈ సంఖ్యసగటు కంటే ఎక్కువగా ఉందని అధికా రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ వైరస్ సోకిన పిల్లల సగటు వయస్సు ఎనిమిదేళ్లు ఉన్నట్లు ఆరోగ్యశాఖ నివేదిక పేర్కొంది.

# ప్రజాస్వామ్యాన్ని చంపేసిన బిజెపి: మహువా గెలిచి వస్తుంది: సిఎం మమతా బెనర్జీ ఆగ్రహం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** పార్లమెంట్‌లో డబ్బుకు ప్రశ్నల వ్యవహారంలో టిఎంసి ఎంపి మహువా మొయిత్రాపై వేటు పడిన విషయం తెలిసిందే. ఆమెను లోక్‌సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఈ క్రమంలో సభలో ఉన్న ప్రతిపక్ష ఎంపిలందరు ఆమెకు మద్దతుగా సభ నుంచి వాకౌట్ చేశారు. ఇక ఈ వ్యవహారంపై టిఎంసి అధినేత్రి, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ స్పందించారు. బిజెపివి ప్రతీకార రాజకీయాలని మండిపడ్డారు. బిజెపి దేశంలో ప్రజాస్వామ్యాన్ని చంపేసిందని దుయ్యబట్టారు. బిజెపి తమ పార్టీ ఎంపిపై వ్యవహరించిన తీరు చాలా అన్యాయమని అన్నారు. మహువా మొయిత్రా మళ్లీ గెలిచి వస్తుందని తెలిపారు. ఎన్నికల్లో తనకు ప్రజలు న్యాయం చేస్తారని చెప్పారు. బిజెపి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి చవి చూస్తుందని మండిపడ్డారు.

# అసోం నిజానికి మయన్మార్‌లో భాగం: సుప్రీంకోర్టుకు కపిల్ సిబల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** అసోం నిజానికి మయన్మార్‌లో భాగమని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టుకు తెలిపారు. 1955 పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6 ఎ చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఈ నెల 5 నుంచి విచారణ ప్రారంభించింది. ప్రతివాదుల తరఫున కపిల్ సిబల్ వాదించారు. అసోంలో సహా ఈశాన్య రాష్ట్రా ల్లో అక్రమ వలసలను గుర్తించడం చాలా కష్టమని తెలిపారు. అసోం వాస్తవానికి మయన్మార్‌లో ఒక భాగమని ఆయన అన్నారు.1824లో ఈ భూభాగాన్ని బ్రిటిష్ స్వాధీనం చేసుకుందని, ఒక ఒప్పందం ద్వారా అసోంను బ్రిటిష్ వారికి అప్పగించారని చెప్పారు. ఆ తర్వాత జరిగిన బెంగాల్ విభజనకు ముందు ఈస్ట్‌బెంగాల్ (బంగ్లాదేశ్) ప్రాంతంతో ఈ భూభాగానికి సంబంధం ఉండేదని చారిత్రక ఆధారాలతో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారుల ప్రవేశాన్ని పౌరసత్వ చట్టంలోని సెక్షన్ 6ఎ ద్వారా చట్టబద్ధం చేసినట్లు వివరించారు. కాగా, అసోం ఒప్పందం అమలులో భాగంగా 1966 జనవరి 1 నుంచి 1971 మార్చి 25 మధ్య అసోంలోకి ప్రవేశించిన నిర్దిష్ట విదేశీ వలసదారులు భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవడానికి సెక్షన్ 6ఎ ద్వారా అనుమతించారని కపిల్ సిబల్ తెలిపారు.దీంతో అసోం రాష్ట్ర జనాభా, సం స్కృతిని ఇది బాగా ప్రభావితం చేసిందన్నారు. 'ప్రజలు, జనాభా వలసల గురించి చరిత్రలో ఉంది. అయితే ఎక్కడి నుంచి వలస వచ్చారో అన్నది మ్యాప్ చేయలేదు. అసోం చరిత్రను పరిశీలిస్తే, ఎవరు ఎప్పుడు ఎక్కడి నుంచి వచ్చారో అన్నది గుర్తించడం అసాధ్యమన్నది మీరు (ధర్మాసనం) గ్రహించవచ్చు' అని సుప్రీంకోర్టుకు వివరించారు. మరోవైపు సిజెఐ చంద్రచూడ్,న్యాయమూర్తులు ఎఎస్ బోపన్న, ఎంఎం సుందరేష్, ఎబి పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన రాజ్యాంగ ధర్మా సనం, ఇరువర్గాల వాదనలు విన్నది. దీంతో 1971 మార్చి 25 తర్వాత అసోం, ఈశాన్య రాష్ట్రా ల్లోకి అక్రమ వలసదారుల ప్రవేశంపై వివరణాత్మక డేటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని గురువారం ఆదేశించింది. తాము భారత పౌరులమేనని నిరూపించుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ ప్రారంభం

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**

జిల్లా సర్వే, భూమి రికార్డుల కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా డేటా ప్రాసెసింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా,జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు. జిల్లాలో అత్యాధునిక సాంకేతికత, సాధనాలతో నిర్వహిస్తున్న రి సర్వే కార్యక్రమంలో క్షేత్ర స్థాయిలో మండలాల్లో సేకరించిన డిజిటల్ సమాచారాన్ని స్క్రుటినైజింగ్, రెక్టిఫికేషన్లు నిర్వహించి మాపింగ్ చేసేందుకు ఈ డేటా సెంటర్ సేవలు అందించ నుంది. ఈ సందర్భంగా జిల్లా సర్వే విభాగానికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేస్తూ, నూతనంగా అందుబాటులోకి వచ్చిన ఈ కేంద్రం సేవలతో జిల్లాలో రిసర్వే కార్యక్రమాన్ని ఖచ్చితత్వంతో, మరింత త్వరితగతిన నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే, భూమి రికార్డుల శాఖ అధికారి బి.లక్ష్మీనారాయణ, మండల, గ్రామ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలి

## -డాక్టర్ గజల్ శ్రీనివాస్ చైతన్య రాజు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**

గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ గైట్ కళాశాల ప్రాంగణంలో జనవరి 5, 6, 7 తేదీలలో నిర్వహించనున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆంధ్ర సారస్వత అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కెవివి సత్యనారాయణ రాజు చైతన్య రాజు కోరారు. గైట్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు మహాసభల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా చైతన్య రాజు మాట్లాడుతూ చైతన్య విద్యాసంస్థల ఆంధ్ర సరస్వతా పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మహాసభలు నిర్వహిస్తున్నమన్నారు. ఈ మహాసభలతో పాటు జనవరి 4వ తేదీ నుంచి ఐదు రోజులపాటు చతుర్వేద మహాయాగం విశ్వశాంతి కోసం టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని శ్రీవారి ఆలయంతో తొమ్మిది ప్రముఖ దేవాలయాల నమూనాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ఐదు రోజుల్లో సుమారు రెండు లక్షల మంది హాజరు కావచ్చని అంచనా వేస్తున్నామన్నారు. ఆంధ్ర సరస్వతా పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు రోజులు జరిగే అంతర్జాతీయ తెలుగు మహాసభలకు ఐదుగురు గవర్నర్లు, నలుగురు జడ్జిలు తోపాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరవుతారన్నారు.సినిమా టీవీ రంగాలకు చెందిన నటీనటులు, ప్రముఖ పత్రికా సంపాదకులు కూడా హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్య అంతర్జాతీయ తెలుగు మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. తెలుగు భాషా వికాసం కోసం ఈ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని గజల్ శ్రీనివాస్ తెలిపారు.




ముఖ్యఅతిథిగా హాజరైన ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కే.పద్మరాజు మాట్లాడుతూ మన భాష, మన యాస మర్చి పోతున్న రోజులలో మన ప్రాచీన తెలుగు భాష గొప్పతనం సంస్కృతి వెలుగులోనికి తేవడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ అంతర్జాతీయ మహాసభలు విజయవంతం కావడానికి తమ వంతు సహకారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు భద్రం ప్రిన్సిపాల్ పీఎంఎంఎస్ శర్మ, ఎం వి కె వల్లి మాధవి, పి జి రామానుజన్ డైరెక్టర్లు డాక్టర్ ఎం శ్రీనివాసరావు, డాక్టర్ టీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


# నేటి నుండి యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభం

- -ఇప్పటివరకు నడిచిన మొత్తం దూరం 2,974 కి.మీ.
- -217వరోజు యువగళం ప్రారంభం
- -పిఠాపురం/తుని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్ర
- -రాజమండ్రి చేరుకున్న లోకేష్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 8 (ప్రభాతవార్త)**



యువ గళం పాదయాత్ర 217 వ రోజు కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం లోని ఉదయం8 గంటలకు శీలంవారిపాకలు జంక్షన్ నుంచి పాదయాత్ర ప్రారంభం మవుతుందని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ తెలిపారు. 9.30 కోనపాపపేటలో మత్స్యకారులతో సమావేశం. శ్రీరాంపురంలో ఎస్సీలతో సమావేశం జరుగుతుందన్నారు. 11.05 పాదయాత్ర తుని అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించి,12.05 - జిఎంఆర్ హాస్పటల్ వద్ద భోజన విరామం. 3.00 - కాకినాడ సెజ్ బాధిత రైతులతో ముఖాముఖి సమావేశం అనంతరం సాయంత్రం4.00 జిఎంఆర్ హాస్పటల్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభమై 4.30 కు బుచ్చయ్యపేట సెంటర్ లో గ్రామస్తులతో సమావేశం. 6.00 గంటలకు వాకదారిపేట సెంటర్ లో మాటామంతీ6.45 పెరుమాళ్లపురం దివీస్ ఫ్యాక్టరీ వద్ద స్థానికులతో సమావేశం. 7.00 గంటలకు ఒంటిమామిడి కొత్తపాకల వద్ద ఆక్వా రైతులతో సమావేశం. 7.45 ఒంటిమామిడి వద్ద విడిది కేంద్రంలో బసచేస్తారన్నారు.పాదయాత్ర రాజమండ్రి చేరుకున్న యువ నేత లోకేష్ కు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.



# కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం





### వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణ వేడుక

### ఆలయంలో భారీ అన్నదానం

**శంకవరం డిసెంబర్ 8 ప్రభాతవార్త**


కలియుగ ప్రత్యక్ష దైవంగా విరాజిల్లుతున్న వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ వేడుక శ్రీ లక్ష్మి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.వజ్రకుటం గ్రామంలో వేంచేసి ఉన్న ఆలయ ఆవరణలో సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాల ఉంచి అన్నవరానికి చెందిన నాగపట్ల గణేష్ పండిత బృందం కల్యాణ వేడుక నిర్వహించారు . కళ్యాణ మహోత్సవంలో భాగంగా తెల్లవారుజామున స్వామివారికి పంచామృత అభిషేకం రజిత భరణక అలంకారం రజిత పుష్పాలతో అష్టోత్తర శతనామావళి అనంతరం పూర్ణకుంభం తో గ్రామోత్సవం, హెూమం నిర్వహించారు. ఉదయం 9 గంటలకు కళ్యాణ మహోత్సవం లో భాగంగా విగ్నేశ్వర పూజ పుణ్యా వచనం దీక్షాధారణ దజారోహణ. కన్యాదానం సుముహూర్తం తలంబ్రాలు వంటి కార్యక్రమాలను ప్రగాఢ వెంకట్ వరలక్ష్మిదంపతుల చే పూజా కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. లోక శాంతి నిమిత్తం స్వామి అమ్మవారి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రాల అర్థం పరమార్థం భక్తులుకు తెలియజేశారు. ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ఎంపీపీ పర్వత రాజబాబు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించి కళ్యాణం దంపతులను ఆశీర్వదించారు. శాసనసభ్యునికి ఆలయ కమిటీ చైర్మన్ వాసంశెట్టి వీర వెంకట సత్యనారాయణ బుజ్జి మరియు ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.ఎమ్మెల్యే పర్వత స్వామీ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం కళ్యాణ దంపతులచే ఏర్పాటుచేసిన భారీ అన్నదానాన్ని భక్తులు స్వీకరించారు కళ్యాణాన్ని తిలకించిన మహిళలకు ఆలయ కమిటీ చైర్మన్ స్వామివారి వెండి ప్రతిమలను అందజేశారు సాయంత్రం ఆలయంలో నిర్వహించిన దీపాలంకరణ సేవలో మహిళలు విశేషంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సకురు గుర్రజు ధర్మకర్త కీర్తి సత్యనారాయణ సకురుసోమరాజు కీర్తి వెంకట్రావు కేలంగి వెంకటరవణ గౌతు నాగు, కొల్లు సత్యనారాయణ గౌతు అర్జిబబు శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధ భరించలేక..

## -వారణాసిలో మండపేట వాసులు ఆత్మహత్య.

## -దర్యాప్తు చేస్తున్న యూపీ పోలీసులు.

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**



అప్పుల బాధ తట్టుకోలేక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట కు చెందిన ఓ కుటుంబ వారణాసిలోని ఓ కాటేజిలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంచలనమైనది. ఈ ఘటన యూపీ లో చోటుచేసుకోవడం తో అక్కడి పోలీసులు దీనిపై దర్యాప్తు చేస్తున్నారు.భార్య భర్త తో సహా ఇద్దరు కుమారులు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం మండపేట లో సంచలనం రేపింది. వారణాసిలోని దశాశ్వమేధ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవనాథ్‌పూర్ ప్రాంతంలోని ధర్మశాలలో కాటేజ్ లో ఓ గదిలో గురువారం సాయంత్రం ఒకే కుటుంబానికి చెందిన నలుగురి మృతదేహాలు లభ్యం కావడం సంచలనంగా మారింది. వీరంతా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేటకు? చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.మండపేట కు చెందిన గుండవరపు కొండబాబు (50), లావణ్య (45) దంపతులతో పాటు వారి కుమారులు రాజేష్ (25), జైరాజ్ (23) లు అక్కడ ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డారు. కొండబాబు మండపేట పెద్ద కాల్వ సమీపంలో మోటర్ సైకిల్ మెకానిక్ గా జీవనం సాగిస్తున్నారు. ఈయన కుమారుడు రాజేష్ సత్యశ్రీ సెంటర్ లో ఉన్న ఓ ప్రేవేటు ఫైనాన్స్ కంపెనీ లో పని చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. డిసెంబర్ 3న వీరంతా వారణాసి వెళ్లారు. గతంలో వీరు పెద్ద కాల్వ ప్రాంతంలో ఉండేవారు.ఇప్పుడు గాంధీనగర్ లో అద్దె కు ఉంటున్నారని తెలిసింది.కొన్ని అప్పులు వడ్డీలు పెరిగి పోవడంతో అప్పు ఇచ్చిన వారి నుండి వేధింపులు అధికం కావడంతో ఆత్మహత్య కు పాల్పడి ఉంటారని పోలీసులు ప్రాధమిక విచారణ లో వెల్లడించారు. ఈ కేసు లో మృతుడి సుసైడ్ లెటర్ కీలకం గా మారింది. అందులో పూర్తి వివరాలు, ఇబ్బంది పెట్టిన వారి పేర్లు సైతం ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. కాగా మృతదేహాలు ఇక్కడికి తెస్తారా లేకుంటే అక్కడే దహన సంస్కారాలు చేస్తారా అనేది తెలియాల్సి ఉంది.కాశీ మండలం దశాశ్వమేధ ప్రాంతంలోని కైలాష్ భవన్ సత్రం రెండో అంతస్తులోని ఎస్6 రూమ్? తీసుకున్నారని పోలీసులు తెలిపారు.వీరంతా రాత్రే చెక్? అవుట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే గురువారం సాయంత్రం వరకు వారి తలుపులు లోపల నుంచి తాళం వేసి ఉన్నాయని చెప్పారు. 5 గంటల ప్రాంతంలో రూమ్?ను క్లీన్ చేసేందుకు స్వీపర్ వచ్చి తలుపు తట్టినా తెరవకపోవడంతో కిటికీలోంచి లోపలికి చూశారన్నారు. చూడగానే నలుగురి మృత దేహాలు వేలాడుతూ ఉండటంతో స్వీపర్ కంగారుగా కిందికి వచ్చి సమాచారాన్ని అధికారులకు తెలపడంతో వారు పోలీసులకు సమాచారం అందించారని ఘటనపై పోలీసులు విచారణ చేపట్టగా అప్పులే కారణంగా తేల్చారు. బస చేసిన గదిలో పలు వస్తువులు కూడా కనిపించాయని. గదిలో నుంచి పెట్రోల్ నింపిన మూడు బాటిల్స్ కూడా స్వాధీనం చేసుకున్నారని.గదిలో కొంత విషపూరిత పదార్థం, కొన్ని మందులు సైతం పోలీసులు కనుగొన్నారని. ఆత్మహత్య చేసుకోవాలనే కుటుంబమంతా కాశీకి వచ్చారని పోలీసులు తెలిపారు. అప్పుల వివరాలను సూసైడ్ నోట్?లో రాశారని పేర్కొన్నారు. సూసైడ్ నోట్‌లో పేర్కొన్న వ్యక్తులను విచారించేందుకు ఏపీ పోలీసులను సంప్రందించినట్లు తెలిపారు.కుటుంబ సభ్యులు గత రెండు నెలలుగా వివిధ ఆలయాలను సందర్శించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన మండపేట లో చర్చనీయాంశంగా మారింది.

# వాడీ వేడిగా మండలపరిషత్ సర్వసభ్యసమావేశం

### సర్పంచ్ వర్సస్ ఎంపీటీసీలుగా వాదనలు

### రూ.33.51 కోట్ల బడ్జెట్ కు సమావేశం ఆమోదం

**అల్లవరం డిసెంబర్ 8, ప్రభాతవార్త**

అల్లవరం మండలపరిషత్ సర్వసభ్య సమావేశం వాడీ వేడీగా సాగింది. మండలపరిషత్ అధ్యక్షుడు యిళ్ల శేషారావు అధ్యక్షతన సమావేశమైన బడ్జెట్ సమావేశంలో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంలోనే తుమ్మలపల్లి సర్పంచి వడ్డి సుభాషిణి, ఎంపీటీసీ సభ్యురాలు పులుసుగంటి రాజేశ్వరి మధ్య పంచాయతీ తీర్మాణాలు, పనులు వ్యవహారంలో వాగ్వివాదానికి దారితీసింది. అసలు గ్రామంలో పనులుకు సంబంధించి రోడ్లు ఎక్కడి నుండి ఎక్కడి వరకు పెట్టారో స్పష్టతలేదని గ్రామంలో లేని ఇంటిపేర్లతో ఫలానా చోట నుండి ఫలానా ఆశామి ఇంటివరకు అంటూ ప్రతిపాదించటమేంటని అభ్యంతరం వ్యక్తం చేశారు సర్పంచి. అసలు పంచాయతీ సర్పంచులకు విలువఉండటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక అంశాలతో అభివృద్ధిని అడ్డుకుంటారా అంటూ ఎంపీటీసీ వాదనకు దిగారు. ఈ వాదన ఇలా జరుగుతుండగా సర్పంచికి తెలియకుండా ఎంపీటీసీ సభ్యురాలు పంచాయతీలో సమావేశం పెట్టడమేంటని సుభాషిణి ప్రశ్నించారు. దీనికి కొమరగిరిపట్నం ఎంపీటీసీ పెచ్చెట్టి వెంకటేశ్వరావు కల్పించుకుని గ్రామపంచాయతీలలో తాము గౌరవ సభ్యులమంటూ వాదనకు దిగారు. అభివృద్ధి పనులు అంశంలో తమకు సరైన సమాచారం అందటంలేదంటూ అల్లవరం-2 ఎంపీటీసీ సభ్యురాలు నిశ్చనకోళ్ల మౌనిక ప్రశ్నించారు. తమ గ్రామంలో చేస్తున్న అభివృద్ధి పనులకు సంబంధిచి సమాచారాన్ని కనీసం ఎంపీటీసీకి తెలపకపోవటంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్త్రీనిధి మహిళా గ్రూపులకు సంబంధించి అవకతవకలపై గూడాలలో జరిగిన విచారణ ఏమైందంటూ గూడాల సర్పంచి దాకారపు చిరంజీవి ప్రశ్నించారు. గుడ్డివానిచింత నుండి సామంతకుర్రు వెళ్లె ప్రధాన రహదారి పనులు నిలిచిపోవటంపై ఎంట్రుకోన సర్పంచి తిక్కిరెడ్డి శ్రీనివాస్ ప్రశ్నించారు. చివరకు రూ.33.51 కోట్ల అంచనాలతో మండలపరిషత్ బడ్జెట్ కు సభ్యులు ఆమెదం తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి మహేష్, ఎంపీడీవో కృష్ణమోహన్, తహసిల్దార్ సాంబశివప్రసాద్, వైఎస్ ఎంపీపీలు ముత్యాల రామకృష్ణ, వడ్డి గంగ, సాధనాల వెంకట్రావు, సుందరనీడి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా రోటరాక్టు క్లబ్ ప్రాజెక్టులు చేపట్టాలి

## డిస్ట్రిక్ట్ 3020 గవర్నర్ రొటేరియన్ రావూరి సుబ్బారావు

## శ్రీ ప్రకాష్ లో సభ్యులకు దిశా నిర్దేశం

**తుని (శంఖవరం) డిసెంబర్ 8 ప్రభాత వార్త**

ప్రపంచ దేశాలలో ఎక్కువగా మన ముందు ఉన్న సమస్య పర్యావరణ సమస్య అని రోటరాక్టు డిస్ట్రిక్ట్ 3020 గవర్నర్ రొటేరియన్ రావూరి సుబ్బారావు స్పేసెస్ డిగ్రీ కళాశాల రోటరాక్టు క్లబ్ అఫ్ యంగ్ లీడర్స్ మరియు సబల సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు రోటరాక్టు లో చేరడం ద్వారా సేవా గుణాన్ని అలవరచుకోవడంతో పాటుగా, పరిపాలనా నైపుణ్యం, ఆర్గనైజింగ్ నైపుణ్యం, ఒకరినొకరు సమన్వయ పరుచుకోవడం, కమ్యూనికేషన్ వంటి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. మన జీవితంలో 30 సంవత్సరాల వరకు నేర్చుకొంటామని, ఆ తరువాత నేర్చుకున్నది అమలు చేయడం చేయాలని అయన తెలిపారు. సమాజంలో ఉన్న సమస్యలను అవగాహన చేసుకుని వాటిని నివారించే దశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక గుర్తింపు పొందాలంటే మన ఆలోచనా సరళి విభిన్నంగా వుండాలని, అప్పుడే మన విశిష్టత ప్రతీ ఒక్కరికీ తెలుస్తుందని అయన తెలిపారు. ప్రపంచంలో సేవా కార్యక్రమాలు చేసే క్లబ్ ల నందు రోటరీ ముందంజలో ఉందని అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో రొటేరియన్లు తుని రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ సర్వీస్ డైరెక్టర్ మరియు శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జి. బుచ్చిరాజు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కె. ఎల్. ఎన్.ఎస్ వర్మ, కార్యదర్శి కె. కిశోర్ రెడ్డి, రోటరాక్టు క్లబ్ అఫ్ యంగ్ లీడర్స్ ప్రెసిడెంట్ ఆర్ టి ఆర్ షణ్ముఖ్, సబల ప్రెసిడెంట్ రీనా ప్రణవి తో పాటుగా రోటరీ మరియు రోటరాక్టు క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కార్తీక దీపాల సందడి

**అమలాపురం,డిసెంబర్8, ప్రభాతవార్త.**

కార్తీక మాసం శుక్రవారకార్తీక దీపోత్సవాలు స్థానిక కామాక్షి పీఠం లో సందడిగా సాగాయి.దీపాలు వెలిగించడంలో పోటీలు పెట్టుకున్నారా అన్నట్టు ఒక వారం కంటే మరొక వారం దీపాలు పెట్టె భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. కార్తీక చివరి శుక్రవారం కావడంతో భక్తులు తండోపతండాలుగా వచ్చి దీపాలు వెలిగించారు. అమలాపురం పట్టణ పరిసర గ్రామాల నుండి వచ్చిన అనేక మంది భక్తులు,మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మ వారిని దర్శించు కున్నారు.పీఠాధిపతీ కామేశ మహర్షి ఆధ్వర్యంలో బాల బ్రహ్మచారి విఘనస రాఖీ ప్రేమ్ పీఠంలోని కామాక్షి రామలింగేశ్వరు లకు పంచ సూక్తములతో పంచామృత అభిషేకాలు,పలు రకాల ఫల రసాలతో అభిషేకాలు చేసి పంచ హారతులు ఇచ్చారు. పీఠంను పలు రకాల పుష్పాలతో పుష్ప మాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించి నామార్చ జరిపారు.పీఠ ప్రాంగణ మంతా శివ నామాలతో అమ్మ వారి నామాలతో మారు మ్రోగింది. ఎటు తిరిగినా ఆ కీర్తనలే వినబడ సాగాయి.అనంతరం వచ్చిన భక్తులందరికి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.ఎర్ర గులాబీల మధ్య స్వర్ణ కమలాలతో చేసిన విశేష అలంకారం భక్తులనందరిని ఎంతగానో ఆకర్షించింది.కార్తీక దీపాల సందడి ఈ రోజే వైభవంగా ముగిసింది.



# షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు పుల్లేటికుర్రు విద్యార్థులు..

**అంబాజీపేట,డిసెంబర్ 8, ప్రభాతవార్త..**

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు పుల్లేటికుర్రు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు గొర్రెలశ్రీలక్ష్మిపావని, రాపాక మేరీ, కోట్ల వినయవ్యాఘ్రీ లు ఎంపికైనట్లు హెచ్ఎంఎ. సూర్య కనకదుర్గ, పీడీ అందె సూర్యనారాయణ తెలిపారు. స్థానిక హైస్కూల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను శుక్రవారం సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3న కొత్తపేటలో షూటింగ్ బాల్ అసోసియేషన్ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలలోశ్రీలక్ష్మిపావని, మేరీ, వినయవ్యాఘ్రీలు అత్యంత ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను ఎస్ఎంసీ చైర్మన్ మర్రి ఏడుకొండలు,సర్పంచ్ జల్లి బాలరాజు, ఎంపీటీసీలు వడలి కృష్ణమూర్తి, కుసుమ వెంకటేష్, పబ్బినీడిరాంబాబు, ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు.



# నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది - ఎమ్మెల్యే పర్వత

**శంకవరం డిసెంబర్ 8 ప్రభాతవార్త**

పంట నష్టం జరిగిన ప్రతీ రైతును ఆదుకోవడం జరుగుతుంది అని శాసన సభ్యులు పర్వత శ్రీ పూర్ణ చంద్ర ప్రసాద్ తెలిపారు.శంఖవరంలో నీట మునిగిన వరి పంటను రైతులతో పరిశీలించి ప్రభుత్వపరంగా నష్ట పోయిన రైతులుకు పంట నష్టపరిహారం వచ్చేలా చూడాలని వ్యవసాయ అధికారి పి గాంధీకి సూచించారు. అనంతరం కత్తిపూడిలోని రైస్ మిల్ నీ పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. మండల ప్రత్యేక అధికారి శ్రీమతి ఎం. బాలామని, తసిల్దర్ సుబ్రమణ్యం, ఎం డి ఓ శివరామకృష్ణయ్య, ఈ ఓ పి అర్. డి రామకృష్ణ,వి.అర్.ఓ శ్రీనివాస్,సెక్రటరీ చక్రవర్తి,రైతు భరోసా కేంద్ర సిబ్బంది ప్రభాస్,చిన్నబాబు,వికాస్,బిందు,రైతులు పాల్గొన్నారు



# శివాలయంలో నాటిన విశిష్ట దళ మొక్కలు

**రౌతులపూడి, డిసెంబర్ 8 ( ప్రభాతవార్త ):**

మండలంలోని మెరకచామవారం, శృంగవరం మధ్య వెలసిన స్వయంభూ శ్రీ ఉమా వర్ధిని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో విశిష్ట దళ మొక్కలు, ఏక బిల్వపత్రం మొక్కలు, రుద్రాక్ష వృక్షం, దేవతా వృక్షం, నల్ల ఉమ్మెత్త మొక్కలను నాటారు. ఈ మొక్కలను రాజమండ్రి కి చెందిన ఆయుర్వేద వైద్యులు డి సాయి కిషోర్ వితరణ చేశారని ఆలయ పండితులు కె సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఆలయ దర్శనానికి విచ్చేసి స్వామి ఆశీర్వాదం పొందిన తర్వాత కడియం నుండి మొక్కలు తెచ్చి నాటడం ఎంతో శుభమని ఆయన అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను అభినందించారు.



# ప్రాంగణ ఎంపికలకు విశేష స్పందన.

## దీప్తి డిగ్రీ కళాశాలలో 29 మంది ఉద్యోగాలకు ఎంపిక.

**మామిడికుదురు.డిసెంబరు08 ప్రభాతవార్త.**

మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ "వికాస" సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల ప్రక్రియ కి విశేష స్పందన లభించినట్లు ప్రిన్సిపాల్ డి.వి.వి.సత్యనారాయణ తెలిపారు.శుక్రవారం వికాస సంస్థ ప్రతినిధులు జి.రమేష్, రాజా రమేష్, రవితేజ హాజరై ఉద్యోగాలకు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ ప్రక్రియకు పలు గ్రామాల నుండి 54 మంది డిగ్రీ అభ్యర్థులు హాజరయ్యారన్నారు.వారిలో 29 మంది మౌఖిక పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ(ప్రొడక్షన్), కోజెంట్ ఇ సర్వీసెస్లో బి.పి.ఒ, డిక్సాన్, సియోన్ ఇ-హెచ్డబ్ల్యుఎ సుమిత్ మరియు ఇసుజు మోటార్స్ కంపెనీల్లో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఈ 29 మంది ఎంపికైనట్లు చెప్పారు. వీరికి నెలకు రూ.12,000 నుంచి రూ.20,000 వరకు జీతం ం ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇలాంటి అవకాశాలను ప్రస్తుతం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఇంటర్న్షిప్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వికాస అందజేసే సహకారాన్ని అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల అధిపతులు మోకా రంగారావు, వాసంశెట్టి నాగరాజు, రవికుమార్, బి. సృజన, కోడూరి వెంకటేష్, యర్రంశెట్టి విజయ్ సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి.

**మామిడికుదురు.డిసెంబరు08 ప్రభాతవార్త.**

పి. గన్నవరం నియోజకవర్గం మామిడికదురు మండలం నగరం గ్రామంలో ఇటీవల కురిసిన అధిక వర్షాలకు నష్టపోయిన రైతులను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు,స్థానిక పార్టీ నాయకులతో పాటు శుక్రవారం కలిసి మాట్లాడారు. నగరం పిల్లి రామారావు కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉన్న పొలాల వద్దకు వెళ్లి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్చేశారు.తాడి వారి మెరక బైపాస్ రోడ్ లో ఉన్న మురుకు డ్రైన్ పై నిర్మాణం చేస్తున్న వంతెనను పరిశీలించారు.ఈ డ్రైన్ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని కామన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ వంటెద్దు బాబి,మామిడి కుదురు మండల అధ్యక్షుడు అప్పన శ్రీరామకృష్ణ,రాజోలు కన్వీనర్ కుడిపూడి శ్రీను ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు, నీతిపూడి బాల సత్యనారాయణ, గెడ్డం వెంకటేశ్వరరావు, వేగి రామకృష్ణ,వానరాశి దొరబాబు, ఎం.రత్నం,మొల్లేటి వెంకటేశ్వరరావు, బొంతు గంగాచలం, బొక్క నాగేంద్ర, జిత్తుగ బాబి, తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో పోటీతత్వం పెంచుకోవాలి

**యు.కొత్తపల్లి, డిసెంబర్ 8ప్రభాతవార్త :**

యువత క్రీడలలో రాణించడానికి పోటీతత్వం పెంచుకోవాలని డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ గుబ్బల తులసి కుమార్ లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పరికరాలు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం క్రీడాకారులకు ఎంతో ఉపయోగమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విధ్యార్థులు క్రీడలలో రాణించడంవలన వలన మంచి భవిష్యత్తు ఏర్పరుచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెట్టబత్తిన సురేష్ కుమార్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వాకతిప్ప సర్పంచ్ పాలాని దొరబాబు, ఎంపీడీవో వెంకట నారాయణ, ఈఓపీఆర్డీ భాస్కరరావు, ఏపిఓ రాజబాబు, వాకతిప్ప పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హరి హర మహాయజ్ఞం కార్యక్రమానికి ఏర్పాట్లు

## కార్తీక మహా అన్న సమారాధన

**యానం డిసెంబర్ 8, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం, పరిసరప్రాంతాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే మహా సంకల్పంతో పవిత్ర కార్తీకమాసంలో ఈనెల 10న ఆదివారం కార్తీక మహాఅన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ ప్రకటనలో తెలిపారు. స్థానిక గౌతమీగోదావరి తీరం ఫెర్రీరోడ్డులో హరిహరమహాయజ్ఞాన్ని నిర్వహించడానికి నిశ్చయించినట్లు చెప్పారు.ఆరోజు ఉదయం 6 గంటలనుంచి గణపతిపూజ, పుణ్యాహవాచనం, ఋత్విక్వరుణ, దీక్షాధారణ, సూర్యనమస్కారాలు, రుద్రాభిషేకం, లక్ష్మీనారాయణపూజ, మహామృత్యుంజయహెూమం, 11 గంటలనుంచి మహాఅన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నసమారాధనలో యానాం పరిసర ప్రాంతాల ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.సాయంత్రం 5 గంటల నుంచి లక్షబిల్వార్చన, కుంకుమార్చన, రుద్రాక్ష అర్చన, గోదావరి హారతి ఉంటాయన్నారు.వాహనాల పార్కింగ్, భద్రతా ఏర్పాట్లను సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం, ఎస్సై నూకరాజు పరిశీలించారు.



# దివ్యాంగులు పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం

**యు.కొత్తపల్లి, డిసెంబర్ 8**

ప్రత్యేక అవసరాలు కలవారి పట్ల బంధువులు సంయమనం పాటించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి వేణుగోపాల్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం ఉప్పాడలో ఉన్న నెంబర్ వన్ పాఠశాలలో మండల సచివాలయాల సచివాలయాల కన్వీనర్ ఉమ్మడి జాన్, అమీనాబాదు సర్పంచి నక్కా మణికంఠబాబు అధ్యక్షుతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ప్రపంచంలో ప్రతిభగల దివ్యాంగులు సాధించిన విజయాలను గురించి వివరించారు. బంధువులు సంయమనంతో వారిలో మనోధైర్యం నింపాలన్నారు. అమీనాబాదుకు చెందిన ఉపాధ్యాయుడు దేవనరాజ్ దివ్యాంగులకు యు టేబుల్ బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.




# ఉచిత పశు వైద్య శిబిరం

**చాగల్లు,డిసెంబర్08,ప్రభాత వార్త**

తూర్పు గోదావరి జిల్లా,చాగల్లు గ్రామంలో పశువైద్యశాల వద్ద శుక్రవారం నాడు నుండి మిచాంగ్ తుఫాను సహాయార్థం పాడి పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం మరియు గొంతువాపు టీకాలు కార్యక్రమం నిర్వహించినట్లు డాక్టర్ ముఖేష్ తెలిపారు.ఈ పశు వైద్య శిబిరం ను సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి వైస్ ఎంపీపీ జజ్జవరప రామచంద్రరావు చేతుల మీదుగా ప్రారంభించారు ,గొంతు వాపు టీకాలు కార్యక్రమంను ఎంపీటీసీ సానబోయిన.అర్జునరావు సిహెచ్ దుర్గ మల్లేశ్వరరావు అందజేశారుఈ కార్యక్రమానికి కొవ్వూరు డివిజన్ ఉప సంచాలకులు డా. జి. రాధాకృష్ణ హాజరై పాడిరైతులకు పశుసంవర్ధక శాఖ వివిధ పథకాలను వివరించారు.పశువైద్య శిబిరంలో పాల్గొన్న 45 మంది పాడి రైతులకు ఉచితంగా ఖనిజ లవణ మిశ్రమాలను, లివర్ టానిక్ లు ఇవ్వడం జరిగినది. సుమారుగా 15 ఆవులు,58 గేదెలు కు వివిధ వ్యాధులకు చికిత్సలు ,గర్భకోశ వ్యాధి చికిత్సలు18, నట్టల నివారణ మందులు142,గొంతు వాపు వ్యాధి టీకాలు47 ఇవ్వడం జరిగింది. పశు వైద్యాధికారులు డా.ముఖేష్, డా.సుజిత,వెటరినరీ అసిస్టెంట్ రాజశేఖర్ విజయలక్ష్మి, కరిష్మా, శ్రీమన్నారాయణ,నాగేశ్వరరావు, అంబేద్కర్ ,గౌతమ్ కుమార్ పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి..

## డిసిసి అధ్యక్షుడు కామన

**అమలాపురం,డిసెంబర్8,ప్రభాతవార్త.**

స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏడు అసెంబ్లీ నియోజకవర్గ నూతన కన్వీనర్లకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కామన ప్రభాకరరావు బాధ్యతలను అప్పజెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా నియమితులైన నియోజకవర్గ కన్వీనర్లందరూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో ఆయా నియోజకవర్గాల్లో బలోపేతం చేయాలని ఉద్భోదించారు. అప్పజెప్పిన బాధ్యతలకు పూర్తి న్యాయం చేయాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న నాయకు లందరినీ సమన్వయ పరచి స్థానిక సమస్యల పట్ల,సేవా కార్యక్రమాల పట్ల అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా నియామక పత్రం తీసుకున్న కన్వీనర్లు పి. గన్నవరం వంటెద్దు బాబి,అమలాపురం వాకపల్లి రాంబాబు,రాజోలు కుడిపూడి శ్రీనివాస్, ముమ్మిడివరం గెడ్డం సురేష్ బాబు,కొత్తపేట పి.ఉదయ భాస్కర వర్మ,రామచంద్రపురం సంగిత సత్యనారాయణ,మండపేట గాలింక చిట్టిబాబు లకు నియామక పత్రాలు అందజేసారు.



# ప్రతి వ్యక్తికి అండగా ఉంటాం - ఎమ్మెల్యే జక్కంపూడి.

**సీతానగరం డిసెంబర్ 8 ప్రభాతవార్త.**

తుఫాను వల్ల ఇబ్బందికి గురైన ప్రతి వ్యక్తిని ఆదుకుని వారికి అండగా ఉంటామని రాజానగరం శాసనసభ్యులు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కంపూడి రాజా అన్నారు. సీతానగరం మండలంలో తుఫాను వలన దెబ్బతిన్న పంటలను రాపాక, కాటవరం, మిర్తిపాడు తదితర గ్రామాలలో పర్యటించి నష్టపోయిన రైతులను ఓదార్చారు. పంటలు నష్టపోయిన రైతులందరిని ఆదుకుంటామని రంగు మారిన తడిసిన తేమ శాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేస్తామన్నారు తుఫాను వల్ల అగ్రికల్చరల్ రెవిన్యూ అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో రైతులు అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తున్నారని అన్నారు. వరి మొక్కజొన్న అరటి వంటి పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ప్రతిపక్ష పార్టీలు రైతుల కోసం ఏనాడు ఆలోచించని ప్రభుత్వాలు ఇప్పుడు ప్రకృతి విపత్తును అనవసరమైన రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకులకు అధికారులకు స్పష్టమైన దిశా నిర్దేశం చేసారని ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని అందుకోసం అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన చినకొనేపూడి గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తి ఇల్లు కూలిపోవడంతో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ విపత్తు వల్ల



నష్టపోయిన ప్రతి వ్యక్తి పూర్తి సహాయ సహకారాలు అందించి ఆదుకోవడం జరుగుతుందని రాజా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జోష్ణ ఏడిఏ మల్లికార్జునరావు ఏవో సూర్యా రమేష్ రైతులు పాల్గొన్నారు.

# ప్రతీ ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం..

## జేసీ శ్రీవాస్ నూపూర్ అజయ్..

**అంబాజీపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త..**

మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలకు ముంపునకు గురై తడిసిన ప్రతీధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుందని డాక్టర్‌బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నూపూర్ అజయ్‌అన్నారు. మండలంలోని ఇసుకపూడిలో జరుగుతున్న డ్రైనేజీ, పంట బోదెల పూడికతీత పనులనుశుక్రవారం జేసీ పరిశీలించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ తడిసిన ధాన్యంఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. వరి చేలల్లో ఉన్న వర్షపునీటిని బయటకు తరలించేందుకు రైతులు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీలు, పంట బోదెలలో తూడును, తుప్పలను తొలగించేందుకు అధికారులు చర్యలుతీసుకున్నారని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూముంపు నీరు వెళ్లే డ్రైన్లలో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగిపోవడంతో ఇబ్బందులుపడుతున్నామని తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని జేసీని కోరారు.కొత్తపేట ఆర్డీఓ ఎం. ముక్కంటి, తాసిల్దార్ టి.మంగతయారు, ఎంపీడీవో కె.సత్యనారాయణ మూర్తి, మండల వ్యవసాయ అధికారి సిహెచ్.డి.విజయ్ కుమార్, సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబురావు, ఎంపీటీసీల సమైక్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.



# మల్లేపల్లి,సుబ్బయ్యమ్మ పేట రోడ్డుకు మోక్షం కల్పించండి మహాప్రభో..





-మూడు గ్రామాలు ఏజెన్సీకి వెళ్లే ప్రజలు అవస్థలు

-విద్యార్థులు,ప్రజల ప్రాణాలతో చెలగాటమాడొద్దు

-మాజీ సర్పంచ్ బోండ శ్రీనుబాబు

**గండేపల్లి డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**

అనునిత్యం ఎంతో రద్దీగా ఉండే మల్లేపల్లి సుబ్బయ్యమ్మపేట వెళ్లే ప్రధాన రహదారి మూడు గ్రామాల ప్రజలతో పాటు ఏజెన్సీ ప్రాంతానికి అడ్డు రూటులో వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గోతుల మయంగా మారిన రోడ్డు వర్షం వస్తే ఆ గోతులలో నీరు చేరి చెరువుగా కనిపిస్తూ అస్తవ్యస్తంగా ఉంటుందని దీంతో వాహనాలపై వెళ్లే వారు ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవుతున్నారని సుబ్బయ్యమ్మపేట మాజీ సర్పంచ్ బొండా శ్రీనుబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ రోజు ఎన్నో అవస్థలు పడుతు సుమారు రెండు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ తమ గ్రామం నుండి విద్యార్థిని విద్యార్థులు మల్లేపల్లి హైస్కూల్ కు వెళు తున్నారని వారు పడే ఇబ్బందులు అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేయాలనే ఉద్దేశంతో వారితో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ 65 లక్షల రూపాయలతో సాంక్షన్ చేయించి మల్లేపల్లి గ్రామ శివారు వరకు,సుబ్బయ్య పేట గ్రామ శివారు వరకు సిమెంట్ రోడ్డు వేసారని ఎన్నికలు రావడంతో మధ్య లో తారు రోడ్డు పనులు నిలిపివేయడంతో తర్వాత వచ్చిన ప్రభుత్వం మధ్యలో తారు రోడ్డు గత ఐదు సంవత్సరాలలో రోడ్డు పనులు ప్రారంభించ లేదని వర్షం వస్తే చెరువులను తలపిస్తూ అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని ఆవేదనతో తెలిపారు. ముఖ్యంగా సుబ్బయ్యంపేట గ్రామం నుండి ప్రతిరోజు 80 నుండి 100 మంది విద్యార్థులు జిల్లా పరిషత్ హై స్కూల్ కి వెళ్తున్నారని అదేవిధంగా సుబ్బయ్యపేట నుండి బయటికి రావాలంటే ప్రధాన రహదారి ఈ రహదారి కావడం మల్లేపల్లి రైతులు సుబ్బయ్యపేట రైతులు పొలాల్లోకి వెళ్ళడానికి ఈ రహదారి ఉపయోగించడం వల్ల అందరూ చాలా ఇబ్బందులు గురి అవుతున్నా మన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు,ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రోడ్లకు సాంక్షన్ అయిన నిధులతో తారు రోడ్డు వేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు . ఈ కార్యక్రమంలో శ్రీనుబాబు వెంట గొల్లవిల్లి సత్తిబాబు, మల్లేపల్లి, సుబ్బయ్యమ్మపేట ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయం వద్ద పార్కింగ్ కు తాత్కాలిక ఇబ్బంది.

## - ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు.

**ఆత్రేయపురం, డిసెంబర్ 8( ప్రభాతవార్త)**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి విచ్చేసే భక్తులు పార్కింగ్ కు వర్షాల కారణంగా తాత్కాలికంగా ఇబ్బంది ఏర్పడినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. శనివారం నాడు ఆలయానికి విచ్చేసే భక్తులు ఆలయానికి కొంత దూరంలో పార్కు చేసుకొని రావలసిందిగా సూచించారు. అలాగే ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యులు పార్కింగ్ ఇబ్బంది ఏర్పడకుండా భక్తులు సహకరించాల్సిందిగా కోరారు



# తాగునీటి సమస్యకు పరిష్కారం ఎప్పుడు?





బెల్టు షాపులు లేవని నిరూపిస్తే ఎంపీటీసీ పదవికి రాజీనామా..

స్మశాన వాటికకు స్థలం లేక రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులు..

వాటర్ టిన్ తో వచ్చి నిరసన వ్యక్తం చేసిన జనసేన ఎంపీటీసీ సభ్యుడు..

అంబాజీపేట మండల సర్వసభ్య సమావేశం రసాబాస..

**అంబాజీపేట, డిసెంబరు 8, ప్రభాతవార్త..**

దీర్ఘకాలంగా వాకలగరువు,తొండవరం గ్రామాల్లోఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించమని ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులు,అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని,వైనతేయ నదీ పరివాహక ప్రాంతాలైన మా గ్రామాల్లో త్రాగునీటి సమస్యతో పాటు, రెండు గ్రామాల్లోని ఏడు కులాలకు సంబంధించి స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని ఎంపీటీసీ సభ్యుడు వాకపల్లి దొరబాబు కోరారు. అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలోఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా శాఖల వారీగా ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఎంపీడీవో కె.సత్యనారాయణ అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలంలో విచ్చలవిడిగా మద్యం బెల్ట్ షాపులో నిర్వహిస్తున్న ఉన్నా ఎస్ఈబీ, ఎక్సైజ్ అధికారులు మొక్కుబడులుగా

దాడులు నిర్వహిస్తున్నారని జనసేన పార్టీకి చెందిన వాకలగరువు ఎంపీటీసీ సభ్యుడు వాకపల్లి దొరబాబు ఎక్సైజ్ ఎస్ఐ ఆర్.వి.ఎల్.ఎన్. నరసింహరావుపై మండిపడ్డారు. దీంతో ఎక్సైజ్ ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కడ బెల్ట షాపులు లేవని సమాధానం చెప్పడంతో బెల్ట్ షాపులు లేవని నిరూపిస్తే తన ఎంపీటీసీ పదవికి రాజీనామా చేస్తానని ఎక్సైజ్ అధికారులపై సవాలు విసిరారు. ఎక్సైజ్ అధికారి నరసింహరావుమాట్లాడుతున్న సమయంలో ఎంపీటీసీ దొరబాబు కలుగచేసుకుని ప్రతి గ్రామంలో బెల్షాపులు నిర్వహిస్తున్న ఎందుకు

పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై ఎక్సైజ్ అధికారిపై ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే తొండవరం, వాకలగరువు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఉన్న ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. సమావేశంలో తాగునీటి టిన్ తో ఎంపీటీసీ దొరబాబు నిరసన తెలిపారు. అలాగే మండలంలోని పలు చోట్ల అర్హులకు ఇళ్ళ పట్టాలు మజూరు చేయ్యలేదని తహసీల్దార్ టి.మంగతాయారును ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు అడిగిన సమస్యలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎంపీటీసీలు, సర్పంచ్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

కులధృవీకరణ పత్రాల మంజూరులో రెవిన్యూ అధికారులు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీఆర్వోలు సచివాలయాల్లో అందుబాటులో ఉండటంలేదని, సర్టిఫికెట్ల

కోసం లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు. దీంతో సమావేశం కొద్దిసేపు రసాభసాగా మారింది. ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మాట్లాడుతూ వాకలగరువు, తొండవరం గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యతో పాటు స్మశాన వాటికకు స్థలాన్ని సేకరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ టి. మంగతాయారు, జట్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, ఎంపీటీసీలు, సర్పంచ్లు, సొసైటీ అధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోటీలో ఎవరున్నా కలిసే పనిచేస్తాం....

## - పిఠాపురం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

**పిఠాపురం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :**

రానున్న ఎన్నికల్లో పిఠాపురం నుంచి పోటీకి తెలుగుదేశం జనసేన సమన్వయంలో టిక్కెట్టు అధిష్టానం ఎవరి కేటాయించిన కలిసే పని చేస్తామని పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. శుక్రవారం ఆయన జనసేన నియోజకవర్గ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. తొలిత స్థానిక జగ్గయ్య చెరువు నుండి నియోజకవర్గ ఇన్చార్జ్ తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన సైనికులు, వీర మహిళలు, నాయకులు, కార్యకర్తలు టిడిపి సమన్వయ నాయకులు కార్యకర్తల నడుమ భారీ బైక్లతో నూతన పార్టీ కార్యాలయం ప్రారంభానికి ర్యాలీగా బయలుదేరారు. ర్యాలీ ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయ, ప్రభుత్వ ఆసుపత్రి, ఉప్పాడ బస్టాండ్ సెంటర్, కోటగుమ్మం, చర్చి సెంటర్, బస్ కాంప్లెక్స్ సెంటర్ల వరకు సాగింది. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల నూతన పార్టీ కార్యాలయానికి నాయకులతో కార్యకర్తలతో చేరుకుని ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన తెలుగుదేశం సమన్వయం లో పిఠాపురం నియోజకవర్గానికి అధిష్టానం టిక్కెట్టు ఎవరికి కేటాయించిన కలిసే పని చేస్తామని ఎలాంటి రాగద్వేషాలకు తావివ్వమని జనసేన తెలు గుదేశం అధికారానికే కృషి చేస్తామన్నారు. జనసేన పార్టీలోకి ఒక్కొక్కరిగా వచ్చి చేరుతున్నారని కొత్త వారి రాకతో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీని ఇచ్చేది జనసేన తెలుగుదేశం సమన్వయములో పిఠాపురం నియోజకవర్గం మాత్రమే అన్నారు. అలాగే జనసేన పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి ప్రారంభోత్సవానికి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి కిషోర్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి తోలేటి శిరీష, పిల్లా రమ్య జ్యోతి, డాక్టర్ పిల్లా శ్రీధర్, చెల్లుబోయిన సతీష్, వెంకే వెంకటేష్, దానం లాజరు బాబు పర్ల రాజా, తెల్లగాంశెట్టి వెంకటేశ్వరరావు, బండి ఏసు, భవిరిశెట్టి రాంబాబు, జ్యోతుల సతీష్ వేనుగొండ అమ్మాజీ కొల్లా దుర్గ, ఎంపీటీసీ పిల్లా సునీతమ్మ నాయకులు కార్యకర్తలు అభిమానులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కాపు సద్భావన సంఘం కార్తీక వనసమారాధన వాయిదా

**కాకినాడ రూరల్, డిసెంబరు 8(ప్రభాతవార్త):**

కాకినాడ కాపు సద్భావన సంఘం , కాపునాడు ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ ఆదివారం నిర్వహించే కార్తీక వన సమారాధన వాయిదా వేస్తున్నట్లు కాపు సద్భావన సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. వాసిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను కారణంగా భారీ వర్షా ల వల్ల శుభం కాపు కళ్యాణ మండపం ప్రాంగణమంతా నీటితో నిండిపోవడం వల్ల వాయిదా వేస్తున్నామని తెలిపారు. రైతు సోదరులందరూ తుఫాను కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాతావరణం అనుకూలించిన పిమ్మట కాపు వనభోజనాల తేదిను ఖరారు చేయడం జరుగుతుందన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# జ్ఞాన విస్తృతితో పాటు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే క్విజ్

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా**

**కాకినాడ కలెక్టరేట్ డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**

జ్ఞాన విస్తృతితో పాటు, ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే క్విజ్ పోటీలలో విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొవాలని జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా కోరారు. ధీరూభాయి అంబానీ జయంతి పురస్కరించి రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం స్థానిక అంబేత్కర్ భవన్ ఆడిటోరియంలో పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో 9,10 తరగతులు చదువుతున్న సుమారు 600 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్విజ్, వక్తృత్వం, డ్రాయింగ్ వంటి పోటీలలో పాల్గొనడం విద్యార్థులలో మేథో వికాసానికి దోహదం చేయడంతో బాటు, భావి జీవితంలో చైతన్యంతో ముందుకు సాగేందుకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుదని తెలిపారు. ఇటువంటి పోటీల్లో జిల్లాలోని విద్యార్థులు అందరూ తప్పని సరిగా పాల్గొవాలని ఆమె కోరారు. సామాజిక సేవా దృక్పధంతో ఈ పోటీలు నిర్వహించిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సంస్థను, పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహించిన ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ అభినందలు తెలియజేశారు. పోటీలలో విజేతలుగా నిలిచిన శ్రీనగర్ అడ్వాన్సు పౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు మహ్మద్ జైనుల్ అభిదిన్, సమరీన్ ఫాతిమాలకు లాప్ టాప్ లను, రన్నర్స్ గా నిలిచిన ఉండూరు జడ్పి ఉన్నతపాఠశాల విద్యార్థులు ఆర్.దేవిశ్రీ, ఆర్.సాత్విక లకు టాబ్ లను, మరో 5 పాఠశాలల విద్యార్థులకు సైకిళ్లను రిలయన్స్ సంస్థ సైట్ హెడ్ అక్షయ భక్షి, సిఎస్ఆర్ హెడ్ పోతాప్రగడ సుబ్రమణ్యం అందజేశారు.



# వనభోజనాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**-డి.ఎస్.పి అంబికా ప్రసాద్**

**అమలాపురం రూరల్ డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**

అమలాపురం పట్టణం, అమలాపురం సబ్ డివిజన్ లో గల మండలాల్లో రేపటినుండి రాబోయే రోజులలో వివిధ సామాజిక వర్గాలపరంగా తలపెట్టినటువంటి , ఇతర వర్గాల వారీగా నిర్వహించబోవు కార్తీక వన భోజనరూరల్ సమారాధన కార్య క్రమాల నిర్వాహకులకు అమలాపురం డిఎస్పీ అంబికా ప్రసాద్ పలు సూచనలు చేశారు.కార్తీక వనభోజనాలు లేదా వన సమారాధనల కార్యక్రమాలలో అశ్లీల డాన్సులు కార్యక్రమాలు, జూద క్రీడలు వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు తావివ్వవద్దు.ఇతర వ్యక్తులను లేదా వర్గాలను రెచ్చగొట్టే విధంగా ఉండేటటువంటి పోస్టర్లు, ఫ్లెక్సీలు, సోషల్ మీడియా పోస్టింగులు వంటివి పెట్టడం చేయ వద్దు.ఏవైనా ఉపన్యాసాలు ఇస్తున్నప్పుడు ఇతర వ్యక్తుల / వర్గాల మనోభావాలను, కించపరిచే విధంగాను, రెచ్చగొట్టే విధంగా గాను మాట్లాడ వద్దు.

పెద్ద సంఖ్యలో వచ్చే వారి సౌలభ్యం కోసం, వారి వాహనాల కోసం తగిన పార్కింగ్, ట్రాఫిక్ మేనేజ్మెంట్ వంటి భద్రత ఏర్పాట్లు చేసుకోవడం కోసం తగిన వాలంటీర్లు లేదా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలి.మోటార్ సైకిళ్ళు, మోపెడ్ ల యొక్క సైలెన్సర్లు తీసివేయడం, మోడీఫైడ్ సైలెన్సర్లు పెట్టడం తద్వారా పెద్దగా శబ్దాలు చేస్తూ నడపడం వంటివి చేస్తే అటువంటి వాటిని సీజు చేయడం వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ హెచ్చరించారు. పెద్దగా శబ్దాలు చేస్తూ డీజేలు వంటివి పెట్టి రోడ్లపై బహిరంగ స్థలాలలో ఊరేగింపులు చేయడం వంటి వాటికి అనుమతి లేదన్నారు.సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఉత్తర్వులు నెలాఖరు వరకు అమల్లో ఉన్నాయి అన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.సంప్రదాయం బద్ధంగా నిర్వహించే కార్యక్రమాల్లో పై విధమైన సూచనలు పాటించి ఎప్పటిలాగే శాంతి భద్రతల నిర్వహణలో పోలీసు వారికి సహకరించాలని డి.ఎస్.పి. అంబికా ప్రసాద్ అన్నారు.

# ఆత్రేయపురం శివాలయంలో ఘనంగా అభిషేకాలు, లక్ష పత్రి పూజ, కళ్యాణం.

**ఆత్రేయపురం, డిసెంబర్ 8( ప్రభాత వార్త )**

మండల కేంద్రమైన ఆత్రేయపురంలో 300 సంవత్సరాల కు పూర్వం నిర్మించిన పురాతన శివాలయంలో శుక్రవారం అత్యంత వైభవంగా శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రాజరాజేశ్వర స్వామి వారికి తెల్లవారుజాము నుంచి అభిషేకాలు, పూజలు, రాత్రి కళ్యాణం నిర్వహించారు. శివాలయాన్ని సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు పుల్లేటికుర్తి భాస్కర శర్మ, టీటీడీ వేద పండితులు వాడపల్లి జనార్ధన ఆచార్యులు పర్య వే క్షణలో పూజలు సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# రసాయన ఎరువులు కన్నా సేంద్రియ ఎరువులు మిన్న

## ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు

**గోకవరం డిసెంబర్ 8 ప్రభాత వార్త**

సేంద్రియ ఎరువులు పద్ధతి ద్వారా ప్రకృతి వ్యవసాయం చేయడం రైతులకు తక్కువ ఖర్చు, మంచి ఆహారం కాకుండా తుఫాన్ కారణంగా నష్టం జరగకుండా ఉంటుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ శాఖ జాయింట్ అధికారి మహబూబ్ వల్లి అన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి, ప్రకృతి వ్యవసాయానికి, రసానిక వ్యవసాయానికి రెండింటి మధ్య తేడాను డ్రోన్ కెమెరాతో సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రైతులు చాలా మొత్తంలో రైతులు నష్టపోయారని ఆయన అన్నారు. ప్రకృతి పద్ధతిలో వ్యవసాయం సాగు చేస్తే నేల సారాంశం పెరిగి పంటకు బలాన్నిస్తుందని అటువంటి పంట తుఫాన్ ప్రభావంతో దెబ్బ తినకుండా ఉంటుందని అన్నారు. ప్రకృతి పద్ధతి ద్వారా వ్యవసాయం చేయడం రైతులకు ఎంతో లాభం తక్కువ ఖర్చుతో కూడా సాగు చేసుకుంటున్నారని అన్నారు. ప్రతి రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా వ్యవసాయాలు చేసివారు ఆరోగ్యంతో పాటు నేలసారసాన్ని కూడా కాపాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పకృతి ఫామింగ్ అసోసియేట్ ప్రగడ వెంకట సాయి గౌతమ్,జిల్లా జూనియర్ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ, మండల ప్రకృతి వ్యవసాయ అధికారి లగుడు దేవి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఇల్లపు శివ సోమేశ్వరి, వానపల్లి సౌజన్య, జాజుల సూర్య కుమారి, ఆకుల దొరబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బాబన్న ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏ ఈ ఎల్ సి ఏజెన్సీ ఫీల్డ్ క్రిస్మస్

**గోకవరం డిసెంబర్ 8ప్రభాత వార్త**

గోకవరం మండలం మల్లవరం సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చ్ లో సిహెచ్ లూథర్ ఫ్రెడ్రిక్(బాబీ అన్నా) ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏ.ఈ.ఎల్. సి ఏజెన్సీ ఫీల్డ్ క్రిస్మస్ శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమమునకు తూర్పుగోదావరి సినడ్ భిషప్ రెవరెండ్ డాక్టర్ ఏ శామ్యూల్ రాజు అధ్యక్షత వహించినారు.వారు మాట్లాడుతూ గోకవరం మండలంలోనే ప్ర ప్రధముగా మారుమూల ప్రాంతమైన మల్లవరం గ్రామంలో ఏ ఈ ఎల్ సి ఏజెన్సీ ఫీల్డ్ క్రిస్మస్ జరుపుకోవడం చాలా ఆనందదాయంగా ఉన్నదని, ప్రపంచమంతటా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని.క్రిస్మస్ అంటే క్రీస్తును ఆరాధించడం అని, ఆయనను ఆరాధించువారు ఆత్మతోను,సత్యముతోను ఆరాధించవలెనని,ఏసు జననం నకు సంబంధించిన అనేక మర్మములతో కూడిన వాక్య సందేశం అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఏ ఈ ఎల్ సి సీనియర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ సిహెచ్.ఎస్.టి. కృపారావు,ఏ ఈ ఎల్ సి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ సిహెచ్ మాణిక్యాలరావు మాట్లాడుతూ ఏజెన్సీ ఫీల్డ్ లో సుమారుగా 30 సంఘాలు ఉన్నాయని, యాజకుల శ్రేయస్సుకు, సంఘ పరిచర్యకు సినడ్ తరపున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని,కూడి వచ్చిన మీ అందరికీ ఈస్ట్ గోదావరి సినడ్ పక్షంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమము దేవునికి మహిమ కరముగా, మనందరికీ ఆశీర్వాదకరంగా జరగడానికి సహకరించిన స్థానిక పేరిష్ పాస్టర్ రెవరెండ్ మాండ్రు దాసు,పేరిష్ డెలిగేట్ యాళ్ళ రవి విజయ్ కుమార్,ట్రెజరర్ యాళ్ళ అబ్రహం పాల్,పిసిసి మెంబర్స్ కు,స్త్రీల సమాజం వారికి,యూత్ వారికి,సండే స్కూల్ పిల్లలకు దేవుని పేరట వందనాలు,కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏజెన్సీ ఫీల్డ్ పాస్టర్లు,పాస్టరమ్మలు,సి. ఆర్ లు,పేరిష్ డెలిగేట్స్, భారీ సంఖ్యలో సంఘస్తులు పాల్గొన్నారు



# క్రీడల ద్వారా శారీరక దృఢత్వం పెంపొందించు కోవాలి...ఎమ్మెల్యేలు

**మామిడికుదురు.డిసెంబరు08 ప్రభాతవార్త.**

విద్యార్థులతో పాటు, ప్రతీ ఒక్కరూ క్రీడల ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించు కోవాలని రాజోలు, పి.గన్నవరం ఎమ్మెల్యేలు రాపాక వరప్రదరావు,కొండేటి చిట్టిబాబు లు పేర్కొన్నారు.శుక్రవారం మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుసుమ వనజకుమారి అధ్యక్షతన జరిగిన ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరిక నిర్మూలన జరగాలంటే ప్రతీ ఒక్కరికీ విద్య అవసరం అన్నారు. ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమంలో క్రీడలపై ఆసక్తి ఉన్న ప్రతీవారు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.అనంతరం క్రీడా సామాగ్రిని గ్రామ సర్పంచ్లు, సచివాలయ సిబ్బందికి అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు, రాజోలు ఎఎంసి చైర్మన్ జి.రోజా రమణి,ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, పిఏసీఎస్ చైర్మన్ కటకంశెట్టి ఆదిత్యకుమార్, స్థానిక సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, రాజోలు, పిగన్నవరం మండల పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి భగవాన్, కొమ్ముల రాము,సూరిశెట్టి బాబి,ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్, సర్పంచ్లు చుట్టుగుల్ల లక్ష్మి,బళ్ళ శ్రీనివాస్,ఎంపీటీసీలు,గ్రామ కార్యదర్శిలు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం

**-హెచ్.ఎం.సుధా మాధురి**

**గండేపల్లి డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం మల్లేపల్లి హై స్కూల్ ఆవరణలో నాలుగు గ్రామ సంఘాల పరిధిలో వివోఎ ల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు జి సుధా మాధురి అధ్యక్షతన విద్యార్థులచే బాల్యవివాహాల నిర్మూలద్దాం, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సుధా మాధురి మాట్లాడుతూ జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమం డిసెంబర్ 25 వరకు జరుగుతుందని అన్నారు. బాల్యవివాహాలు జరగడం ద్వారా రక్తహీనత ఏర్పడి అనేక అనర్థాలకు దారి తీస్తుందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సున్నిత మనస్కులు..వివాదరహితులు..









**ఆధ్యాత్మిక చింతకులు..**

**ఆత్మహత్యకు పాల్పడ్డ వారి బంధువుల ఆచూకి గాలింపు..**

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**

ఉత్తరప్రదేశ్ లోని వారణాసి లో ఆత్మహత్య కు పాల్పడిన కుటుంబ నేపథ్యం గుండె తరుక్కుపోతుంది. వీరి జీవన విధానం తెలిసిన వారి మనసు కలిచి వేస్తుంది. కుటుంబ యజమాని గుండవరపు కొండ అడ్డతీగల కు చెందిన వారు.వీరి కుటుంబం విశాఖ పట్నం వలస వెళ్ళింది. సుమారు 26 ఏళ్ల క్రితం కొండ వివాహం చేసుకొని మండపేట వచ్చాడు. ఇక్కడే మెకానిక్ గా జీవితం ఆరంభించారు. పల్సర్ బైక్ మరమ్మతులు చేపట్టడంలో దిట్ట. వీరికి ఇద్దరు కుమారులు వారు మండపేట లోనే జన్మించారు. ఇక్కడే చదువుకున్నారు. వీరు తొలుత ధర్మ గుండం చెర్వు, తర్వాత విజయలక్ష్మి నగర్, పెద్ద కాల్వ వద్ద , గాంధీనగర్ ఇలా పలు చోట్ల అద్దె ఇళ్లల్లో నివసించే వారు. ఇటీవల సప్తగిరి ఏరియాలో ఇల్లు అద్దెకు తీసుకుని సామాన్లు అందులో ఉంచారు. ఈ ఏడాది వినాయక చవితి కి తీర్థ యాత్రలకు బయలుదేరి వెళ్లారు. పెద్ద కుమారుడు రాజేష్ విజయ మహల్ సమీపంలో ఉన్న ద్విచక్ర వాహనాల ఫైనాన్స్ సంస్థ వెహికిల్ కన్సల్టెంట్స్ లో గుమస్తాగా పనిచేసేవాడని స్థానికులు తెలిపారు. ఈ సంస్థలో రూ 6.50 లక్షలు రాజేష్ వాడుకున్నారని చెబుతున్నారు. పెద్దల సెటిలమెంట్ ప్రకారం నెలకు 50 వేలు చెల్లించాలని నిర్ణయించారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అప్పు తీర్చే దారి లేక మానసికంగా కృంగి పోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మండపేట మోటర్ సైకిల్ మెకానిక్స్ యూనియన్ అధ్యక్షుడు అవంతి శ్రీను మాట్లాడుతూ తమ యూనియన్ లో కొండ 20 ఏళ్ళు గా సభ్యులు గా ఉన్నారని చెప్పారు. ఎంతో సౌమ్యంగా ఉండేవారని చెప్పారు. ఇద్దరు కుమారులు చాలా మంచి వారని, సున్నితమైన మనస్తత్వం ఉన్నవారిని పేర్కొన్నారు. ఎక్కువగా ఆధ్యాత్మికంగా గడిపే వారన్నారు.తరచు పుణ్యక్షేత్రల దర్శనం కు వెళ్ళేవారని తెలిపారు. ఈ నేపథ్యంలోవినాయక చవితి కి ఇక్కడ నుండి వెళ్లిన వారు ఇక తిరిగి రాని లోకాలకు వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా మండపేట లో వీరి బంధువులు, స్నేహితులు లేకపోవడంతో వీరి కుటుంబ వివరాలు తెలియడం లేదు. పోలీసులు బంధువులు ఆచూకీ కోసం విశ్వ ప్రయత్నం చేస్తున్నారు. ఏజెన్సీలోని అడ్డతీగల లో కొండ అమ్మమ్మ ఉందన్న సమాచారం తో ఆమె ను పోలీసులు విచారించారు.95 ఏళ్ళ వృద్ధురాలు కావడంతో కొండ ఇక్కడికి రాలేదని చెబుతోందని పోలీసులు తెలిపారు. విశాఖపట్నం, ఉత్తరాంధ్ర జిల్లాలలో వీరి బంధువులు కోసం పోలీసులు వేదుకుతున్నారు.

# ఎమ్మెల్యే చంటిబాబు దంపతులు మహా చండీయాగం

**జగ్గంపేట డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు సతీమణి వేణి దంపతులు మహా చండీయాగాన్ని నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణలతో జగ్గంపేట పార్టీ కార్యాలయంలో లక్ష్మీ గణపతి పూజ, మహా చండీయాగం, పూర్ణాహుతి ,పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని గండేపల్లి, కిర్లంపూడి, జగ్గంపేట, గోకవరం మండలాలకు చెందిన వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మట్టి శివలింగాల తయారీ ప్రారంభించిన జ్యోతుల నెహ్రూ దంపతులు,

**జగ్గంపేట డిసెంబర్ 8 (ప్రభాతవార్త)**

జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహించడానికి జ్యోతుల నెహ్రూ, నిర్ణయించ తలపెట్టారు. రెండవ రోజు శుక్రవారం విగ్రహాల తయారీ కార్యక్రమం జ్యోతుల నెహ్రూ శ్రీమతి మణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి మట్టి శివలింగాల తయారీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహిస్తున్నామని ప్రతిరోజు ఇర్రిపాక శివాలయం వద్ద మట్టి శివలింగాల తయారీ కార్యక్రమం జరుగుతుందనిఈ మట్టి శివలింగాల తయారీలో యావన్మంది భక్తులు ప్రతిరోజు పాల్గొని కోటి మట్టి శివలింగాల తయారీలో భాగస్వాములై ఆ పరమశివుడి కృపకు పాత్రులు అవుతారని ఈ దైవ కార్యక్రమానికి మట్టి శివలింగాల తయారీకి మీ అందరి సహాయ సహకారాలు కావాలని జ్యోతుల నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు, తూము కుమార్, కుర్ల చినబాబు, బస్వా సూర్యప్రకాశరావు, గుడాల రాంబాబు, గొల్లపల్లి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**జిల్లా బీజేపీ అధ్యక్షుడు యళ్ల దొరబాబు, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజి వేమ**

**కొత్తపేట రూరల్ డిసెంబర్ 8 (ప్రభాతవార్త):**

తుపాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యనందం ఆధ్వర్యంలో గురువారం కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో నష్టపోయిన పొలాలను బీజేపీ అధ్యక్షుడు యళ్ల దొరబాబు, రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యజి వేమ బీజేపీ నాయకులు కార్యకర్తలు తో కలసి రైతులను తో మాట్లాడి వారి సమస్యలను విని తుఫాన్ వల్ల నష్టపోయిన పొలాలను పరిశీలించారు. అనంతరం యాళ్ల దొరబాబు, వేమ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడ్డ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మన జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి అని దీనివల్ల రైతులకు పంట చేతికి వస్తుందన్న సమయంలో ఈ అకాల వర్షాల వల్ల తీవ్ర నష్టాలను ఎదుర్కొంన్నారని తెలిపారు. తుఫాను వల్ల అధికవర్షాలు,వీదురు గాలులకు అరటి చెట్లు, కూరగాయల పాదులు,బొప్పాయి తోటలు పడిపోయి కోనసీమ రైతుల ఇబ్బందులు పడుతున్నారని అలాగే అధిక దిగుబడి వస్తుందన్న ఆశతో ఉన్న రైతులకు మూలిగేనక్క మీద తాడికాయి పడినట్లు ఈఅకాల వర్షం వల్ల కొంతమేర కోతలు పూర్తవ్వక,పూర్తి స్థాయిలో ధాన్యం కల్లాలపై ఉండడంతో తడిసి ముద్దయి తేమ శాతం ఎక్కువ ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం తేమశాతం ఉన్న రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెట్టకుండా అలాగే వ్యవసాయ మార్కెట్ల ద్వారా గిట్టుబాటు ధర తగ్గకుండా ధాన్యం కొనేలాగా చర్యలు తీసుకోవాలి. ఏ విధమైన ఇబ్బందులు లేకుండా రైతులు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మోక సుబ్బారావు, రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ,నియోజకవర్గ కన్వీనర్ అయినవెల్లి సత్తిబాబు,జిల్లా కార్యదర్శి గొలకోటి వెంకటేశ్వరరావు,%౦ఎ% మోర్చా జిల్లా కార్యదర్శి బల్ల రాజు,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఇళ్ల పల్లంశెట్టి, మండల బీజేపీ అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి,ఆలమురు మండల అధ్యక్షుడు నాగిరెడ్డి స్వామి,అంబర్కన సుధాకర్ రైతులు గుమ్మడి రాజు,బద్రి వెంకటేశ్వరరావు, నరహరి శెట్టి ప్రసాద్ ,మెడిద వెంకటేశ్వరరావు,మిగిలిన రైతులు వాళ్ళు నష్టపోయిన పంటల గురించి బీజేపీ నాయకులు కి వివరించారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## సిఎం విద్యుత్ సమీక్షపై నాకు సమాచారం లేదు

**టిఎస్ ట్రాన్స్‌కో, జెన్కో సిఎండి ప్రభాకర్‌రావు**

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్‌కు సంబంధించి ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశంపై తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని టిఎస్ ట్రాన్స్‌కో, జెన్కో సిఎండి పదవికి రాజీనామా చేసిన డి ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు.

ఈ మేరు శుక్రవారం ఈ విషయాన్ని మీడియాకు తెలుపుతూ విద్యుత్‌పై సమీక్షా సమావేశానికి ముఖ్యమంత్రి పిలిస్తే వెళ్లకుండా ఎందుకు ఉంటానని అన్నారు. నన్ను పిలిస్తే కచ్చితంగా సమావేశానికి హాజరవుతానని వెల్లడిం చారు. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం నుండి కాని, విద్యుత్ శాఖ నుంచి కానీ తనకు ఎలాంటి ఆహ్వానం రాలేదని తేల్చిచెప్పారు. తనను ఎవరూ కూడా సంప్రదించ లేదని ప్రభాకర్‌రావు పేర్కొన్నారు.

## వనపర్తి రైతుకు మిలియనీర్ ఫార్మర్ అవార్డు ప్రదానం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రైతుకు మిలియనీర్ ఫార్మర్ అవార్డు లభించింది. పర్యావరణానికి ప్రమాదం లేకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన రాష్ట్రంలోని వనపర్తికి చెందిన రైతు రవిసాగర్‌కు మిలియనీర్ ఫార్మర్ అవార్డు- 2023ను ప్రదానం చేశారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐసీఏర్), కృషి జాగరణ్ సంస్థల తరపున దేశ రాజధాని ఢిల్లీల్లో ప్రారంభమైన వ్యవసాయ పరి శోధనా సదస్సులో గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవారత్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి సదాశివ ఆయనకు ఈ అవార్డును అందచేశారు. ఈ అవార్డు పరిశీలనకు తన పేరును కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పంపారని ఈ సందర్భంగా రైతు రవికుమార్ వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీలో భాగంగా ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు.

# భారీగా పడిపోయిన విద్యుత్ డిమాండ్

**171 మిలియన్ యూనిట్లకు తగ్గిన వినియోగం**

**కరెంట్ వాడకంపై మిచౌంగ్ తుపాను ప్రభావం**

**వచ్చేవారం 250 మిలియన్ యూనిట్లకు పెరిగే అవకాశం**

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్‌కు డిమాండ్ దారుణంగా పడిపోయింది. మౌచాంగ్ తుపాను ప్రభావంతో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తగ్గడంతో ఆ మేరకు కరెంటు వినియోగం కూడా తగ్గింది. గత వారం 230 మిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్ వాడకం రికార్డయింది. అది ఈ బుధవారం నాటికి 171.353 మిలియన్ యూనిట్లు (8970 మెగా వాట్లు)కు విద్యుత్ డిమాండ్ తగ్గిపోయింది. మౌచాంగ్ తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గత మూడు రోజులుగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా తగ్గింది. ఈ నెల 2వ తేదీన 205.441 మిలియన్ యూనిట్ల (9993 మెగావాట్లు) వరకూ విద్యుత్‌కు డిమాండ్ ఉండగా, తుపాను కారణంగా అది 6వ తేదీ నాటికి 171.353 మిలియన్ యూనిట్లు (8970 మెగావాట్లు)కు భారీగా తగ్గుదల నమోదైంది. 3వ తేదీన 192.573 మిలియన్ యూనిట్లు (9839 మెగావాట్లు), 4వ తేదీన 192.698 మిలియన్ యూనిట్లు (10264 మెగావాట్లు, 5వ తేదీన 172.251 మిలియన్ యూనిట్లు (9079 మెగావాట్లు) మేర తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం జరిగింది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాలతో పాటు, తగ్గుముఖం పట్టిన ఉష్ణోగ్రతలకు తోడు, చలి పెరుగుతుండటం వంటి వాతావరణ పరిస్థితుల కారణంగా గృహ, వ్యవసాయ రంగాల్లో విద్యుత్ డిమాండ్ చాలా తక్కువగా ఉంది. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలను పరిగణలోకి తీసుకుంటే ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 22.3 డిగ్రీలు ఉండగా, కనిష్ఠంగా 19.2 డిగ్రీలుగా నమోదైంది. అలాగే భద్రాచలంలో గరిష్ఠంగా 23.6 డిగ్రీల నుండి 21.5 డిగ్రీలు, హాకీంపేట్‌లో 25 డిగ్రీల నుండి 19.3 డిగ్రీలు, దుండిగల్‌లో 25.3 డిగ్రీల నుండి 20.1 డిగ్రీలు, హన్మకొండలో 21.5 డిగ్రీల నుండి 18.5 డిగ్రీలు, హైదరాబాద్‌లో 26.5 డిగ్రీల నుండి 20.4 డిగ్రీలు, ఖమ్మంలో 23.4 డ్లిగ్రీల నుండి 20 డిగ్రీలు, మహబూబ్‌నగర్లఓ 30 డిగ్రీల నుండి 20.3 డిగ్రీలు, మెదక్‌లో గరిష్ఠంగా 24.2 డిగ్రీలు ఉండగా, కనిష్ఠంగా 17.3 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ కొరత ఎక్కడా లేదని, పూర్తి స్థాయిలో సరఫరా చేస్తున్నట్లు విద్యుత్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలైన డిస్కంలు తమ సొంత వనరులు, సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల నుండి అన్ని రంగాలకు విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాయి. అయిత ఈ నెల రెండో వారంలో యాసంగి సీజనుకు సంబంధించిన నాట్లు పుంజుకుంటే వ్యవసాయ రంగంలో భారీగా విద్యుత్ వినియోగం మళ్లీ పెరిగే అవకాశం ఉంటుందిన అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు విద్యుత్ డిమాండ్ 192 మిలియన్ యూనిట్లుగా ఉంది. యాసంగి నాట్లు వేగవంతం అయితే ఇది 250 మిలియన్ యూనిట్లకు పైగా చేరుకునే అవకాశం ఉన్నట్లు లెక్కగడుతున్నాయి. వాస్తవానికి జనవరి, ఫిబ్రవరి నెలలో ఇది 300 మిలియన్ యూనిట్లను చేరుకునే వీలుందని విద్యుత్ అధికారవర్గాలు ముందస్తు అంచనాలు వేస్తున్నాయి. మొత్తం మీద ఈ నెల 11వ తేదీ నాటికి గరిష్ఠ డిమాండ్ 10264 మెగావాట్లకు చేరుకునే వీలుందని అంటున్నాయి.

## టెండర్ ఆఫర్ సస్పెండ్ చేసిన హైకోర్టు

**ఆయిల్‌ఫెడ్‌కు న్యాయసంకటం.. సమాఖ్య నిర్ణయాలపై రైతులు ఆగ్రహం**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌లో సంక్షోభం తారాస్థాయికి చేరుకుంటున్నది. పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సమాఖ్య పిలిచిన టెండర్‌లో "ఎల్-1" గా నిలిచిన జాఫ్రో కంపెనీకి టెండర్ ఉత్తర్వులు ఇవ్వకుండా., 22.11.2023 తేదీన అధిక ధరకు కోడ్‌చేసిన వారికి అనుకూలంగా ఇచ్చిన "ఎక్సెప్టెన్సీ అప్రూవల్" ని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం "తాత్కాలికంగా సస్పెండ్" చేయడంతో ఫెడరేషన్ న్యాయసంకటంలో చిక్కుకున్నది. ఎల్-1 గా నిలిచిన వారు రూ.100కోట్ల చిల్లరకు పనులు చేస్తామంటే., ఎల్-2 లో ఉన్నవారు రూ.114 కోట్లన్నారు. తీరా టెండర్ ఓపెన్ చేశాక ఎల్-1 గా రూ.114కోట్లకు ముందుకు వచ్చినవారు "తూచ్..మేం కూడా రూ.100కోట్లే" అంటూ ప్లేటు తిప్పడంతో సమస్య మొదలయింది. ఎల్-1 కంపెనీ దీనిపై ఇంతకుముందే హైకోర్టుని ఆశ్రయించగా దశలవారీ "స్టేటస్‌కో" విధించిన సంగతి తెలిసిందే. ఐతే ఓపక్క ఈ తంతు సాగుతుండగానే 22.11.2023 తేదీన "ఎల్-2" వారు తాము తక్కువకి చేస్తామని ఇచ్చిన ఆఫర్ లెటర్ ఆధారంగా ఆయిల్‌ఫెడ్‌వారు ఎక్సెప్టెన్సీ అప్రూవల్ ఇచ్చేశారు. దీనిపై ఎల్-1 కంపెనీ తిరిగి న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.

## నా రాజకీయ ప్రస్థానంలో కొడంగల్‌కు, మల్కాజ్‌గిరికి సమప్రాధాన్యత

**మల్కాజ్‌గిరి ప్రజలకు సిఎం రేవంత్ బహిరంగ లేఖ**

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నా రాజకీయ ప్రస్థానంలో కొండగల్‌కు ఎంతటి ప్రాధాన్యత ఉందో, మల్కాజ్‌గిరికి అంతే ప్రాధాన్యత ఉంది. నన్ను దేశానికి పరిచయం చేసిన ఘనత మల్కాజ్‌గిరి ప్రజలదే. ఏ విశ్వాసంతో, ఏ అభిమానంతో నన్ను గెలిపించారో ఐదేళ్ళు మీరు ఆశించిన ప్రశ్నించే గొంతుగా ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేశాను. విస్తృత బాధ్యతల నేపథ్యంలో వ్యక్తిగతంగా కొన్నిసార్లు అనుకున్నంత సమయం ఇవ్వలేకపోయి ఉండొచ్చు.

అలాంటి సందర్భంలో నాకు పరిస్థితిని మీరు సహృదయంతో అర్థం చేసుకున్నారు. తల్లి తన బిడ్డను దేశ రక్షణ కోసం పంపినట్టు నన్ను మీరు తెలంగాణ రక్షణ కోసం గెలిపించి పంపారు. ఇన్నాళ్ళు ఆ బాధ్యతను త్రికరణశుద్ధిగా నిర్వర్తించానని భావిస్తున్నాను. మల్కాజ్‌గిరి ప్రజలకు పేరు పేరునా ప్రత్యేక ధన్యావాదాలు .ఐదేళ్ళే కాదు ఇక మీతో నా అనుబంధం నా గుండేల్లో మీ స్థానం శాశ్వతం. మల్కాజ్ గిరికి ఎప్పటికి రుణపడి ఉంటాను. నాడు మీరు పోసిన ఊపిరి నా చివరి శాస్వస వరకు తెలంగాణ ఉజ్వల భవిత కోసం తపిస్తూ ఉంటుంది అంటూ పార్లమెంట్ సభ్యత్వానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ తన లోక్‌సభ సభ్యత్వంకు రాజీనామా చేశాక మల్కాజ్‌గిరి ప్రజలకు లేఖ రాశారు.

# అడ్డాకూలి మహిళలే టార్గెట్!

**వెలుగుచూసిన సైకోకిల్లర్ అరాచకాలు..**

**వీడిన అదృశ్యమైన మహిళ హత్య కేసు మిస్టరీ**

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ శేఖర్‌గౌడ్**



కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శేఖర్‌గౌడ్

**తాండూరు, డిసెంబరు 8, ప్రభాతవార్త :** అడ్డాకూలి మహిళలే టార్గెట్‌గా సైకో కిల్లర్ అరాచకాలు సృష్టించాడు. ఆధారాలు లేకుండా హత్యలు చేసేవాడు. ఎట్టకేలకు నిందితుడి అరాచకాలను తాండూరు పోలీసులు బయటపెట్టారు. గురువారం వెలుగులోకి వచ్చిన అదృశ్యమైన మహిళ హత్యకేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. హంతకున్ని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం తాండూరు డీఎస్పీ శేఖర్‌గౌడ్ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. తాండూరు ధన్గర్‌గల్లిలో నివాసముంటున్న సర్వాబీ(42) పట్టణంలో అడ్డాకూలిగా పనిచేసేది.

నవంబరు 29న తాండూరులోని శాంత్‌మహాల్ చౌరస్తాలో అడ్డమీదికి పని నిమిత్తం వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త మహమూద్ ఈ నెల 1న తాండూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసులు సీసీపుటేజీని పరిశీలించగా కూలీల అడ్డామీద ఉన్న సర్వాబీ అదేరోజు ధారూర్ మండలం అల్లీపూర్‌కు చెందిన కిష్టప్ప వెంట వెళ్లినట్లు గుర్తించారు. దాంతో నిందితుడు కిష్టప్పను అదుపులోకి తీసుకొని విచారించడంతో హత్య ఘటన వెలుగులోకి వచ్చింది.

నిందితుడు కిష్టప్ప సర్వాబీని ఓ గ్రామంలో పని ఉందని చెప్పి జహీరాబాద్ వైపు వెళ్లే బస్సులో వెంట తీసుకువెళ్లాడు. అనంతరం నిందితుడు ఆమెను తట్టేపల్లి అడవిలోకి తీసువెళ్లి ఆమె చీర కొంగుతోనే హత్యచేసి ఆమె వద్ద ఉన్న చైనాలు, మొబైల్ ఫోన్, రూ.1000నగదు తీసుకొని స్వగ్రామానికి వెళ్లిపొయినట్లు నిందితుడు నేరం అంగీకరించినట్లు డీఎస్పీ వెల్లడించారు. మహిళలను హత్యచేస్తూ సైకోగా వ్యవహరిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. గతంలో వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు, యాలాల, ధారూర్, తాండూరు పోలీస్‌స్టేషన్‌లో ఆరు హత్య కేసులు నమోదు కాగా, వీటిలో ఐదు కేసుల్లో ఆధారాలు లభ్యం కాకపోవడంతో కేసులను కొట్టివేసినట్లు వెల్లడించారు.

ఓ హత్య కేసులో 2021 నుండి 2023 వరకు జైల్లో ఉండి ఇటీవలే బయటకు వచ్చాడని తెలిపారు. ఇప్పటివరకు నిందితు డు చేసిన హత్యలకు ఎలాంటి ఆధారాలు లేనప్పటికి ఈసారి చేసిన హత్య కేసులో పక్కా ఆధారాలు సేకరించామని కేసు నమోదు చేశామని డీఎస్పీ శేఖర్‌గౌడ్ తెలిపారు.

# భవిష్యత్తులోనూ కాంగ్రెస్, సిపిఐ కలిసే ముందుకు

**ప్రజాసమస్యల కోసం ప్రజాదర్బార్ ప్రారంభించాం: మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంలో సీపీఐ సంపూర్ణ సహకారం, మద్దతు ఉన్నదని, భవిష్యత్ కూడా తాము కిసి ముందుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. విద్యార్థి ఉద్యమాల నుంచి తనకు కమ్యూనిస్టు పార్టీ విద్యార్థి సంఘాలతో అనుబంధం ఉన్నదని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యలను వింటామని, వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్న నేపథ్యంలో పొన్నం ప్రభాకర్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కె సత్యనారాయణతోపాటు సీపీఐ నాయకులను కలిసేందుకు శుక్రవారం హైదరాబాద్‌లోని మగ్ధూమ్ భవన్‌కు వచ్చారు. సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష, కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతోపాటు ఇతర నాయకులను కలిసి మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజా సమస్యలను చెప్పుకునేందుకు ప్రతిపక్ష నేతలు కలిసేందుకు కూడా అవకాశం లేదని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలను వినేందుకు ప్రజా దర్బార్‌ను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఉన్న అడ్డుగోడలను తొలగించామని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడబెట్టిన వనరులను ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఇద్దరు, ముగ్గురు వ్యక్తులకు అప్పగించేస్తోందని పొన్నం విమర్శించారు. 1999 సంవత్సరంలో తాను ఎన్ఎస్‌యూఐ నాయకునిగా ఉన్న సమయంలో ఏఐఎస్ఎఫ్‌తో కలిపి పనిచేశామని.. అనేక సమస్యలపై కలిసి ఉద్యమించామని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ విజయంతో రాష్ట్రంలో ప్రజాస్వామిక పునాది పడిందన్నారు.

కమ్యూనిస్టులు, కాంగ్రెస్ కలిసి ముందుకెళ్తామన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల ఆవలు, ఆశయాలను వమ్ము చేయకుండా కాపాడుకోవాలని సూచించారు. శాసనసభలో అన్ని కమ్యూనిస్టు పార్టీల తరపున, పీడిత, బాధిత అన్ని వర్గాల ప్రజల పక్షాన తాను నిర్మాణాత్మక సమకారాన్ని అందిస్తామని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత గట్టిగా అడుగుతామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని తెలిపారు. హుస్నాబాద్ కమ్యూనిస్టు పార్టీ బలంగా ఉన్నదని, తమ పార్టీ మద్ధతుతో పొన్నం ప్రభాకర్ విజయం సాధించారన్నారు. పొన్నం ప్రభాకర్‌లో పోరాటస్ఫూర్తి ఉన్నదన్నారు.

## దివ్యాంగులకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించాలి

**ఆ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవరెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఫ్రీ బస్ సౌకర్యాన్ని దివ్యాంగులకు కూడా వర్తింపచేయాలని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ కె వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యాన్ని అమలు చేయడాన్ని తాము అహ్వానిస్తున్నామన్నారు. అయితే ఇదే సమయంలో వెనుకబడిన వికలాంగులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా 4,016 రూపాయల పెన్షన్‌తోపాటు, పలు కార్యక్రమాలు అమలు చేసిందపి చెప్పారు. రాష్ట్రంలో 6 లక్షల మంది దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారని, వీరికి ఇప్పటికే 50 శాతం రాయితీతో బస్ పాస్ సౌకర్యం ఉందని తెలిపారు. వీరికి ఉచితంగా బస్ సౌకర్యం కల్పించినట్లయితే మరింత ఎదుగుదలకు అవకాశం ఉంటుదని తెలిపారు. ఎన్నికల మేనిఫేస్టోలో మహిళలతో పాటు, దివ్యాంగులకు ఫ్రీ బస్ సౌకర్యాన్ని కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుకు సిడబ్ల్యుసి అనుమతి లేదు

**కెసిఆర్ కమీషన్ కక్కుర్తితో ఆరు లక్షల కోట్లు చేశారు:**

**కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుకు సిడబ్ల్యుసి అనుమతి లేదని ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల కోటి ఇరువై లక్షల రూపాయల వరకు ఆర్థిక భారం పడిందని మేడిగడ్డ ప్రాజెక్టు అక్రమాలపై విచారణ జరపాలని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయడంతో నిజమైన తెలంగాణ వచ్చిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలన సమైక్యాంధ పాలన కంటే అధ్వాన్నంగా ఉండేదని ఆరోపించారు. నీళ్ళు నిధులు నియామకాల పేరిట ఉద్యమించి సంపాదించిన రాష్ట్రంలో గత దశాబ్దకాలంలో అనే లక్ష్యాలను సాధించలేక చతికిలపడేలా చేశారని దుయ్యబట్టారు. ఇంతకాలం కొనసాగిన నియం తృత్వ పాలనకు ప్రజలు కోరుకున్న మార్పే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటన్నారు. నాడు తెలంగాణ ఏర్పాటు సమయంలో అరవై వేల కోట్లు అప్పులు ఉంటే నేడు కెసిఆర్ కమీషన్ల కక్కుర్తికి రూ.6లక్షల కోట్లకు దాటిందని దుయ్యబట్టారు. ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరిట రూ.38వేల కోట్లకు జరగాల్సిన చేవెళ్ళ ప్రాణహిత ప్రాజెక్టుకు కోటి ఇరువై లక్షల రూపాయల వరకు ఆర్థిక భారం పడేలా కాళేశ్వరం నిర్మించారు. మనం కోరుకున్న తెలంగాణ ఇదా అనే రీతిలో బాధ కలిగించేలా కేసిఆర్ కుటుంబం పాలించిందనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డ కుంగిపోవడానికి సాంకేతిక లోపం నిర్మాణలోపం కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటి నిపుణుల బృందం కూడా చెప్పారు. సాంకేతిక అను మతులు కూడా సరిగా తీసుకోలేదు. కాళేశ్వరంపై జ్యుడిషల్ విచారణ చేయాలని ఆయన కోరారు. సిట్టింగ్ జడ్జీతో విచారణ జరపాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నేడు గాంధీభవన్‌లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి శనివారం గాంధీభవన్‌లో జరిగే సోనియాగాంధీ జన్మదిన వేడు కలకు హాజరుకానున్నారు. ఉదయం 9 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క సీనియర్ నాయకులు హాజరవుతారు. తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాలరాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్, విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు

## నూతన ప్రభుత్వం గీత కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలి

**రాష్ట్ర గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ**

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గౌడకులస్తులు, గీతకార్మికుల సమస్యలపై దృష్టి సారించాలని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాలరాజుగౌడ్, అన్నారు. ఈ మేరకు శుక్రవారం కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నూతన ప్రభుత్వానికి అభినంద నలు తెలిపారు.

గత పది సంవత్సరాల్లో కల్లు గీత వృత్తికి రక్షణ కరువైందని అనేక మార్లు ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి గౌడ్‌ల సమస్యలపై వినతిపత్రం సమర్పించడానికి ప్రయ త్నించినా అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకుండా దాటవేశారన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గౌడ కల్లు గీత సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నగౌడల సమస్య లను నూతన ప్రభుత్వం పరిష్కరించేందుకు కృషి చేయూలన్నారు. రోజురోజుకు తరుగుతున్న వృత్తిని ఆధునీకరించాలని వారు కోరారు. కల్లుగీత వృత్తిదారులకు ఐదువేల పెన్షన్, కల్లుగీత కార్పొరేషన్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గౌడ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, ప్రమాదంలో మరణించిన, తీవ్ర గాయాలపాలైన గీత వృత్తిదారులకు పది లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ప్రమాదాల నివారణకు సేఫ్టీపరికరాలు అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి సమావేశాలు.. అసెంబ్లీ వద్ద భారీ భద్రత

**శాసనసభ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు**

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో కొత్త సర్కారు ఏర్పాటయ్యాక తొలిసారిగా శనివారం నుంచి మూడు రోజుల పాటు జ రగనున్న అసెంబ్లీ సమావేశాలకు పోలీసు శాఖ భారీ భద్రత ఏర్పాటు చేసింది.

ఈ సమావేశాల్లో మొదట సిఎంగా బాధ్యతలు చేబట్టిన రేవంత్ రెడ్డి, ఆయన కేబినెట్‌లోని మంత్రులతో పాటు కేవలం అసెంబ్లీకి ఎంపికైన సభ్యుల ప్రమాణ స్వీకారంతో పాటు స్పీకర్ ఎన్నిక, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం వుంటుంది. మొదటి రోజున సభ్యుల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక, ఆ తరువాత రెండు రోజులు అధికార, ప్రతిపక్ష పార్టీల ప్రసంగాలు వుంటాయి. కాగా అసెంబ్లీ సమావేశాల కోసం పోలీసు శాఖ భారీ భద్రత చేట్టింది. అసెంబ్లీ బయట బారికేడ్లను ఏర్పాటు చేయసాగారు. అసెంబ్లీ లోపలికి ఎవరెవరు ఏ ఏ గేట్ల నుంచి వెళ్లాలనే దానిపై ఇ ప్పటికే పోలీసు అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు భద్రతా ఏర్పాట్లను సిటీ కొత్వాల్ సందీప్ శాండిల్యా సహా ఇతర ఉన్నతాధికారులు దగ్గరుండి పర్యవేక్షించసాగారు. సమావేశాల సమయంలో ఎవరు ధర్నాలు చేయడం లేదా, శాసనసభ వద్దకు దూసుకురాకుండా చూసేందుకు సాయుధ బలగాలను రంగంలో దించారు. ఇదే సమయంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు కూడా విధించారు.

## రేవంత్‌రెడ్డి, భట్టి, మంత్రులకు డికె అరుణ శుభాకాంక్షలు

**ఎన్నికల హామీలు నిలబెట్టుకుంటారని ఆకాంక్ష**

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులకు బిజెపి నాయకురాలు డికె అరుణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలుదిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.

**కార్గిల్ యుద్ధం జ్ఞాపకార్థం లడఖ్ నుంచి కన్యాకుమారి వరకు**

## హైదరాబాద్ బృందం సైకిల్‌యాత్ర

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 8, ప్రభాతవార్త:** సైక్లింగ్ వినియోగాన్ని ప్రోత్సహిం చాలనే ఉద్దేశ్యంతో నగరానికి చెందిన 13 మంది రైడర్స్ సైక్లింగ్ బృందం లడక్ నుంచి కన్యా కుమారి వరకు ఎంతో సాహసోపేతమైన సైకిల్ యాత్రను ప్రారంభించింది. లడక్ కార్గిల్ యుద్ధం జరిగి ఇరవై ఐదు సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా యుద్ధం జ్ఞాపకార్థంగా హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన 13 మంది రైడర్స్ నవంబరు నెల 21వ తేదీన లడక్ నుంచి సైకిల్ యాత్రను ప్రారంభించారు. శు క్రవారం ఉదయానికి ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌కు యాత్ర చేరుకుంది. లడఖ్ నుంచి కన్యాకుమారి వరకు 3800 కిలోమీటర్లు వరకు ప్రయాణం చేయవలసి ఉండగా ఇప్పటివరకు 2700 కిలో మీటర్లు సైక్లిస్టులు పూర్తి చేశారు. డిసెం బరు నెల 14వ తేదీ నాటికి ఈ సాహసోపేతమైన యాత్ర కన్యా కుమారికి చేరుకుంటుందని పాతబస్తీ ఘాన్సీబజార్‌కు చెందిన సైక్లిస్ట్ భావేష్ తాహెల్ తెలిపారు. ఈ యాత్రలో హైదరాబాద్ సైక్లిస్ట్ బృందం కెప్టెన్ రవీందర్ రెడ్డి, డాక్టర్ కె.నాగరాజు, బావేష్ తాహెల్, రాహుల్ కసానా, ప్రవీణ్ గోయల్, మోహిత్ అగర్వాల్, ప్రదీప్, సురేష్‌బాబు, రవి, సంతోష్, సోమశేఖర్, రేఖా సోలంకి, వెన్నెల సైక్లిస్ట్ యాత్రలో ఉన్నారు.



యాత్రలో పాల్గొన్న సైక్లిస్టులు

# రైతన్న ప్రయోజనాల కోసం..



మట్టిలో బతుకుతూ.. పైరుని ప్రాణంగా భావించే రైతన్నకు మిగిలేదేంటి? కన్నీళ్లు.. అప్పులే కదా! అతను సుభిక్షంగా ఉంటేనే కదా మన కడుపులు నిండేదనుకున్నారామె. రైతన్న ప్రయోజనాల కోసమే పిహెచ్‌డి చేశారు. మట్టి సారాన్ని క్షణాల్లో తెలిపే సరికొత్త ఆవిష్కరణతో లక్షలమంది రైతన్నలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు రాజమహేంద్రవరానికి చెందిన **డాక్టర్ రాజుల్ మహేశ్వరి.**

సాంకేతికత ఇంతగా అభివృద్ధి చెందినా రైతులు మాత్రం ఎందుకు నష్టపోతున్నారు? అధిక రసాయనాల వాడకంతో భూసారం తగ్గుతోంది. దాన్ని గమనించుకోకుండా పంటలు వేస్తూ వెళ్లినా లాభమేముంది? వీటికి పరిష్కారం చూపించాలనుకున్నా నేను పుట్టి పెరిగింది రాజమహేంద్రవరం. నాన్న గోపీకృష్ణ పేపర్‌మిల్లులో ఉద్యోగి. అమ్మ స్నేహలత మహేశ్వరి భీమవరంలో ఇంజినీరింగ్ పూర్తయ్యాక కొన్నాళ్లు ముంబయిలో పనిచేశా. కొంత అనుభవమొచ్చాక ఐఐటి–బాంబేలో ఎంటెక్ చేశా. చదువయ్యాక పలు కార్పొరేట్ సంస్థల్లో రిసెర్చ్ ప్రాజెక్టులు చేపట్టా. పెళ్లై పాప పుట్టడంతో వాటన్నింటికీ విరామిచ్చా.

**ఆ తపనతోనే..** 16 ఏళ్లు గడిచాయి. సమాజానికి ఏదైనా చేయాలన్న తపన బలంగా వెంటాడింది. అదే 2011లో ఐఐటి బాంబేలో పిహెచ్‌డిలో చేరేలా చేసింది. ఏం చేయాలా అని ఆలోచిస్తున్నప్పుడు వ్యవసాయ రంగం కోసం పనిచేసేవారు తక్కువగా ఉండటం గమనించా. డాక్టరేట్ పట్టా కన్నా నా ప్రయత్నం కొందరికైనా సాయపడాలన్న తపన ఉండేది. మన దేశంలో కోట్లాది రైతులుంటే. మట్టిని పరీక్షించే ల్యాబ్‌లు మాత్రం వేలల్లోనే ఉన్నాయి. అక్కడ కూడా ఫలితాలు రావడానికి రెండు, మూడు వారాలు పడుతుంది. ఈలోగా సగం వ్యవసాయ పనులు అయిపోతాయి. ఐఐటి బాంబే ఎలక్ట్రికల్ విభాగంలో అగ్ని సెన్సార్‌పై పనిచేసిన మొదటి మహిళా విద్యార్థిని. ఆ అనుభవంతో మట్టి సారాన్ని క్షణాల్లో పరీక్షించే సెన్సార్‌ని తయారుచేస్తే బాగుంటుందనిపించింది. దీని కోసం ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, రైతులను కలిశా. ఈ క్రమంలో ప్రొఫెసర్ వి.రామగోపాలరావుతో నా ఆలోచన పంచుకున్నా. 45 ఏళ్ల వయసులో నేను పిహెచ్‌డి చేయడానికి ఆయనెంతో సహకరించారు. అలా సాయిల్ టెస్టింగ్ పోర్టబుల్ డివైస్‌ని డిజైన్ చేయగలిగా. దీనిలో సాయిల్ సొల్యూషన్ వేసిన స్ట్రిప్స్‌ని ఉంచితే చాలు. క్షణాల్లో మట్టిలోని పిహెచ్, ఎలక్ట్రికల్ కండక్టివిటీ, నైట్రేట్, ఫాస్ఫేట్, పొటాషియం వంటివి ఎంత శాతంలో ఉన్నాయో గుర్తించొచ్చు. ఒక్కరోజులోనే పూర్తి ప్రచారం పొందొచ్చు.

**సవాళ్లెన్నో...** సామాన్య రైతుకు అందుబాటులో ఉండేలా.. ఎలక్ట్రో కెమికల్ సాంకేతికతతో 2015లో అరచేతిలో అమరే పరికరాన్ని తయారు చేశా. 2017లో ముంబయిలో 'ప్రాక్సిమల్ సాయిల్‌సెన్స్ టెక్నాలజీస్' ప్రారంభించి. 2022 చివర్లో దీన్ని మార్కెట్‌లో విడుదల చేశా. 50 గ్రాముల్లోపు బరువుండే ఇది ప్రపంచంలోనే అతిచిన్న మట్టి పరీక్ష పరికరం. దేశవ్యాప్తంగా మహీంద్ర, ఐటిసి వంటి పలు కార్పొరేట్ సంస్థలకు, ఇండోనేషియా, మొజాంబిక్, ఉజ్జెకిస్థాన్ తదితర దేశాలకూ ఎగుమతి చేస్తున్నాం. మహారాష్ట్ర ఝార్ఖండ్ తదితర రాష్ట్రాల స్వయం సహాయక బృందాల మహిళలకు శిక్షణ ఇచ్చి ఉపాధి పొందేలా చేస్తున్నా. దీంతో రసాయనరహిత వ్యవసాయం చేయొచ్చు. నా కెరియర్ సజావుగా సాగడానికి మావారు సచిన్‌పాట్కర్. మా పాప శృతి ప్రోత్సాహమెంతో ఉంది. కల కంటే సరిపోదు. దాన్ని సాధించుకోవడానికి.. కుటుంబాన్నీ, కెరీయర్‌ని సమన్వయం చేసుకోవడం కూడా తెలియాలి.



# ఇలా సర్దితే సౌకర్యమే !



మనం ఎక్కువ సమయం గడిపే వంటగది ఏ మాత్రం అసౌకర్యంగా ఉన్నా.. దాని ప్రభావం ఇతర పనులపైనా పడుతుంది. మానసికం గానూ ఒత్తిడికి గురి చేస్తుంది. గది ఎంత చిన్నగా ఉన్నా.. చిన్న చిన్న చిట్కాలతో సౌకర్యవంతంగా తీర్చిదిద్దుకోవచ్చు.

- పదార్థాలన్నీ కనిపించేటట్లు పెట్టుకుంటే.. వంట చేసేటప్పుడు హడావిడి తగ్గుతుంది. అందుకోసం పదార్థాలను పారదర్శకంగా ఉండే సీసాల్లో పోసి స్టిక్కర్ వేస్తే సరి. అలానే నిత్యం అవసరమయ్యే ఉప్పు, కారం, పసుపు, తాలింపు గింజలు వంటి వాటిని చిన్న చిన్న బాటిళ్లలో వేసుకుని ఓ ట్రేలో పెట్టుకోండి. పచ్చళ్లు ఓ దాంట్లో, కాఫీ,టీ పొడి.. పంచదారల్ని మరో దాంట్లోపెడితే సరి. వంట చేసేటప్పుడు అవసరమైనది మాత్రం దగ్గర పెట్టుకుంటే సౌకర్యంగా ఉంటుంది. స్థలమూ సర్దుబాటు అవుతుంది.
- అల్మారాలను సర్దేటప్పుడు వాటి అడుగున సాధారణంగా వార్తాపత్రికలను వేస్తుంటాం. ఇవి కొన్ని రోజులకే పాతబడిపోతాయి. తరచూ మార్చాలంటే తీరిక దొరకదు అలాని వదిలేస్తే. చూడ్డానికీ బాగోదు. ఈ సారి వాటికి బదులుగా చార్ట్‌పేపర్లను వాడి చూడండి. ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయి. అలానే. ప్రత్యేకంగా వస్తోన్న డిజైనర్ షెల్ఫ్ షీట్స్‌నీ ఎంచుకోవచ్చు. వీటి వెనుక ఉన్న కాగితం తీసేస్తే నేరుగా అరలో అతికించేయొచ్చు. జిడ్డూ, నీళ్లూ వంటిపడ్డా. సులువుగా తుడిచేయొచ్చు.
- సరకులు తెచ్చాక కొన్నింటిని సీసాల్లో, డబ్బాల్లో పోస్తాం. మరికొన్ని మాత్రం అవసరమైనపప్పుడు చింపి అలానే పెట్టేస్తుంటాం. ఇలా తెరిచిన ప్యాకెట్లు చాలానే ఉంటాయి. ఇవి వంట గదిని చిందరవందరగా కని పించేలా చేస్తాయి. తర్వాత ఆయా పదార్థాలూ పెద్దగా ఉపయోగపడవు. ఇలాంటి వాటిని పెట్టేందుకు ఓ పెద్ద ప్లాస్టిక్ డబ్బాని ఎంచుకోండి. ఓ సీలర్ కూడా కొనుక్కుంటే ప్యాకెట్లను సీల్‌చేసి అందులో భద్రపరి చేయొచ్చు. అవసరమున్నప్పుడు వాడుకోవచ్చు. ❑

**చెలి చిట్కా**

పకోడీలు మెత్తగా వస్తున్నాయా? సెనగపిండిలో చెంచా వేడి నూనె, చిటికెడు వంటసోడా కలిపితే కరకరలాడతాయి.



# వారెవ్వా 'వి' నెక్ ప్యాటర్న్

చీర ఎంత పెట్టికొన్నామనే రోజులు పోయాయి. బ్లౌజు ఎలా కుట్టిస్తున్నామనేదే అసలు విషయం. అందుకే డిజైనర్ బొటిక్‌లకు బోలెండంత ప్రాధాన్యం. అలాగని, అందరూ హెవీ వర్కు డిజైన్లకే ఓటేస్తున్నారనుకోవద్దు. ఎందుకంటే, ఈ తరం అమ్మాయిలను ఒకప్పటి వింటేజ్ ట్రెండ్.. 'వినెక్' ప్యాటర్న్ మురిపిస్తోంది. మరి వాటినోసారి మీరూ చూసేయండి.









**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో మానసిక సమస్యలు



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

పిల్లల మానసిక ఆరోగ్యం అనేది వారి ప్రాథమిక హక్కు. సరిగా ఆలోచించలేకపోవడం, ప్రవర్తించలేకపోవడం అర్థం చేసులేకపోవడం, అందరిలా ఉండలేకపోవడాన్ని ఆధునిక సమస్యగా పరిగణించవచ్చు. నేడు మానసిక, భావోద్వేగ, ప్రవర్తనా క్రమ రాహిత్యం ఉన్న పిల్లలు 40% మంది 5-15 సంవత్సరాల మధ్య ఉన్నారు. ప్రతి ఐదుగురిలో ఒకరు మానసిక సమస్యతో బాధపడుతున్నారు. సాధారణ మానసిక అనారోగ్యాలు 3 విధాలుగా పిల్లల్లో కన్పిస్తాయి.

**పేనిక్ లేదా భీతిల్లడం:** ఇది అనేక సార్లు వచ్చి కొన్ని నిమిషాల పాటు ఉంటుంది. ఇంట్లో గొడవలు తల్లిదండ్రులు విడిపోవడం, కుటుంబ సభ్యుల అకాల మరణం. వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలు, వాహన ప్రాదాలు, తల్లిదండ్రులు బిజీగా ఉండి పిల్లల్ని సరిగా పట్టించుకోలేకపోవడం కారణాలు.

**ఫోబియా/భయాలు:** వ్యక్తి, ప్రదేశాలు, వస్తువులు, పరిసరాల్ని బట్టి ఉంటుంది.

**అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్స్:** ఏకాగ్రత దెబ్బతీసే ఆలోచనలు మళ్ళీ మళ్ళీ రావడం వల్ల చదువులో, ఆటల్లో వెనకబడి ఒంటరిగా ఉండాలనుకోవడం ఉంటుంది.

పిల్లల మానసిక లక్షణాల్ని బట్టి 5 రకాలుగా విభజించవచ్చు.

**భౌతిక సోమాటిక్ లక్షణాలు :** నొప్పులు, త్వరగా అలిసిపోవడం, ఆకలిలో మార్పు, నిద్రాభంగం, శారీరక ఎదుగుదల లోపాలు, లెర్నింగ్, కమ్యూనికేషన్ లోపాలుంటాయి.

**భావోద్వేగ లక్షణాలు :** విచారం, భయం, నిరాశ, ఒత్తిడి స్కూల్‌కి, బజారుకి పోలేకపోవడం, వణుకు, ఊపిరాడనట్లుండడం, కాళ్ళు చేతులు ముఖంపై పొడుస్తున్నట్లు, చీమలు ప్రాకినట్లుంటుంది.

**ఆలోచన పరమైన లక్షణాలు:** ఎవరో తనకు హాని కల్గచేస్తున్నారనుకోవడం, తన గురించి, తన ఆరోగ్యం గురించి ఎక్కువగా బాధపడడం, అవే ఆలోచనలు పదే పదే రావడం, ఏకాగ్రత ఉండదు.

**ప్రవర్తన పరమైన లక్షణాలు :** ఉద్రేకం టెంపర్‌మెంట్, అల్లరి, మొండితనం, నిరాశ, సంతోషం, మూడ్ ఛేంజ్స్ ఉంటాయి.

**ఊహాజనిత లక్షణాలు:** లేనిపోని భ్రమలతో ఏకాగ్రత ఉండదు.

**జాగ్రత్తలు–చికిత్స :** పిల్లల్లో శారీరక ఎదుగుదలతోపాటు మానసిక ఎదుగుదల కూడా ముఖ్యమే. పిల్లలకి ధైర్యం కల్గించి ఆత్మ స్థైర్యాన్ని కల్గించాలి. ప్రీ స్కూల్లో, స్కూల్ వాతావరణంలోనే మెజారిటీ ప్రవర్తన రుగ్మతల్ని నివారాంచడం సాధ్యమవుతుంది. పిల్లలకి సరైన అలవాట్లు (నిద్ర, ఆహారం, ఎక్సర్‌సైజ్) నేర్పించాలి. తప్పు చేస్తే సున్ని తంగా మందలించి సరిదిద్దాలి. పిల్లల్ని కొట్టడం, తిట్టడం, పనిష్మెంట్ ఇవ్వరాదు. ప్రేమగా చెప్పాలి. పిల్లలు ప్రతిదీ పేరెంట్స్ ని, టీచర్లని చూసి నేర్చుకుం టారు. కాబట్టి ఆరి ముందు గొడవలు పడడం, అరుచుకోవడం చేయరాదు. ఎన్ని టెన్షన్లు ఉన్నా వాటిని పిల్లలపై చూపకూడదు. వ్యాధి కోణాలు ఎంతకాలం, ఎంత ఎక్కువ ఉన్నాయి అని గమనించాలి. చదువుల్లో, ఆటల్లో పోటీ తత్వం లేకుండా, స్ట్రెస్ లేకుండా చేయాలి. అర్థం కానివి అడిగినప్పుడు వారికి అర్థం అయ్యేటట్లు చెప్పాలి. ❑



# కాకర రసంతో చుండ్రు దూరం !



**కాకర చేదుగా ఉంటుందన్న మాటేకానీ కాకరకాయ ఎంత ఆరోగ్యభరితమో మనందరికీ తెలుసు దీనిలో పొటాషియం, క్యాల్షియం, ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉండి, కురుల సంరక్షణకూ సాయపడుతుంది.**

- చుండ్రు పెరగడానికి కాలుష్యం కూడా ఒక కారణమే. దీని నివారణకు పావుకప్పు కాకరరసంలో, రెండు చెంచాల నిమ్మరసం, కాస్త జీలకర్ర పొడి కలిపి మాడుకి బాగా పట్టించాలి. పావుగంటాగి, గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే సరి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే ఫలితం ఉంటుంది.
- పొడిబారిన జుట్టుకి తేమనందించడంలో కాకర ముం దుంటుంది. ఇందుకు పావుకప్పు పెరుగులో రెండు చెంచాల కాకర రసం, చెంచా నిమ్మరసం వేసి బాగా కలపాలి. దీన్ని మాడు నుంచి చివర్ల వరకు పట్టించాలి. సమయ ఉంటే వేళ్లతో మాడుపై మర్దనా చేస్తే మరీ మంచిది. అరగంటయ్యాక గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా చేస్తే కురులకు తేమఅది పట్టులా మెరుస్తాయి.
- పావు కప్పు కాకర రసానికి కొద్దిగా కొబ్బరినూనె కలిపి జుట్టు మెత్తానికి పట్టించి ఐదు నిమిషాలు మృదువుగా మర్దనా చేయాలి. అరగంటాగి గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. వారానికి రెండుసార్లు ఇలా చేస్తే జుట్టురాలే సమస్య తగ్గుతుంది. ❑

**ఆధ్యాత్మికం**

# సనాతన ధర్మం ఉత్తమ మార్గం ..



**అన్ని ధర్మములు కంటే** సనాతన ధర్మం గొప్పది మానవ జీవితం విలువలు గురించి ప్రభోదించే ప్రధాన సందేశం ఈ సనాతన ధర్మం ఈ నడవడికను అనుసరిచండంతో ఉత్తమ సుగుణాలు అలవర్చుకోవాలి. అందుకే మానవుడు సనాతన ధర్మం పాటించాలి. దైనందిక జీవనంలో మానవుడు సత్య, ధర్మ, శాంతి ప్రేమలతో ప్రతి నిత్యం మసలుకోవాలి. సనాతన ధర్మంతో ప్రతి నిత్యం ఉండడం మానవుడు అలవాటు చేసుకోవాలి. ఇతరుల క్షేమం కోరుకోవాలి. దయా గుణం, ధర్మ గుణం, దాన గుణం కలిగి ఉండాలి. అట్టివారు విశ్వ వ్యాప్తంగా కీర్తింపబడతారు. మహనీయుల చరిత్ర సనాతన ధర్మంతో ముడిపడి వున్నది. మనిషిని ఉన్నత స్థానంలో నిలబెడుతుంది. మానవత్వంతో అందరూ మసలుకోవాలి. అప్పుడే ఈ జీవితానికి సార్థకత అని గ్రహించాలి. విలువైన మానవ జీవితం యొక్క విలువలు తెలుసుకోవాలి. ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదు. అవి అందరూ గ్రహించాలి. శాశ్వతం కాని ఈ దేహంపై మోహం ఎందులకు ఇతరుల సేవ కోసం మనం కొంత సమయం కేటాయించాలి. తన స్వార్థం, తన వారు తన అనేది వదులుకోవాలి అన్న నగ్న సత్యం సనాతన ధర్మం మనకు ప్రబోధిస్తుంది. మహనీయులు స్వామి వివేకానంత, రామకృష్ణ పరమహంస బోధనలులో మనకు ఇవే కనిపిస్తాయి వినిపిస్తాయి. సర్వ ధర్మములలో సనాతన ధర్మం ఒకటి. ధర్మరాజు సనాతన ధర్మం పాటించి లోకానికి ధర్మారాజు అయ్యాడు. సత్యం పాటించిన వారందరూ సనాతన ధర్మం విశిష్టత తెలుసు కోగాలిగారు అట్టి సనాతన ధర్మం మనం కాపాడాలి. హిందూ సంస్కృతికి నిదర్శనం సనాతన ధర్మం.

**- ఎల్. ప్రఫుల్ల చంద్ర**

# ఐస్‌వాటర్‌తో ముఖ సౌందర్యం

**ఇంతవరకు ఎన్నో క్రీమ్‌లు,** సౌందర్య లేపనాలు ట్రై చేసి ఉంటారు. కాని ఆవన్నీ కూడా ఈ ఐస్ వాటర్ ట్రిక్ ముందు అంటున్నారు సౌందర్య నిపుణులు. సెలబ్రెటీలు నుంచి ప్రముఖుల వరకు ఈ ఐస్‌వాటర్ ట్రిక్‌ని ఫాలో అవుతుంటారట. అందువల్ల వాళ్లంతా నలభైలలో కూడా టీనేజ్‌లో ఉన్నట్లే కనిపించేందుకు రీజన్ ఇదేనట. అసలు ఐస్‌వాటర్ చర్మ సౌందర్యాన్ని కాపాడటం ఏంటీ? కామెడీగా అని కొట్టిపారేయకండి. ఇది ఎంత మేలు చేస్తుందంటే.. ఉదయం లేచిన వెంటనే మీ ముఖాన్ని కొద్ది సేపు ఐస్‌వాటర్‌లో డిప్‌చేసి ఉంచితే ఒక్కసారిగా నిద్రమత్తుతో ఉన్న ముఖం క్షణాల్లో ఫ్రెష్‌గా కనిపిస్తుంది. అది ముఖంపై ఉండే రంధ్రాలను బిగుతుగా చేస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే చిన్న రంధ్రాలతో అసహ్యంగా కనిపిస్తున్న చర్మానికి ఇది చక్కటి రెమిడీ అని చెప్పొచ్చు. అయితే ఈ చల్లటి వాటర్‌తో ముఖాన్ని రుద్దకపోవడమే మంచిది. ఎందుకంటే పొడిగా అయ్యి ర్యాష్ వచ్చే ప్రమాదం ఉంది. ఓ రెండు నుంచి మూడు నిమిషాలు ముఖాన్ని చల్లటి నీటిలో ఉంచితే ముఖం గ్లాస్ స్కిన్‌లా మెరుస్తూ తాజాగా కనిపిస్తుంది.





# 43 బంతుల్లో 193 పరుగులు

## ప్రపంచరికార్డు బ్రేక్‌చేసిన క్రికెటర్ హాంజా సలీమ్

**మలాగా(స్పెయిన్):** టి10 క్రికెట్ చరిత్రలో వ్యక్తిగత అత్యధిక స్కోరు ప్రపంచ రికార్డు నమోదయింది. ఎడమచేతి వాటం బ్యాటర్ హాంజా సలీమ్ రికార్డు సాధించాడు. 43 బంతుల్లో ఏకంగా 193 పరుగులుచేసి ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక రన్స్ చేసిన క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. యూరోపియన్ టి10 లీగ్‌లో కాటలున్యా జాగ్వార్ తరపున ఆడుతున్న సలీమ్ సోహల్ హాస్పటల్టెట్ జట్టుపై ఈ ఘనత సాధించాడు. హాంజా సలీమ్ సిక్సర్లు, బౌండరీలతో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆతడు 22 సిక్సర్లు, 14 బౌండరీలు బాదాడు. ఆతడు ఆడిన 43 బంతుల్లో 36 బంతుల్ని బౌండరీకి తరలించాడు. అంతకుముందు టి10 క్రికెట్‌లో వ్యక్తిగత స్కోరు 163గా ఉంది. ఈరికార్డును సలీమ్ బ్రేక్‌చేసాడు. ముందు బానయటింగ్‌చేసిన కాటలున్యా జాగ్వార్ పది ఓవర్లలో వికెట్‌నష్టపోకుండా 257 పరుగులుచేసింది. హాంజా సలీమ్‌కి తోడుగా వచ్చిన మరో ఓపెనర్ యాసిర్ ఆలీ 19 బంతుల్లో 58 పరుగులుచేసాడు. భారత ఛేదనకు దిగిన సోలహాల్ హాస్పటల్టెట్ పది ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 104 పరుగులే చేసింది. బానయటుతో విధ్వంసంచేసిన హాంజా సలీమ్ మూడు వికెట్లు తీయడం విశేషం. సోహాల్ జట్టులో షాజద్ 22చేసిన పరుగులే అత్యధిక స్కోరు. ఆతడు 13 బంతుల్లో రెండురన్స్‌చేసాడు. హాస్పటల్టెట్ జట్టుపై గెలిచిన ఉత్సాహంతో కాటలున్యా జాగ్వార్ మరో విజయం సాధించింది. బెంగాలీ సీసి జట్టుతోజరిగిన మ్యాచ్‌లో గెలిచింది.

# మోతేరా పిచ్‌కు ఐసిసి యావరేజ్ రేటింగ్



**న్యూఢిల్లీ:** భారత్‌లోజరిగిన వన్డే ప్రపంచకప్ నరకికెట్ అభిమానులకు ఎంతో ఉత్కంఠ కలిగించింది. టీమిండియా వరుసగా పది మ్యాచ్‌లు గెలిచి ఫైనల్‌కు చేరినా ఆసీస్ విజేతగా నిలిచి కప్పును గెలిచింది. ఇరుజట్లమధ్య జరిగిన ఫైనల్‌కోసం వినియోగించిపిచ్‌తోపాటు కీలక మ్యాచ్‌లకు సంబంధించినపిచ్‌ల రేటింగ్‌ను ఐసిసి తాజాగా విడుదలచేసింది. భారత్ ఆసీస్ ఫైనల్ మ్యాచ్ జరిగిన మోతేరా పిచ్‌కు ఐసిసి యావరేజ్ రేటింగ్ ఇచ్చింది. పిచ్ చాలా మందకొడిగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఔట్‌ఫీల్డ్‌మాత్రం చాలా బాగుందని ఐసిసి మానయచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ వెల్లడించాడు.

తొలుత బ్యాటింగ్‌చేసిన టీమిండియా 50 ఓవర్లలో 240 పరుగులు మాత్రమే చేసింది. ఆ తర్వాత లక్ష్యఛేదనలో ఆసీస్ నాలుగు వికెట్లను నష్టపోయి 43 ఓవర్లకే లక్ష్యం ఛేదించింది. వాంఖడే పిచ్‌ను కూడా మార్చారంటూ కథనాలు రావడంతో ఐసిసి అధికారులు స్పష్టత ఇచ్చారు. కొత్తపిచ్‌కు బదులు వాడిన పిచ్‌పై మ్యాయచ్‌ను నిర్వహించారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నరకమంలో ఆపిచ్‌కు ఐసిసి బెస్ట్ పిచ్ అని రేటింగ్ ఇచ్చింది. రెండో సెమీస్ జరిగిన కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్‌కు యావరేజ్ రేటింగ్ దక్కింది.

ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా మధ్య రెండో సెమీస్ జరిగిన సంగతి తెలిసిందే. స్వల్ప స్కోర్లు నమోదయిన ఆ మ్యాచ్‌లో ఆసీస్ విజయం సాధించింది. ఐసిసి రిఫరీ జవగళ్ శ్రీనాథ్ ఈడెన్ గార్డెన్స్‌మైదానం ఔట్‌ఫీల్డ్‌కు వెరీగుడ్ అనిరేటింగ్ ఇచ్చాడు. టీమిండియా దేశవ్యాప్తంగా తొమ్మిదిమైదానాల్లో తొమ్మిది లీగ్ మానయచ్‌లు ఆడింది. కోల్‌కత్తా, లక్నో, అహ్మదాబాద్, చెన్నై మైదానాల్లో జరిగిన మ్యాచ్‌లకు వాడిన పిచ్‌లన్నింటికీ కూడా ఐసిసి యావరేజ్‌రేటింగ్ ఇచ్చింది.



## ప్రొటీస్ సిరీస్ తొలిమ్యాచ్‌కు

# వరుణ గండం!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాలోని డర్బన్ కింగ్స్‌మీడ్‌లో జరిగే భారత్ తొలి టి20 మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉండటంతో మ్యాచ్ డౌటే అని ఆందోళన కలుగుతోంది. వన్డే వరల్డ్‌కప్ చేజార్చుకున్న భారత క్రికెట్ జట్టు తర్వాత ఆసీస్‌తో టి20 సిరీస్‌ను సొంతంచేసుకుని కొంత రికవరీ అయింది. ఇపుడు ప్రొటీస్ టూరుకు సిద్ధం అయింది. డర్బన్‌లోని కింగ్స్‌మీడ్ గ్రౌండ్‌లో దక్షిణాఫ్రికాతో తొలి టి20 ఆడుతుంది. అయితే ఆదివారం జరిగే ఈమ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది. ఈటీ20 సిరీస్‌కోసం భారత క్రికెటర్లు ఇప్పటికే డర్బన్‌కు చేరుకున్నారు.

అయితేవిమానం దిగినప్లేయర్లను వర్షం పలకరించింది. అందరూ తలపై లగేజి బ్యాగ్స్ పెట్టుకుని బస్సు వద్దకు పరుగులు తీసారు. మరో రెండురోజులు కూడా డర్బన్‌లో వాతావరణం ఇలాగే ఉంటుందని అంచనా. ఫస్ట్ మ్యాచ్ జరిగే ఆదివారంకూడా వర్షం వస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది. అందు వల్ల ఈమ్యాచ్ ఆపేసే అవకాశాలుకూడాఉన్నాయి. డర్బన్ వాతావరణంలో తేమ ఎక్కువ ఉంటుంది. ఉష్ణోగ్రత 21 డిగ్రీలవరకూ ఉండవచ్చు. ఈ పరిస్థితి ప్లేయర్స్‌కు అంత వీలుకాదని తెలుస్తోంది. తొలిమ్యాచ్ రాత్రి 9.30గంటలకు జరగాల్సి ఉంది. రెండో టి20 ఈనెల 12వ తేదీ రాత్రి 9.30కి గ్కెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్‌లో జరుగుతుంది. మూడో టి20 ఈనెల 14నఅదే టైమ్‌కు జోహాన్స్ బర్గ్‌లోని న్యూవాండర్స్ స్టేడియంలో జరుగుతుంది.

# పంజాబ్ కింగ్స్‌కు మళ్లీ సంజయ్‌బంగార్!

**అమృత్‌సర్:** ఐపిఎల్ 2024 సీజన్‌కుముందు పంజాబ్ కింగ్స్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ జట్టు క్రికెట్ డెవలప్‌మెంట్ హెడ్‌గా టీమిండియా మాజీ ఆటగాడు సంజయ్ బంగర్‌ను నియమించింది. పంజాబ్ ఫ్రాంచైజీతో బంగర్ జతకట్టడం మొదటిసారేమీ కాదు. 2014 సీజన్‌లో పంజాబ్‌కు అసిస్టెంట్‌కోచ్‌గా, 2015, 2016 సీజన్లలో హెడ్‌కోచ్‌గాను పనిచేసాడు.

వచ్చే ఏడాదిసీజన్‌లోప్రధాన కోచ్‌ట్రెవర్ బేలిస్‌తో కలిసి బంగర్ పనిచేస్తాడు. పంజాబ్ డెవలప్‌మెంట్ హెడ్‌గా బాధ్యతలు చేపట్టడంపట్ల బంగర్ సంతోషం ప్రకటించాడు. మరోసారి పంజాబ్‌ఫ్రాంచైజీతో కలిసి పనిచేయడం మంచి పరిణామంగా పేర్కొన్నాడు. మేం ఈ ఏడాది తక్కువమంది ప్లేయర్లను విడుదలచేసామని, మా జట్టులోప్రస్తుతం అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారని, అన్ని విభాగాల్లో మా జట్టు పటిష్టంగా ఉందని, రాబోయే సీజన్‌లో విజయం సాధించేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తామని బంగర్ వెల్లడించాడు. ఐపిఎల్ 2024 సీజన్‌కు సంబంధించినమ ఇనీ వేలం డిసెంబరు19న దుబాయ్ వేదికగా జరుగుతుంది.

# ఆసియాకప్‌లో టీమిండియా బోణీ

## ఏడు వికెట్ల తేడాతో అఫ్ఘాన్ జట్టు ఓటమి



**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్‌లో టీమిండియా బోణీ కొట్టింది. దుబాయ్ వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తోజరిగిన తొలి మ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో భారత యువ జట్టు ఘనవిజయం సాధించింది. భారత విజయంలో కెప్టెన్ కులకర్ణి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో కీలకపాత్ర పోషించాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘనిస్థాన్ 50 ఓవర్లలో 173 పరుగులకే ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో రాజ్ లింబానీ, కులకర్ణి తలామూడు వికెట్లు తీసి ఆఫ్ఘన్ పతనాన్ని శాసించగా నమన్ తివారీ రెండు వికెట్లు తీసాడు. ఆఫ్ఘన్ బ్యాటర్లలో ఓపెనర్ జమ్షిద్ జద్రాన్ 43 పరుగులతో టాప్ స్కోరరుగా నిలిచాడు. అనంతరం 174 పరుగుల స్వల్పలక్ష్యంతో బరిలోకిదిగిన టీమిండియా 37.3 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి లక్ష్యం ఛేదించింది. భారత ఇన్నింగ్స్‌లో కెప్టెన్ కులకర్ణి(70) పరుగులతో అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్‌చేసాడు. ఆతడితో పాటు ముషీర్‌ఖాన్ 489 పరుగులతో రాణించాడు. ఇక టీమిండియా తమ తదుపరి మానయచ్‌లో డిసెంబరు పదిన దాయాది పాకిస్థాన్‌తో తలపడనుంది.

# వాణిజ్యం

# ఐదోసారి వడ్డీరేట్లు యథాతథం..

**ముంబై, డిసెంబరు 8:** కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంతదాస్ శుక్రవారం వెల్లడించారు. దీంతో రెపోరేటు 6.5శాతం వద్ద స్థిరంగా కొనసాగనుంది. కీలక రేట్లలో ఎలాంటి మారునప చేయకపోవడం వరుసగా ఇది ఐదోసారి. బుధవారం ప్రారంభమైన ఆర్‌బిఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను శక్తికాంత దాస్ శుక్రవారం ప్రకటించారు. భారత ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోంది. దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు పటిష్టంగా ఉన్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరం రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. 2023-24 మూడో త్రైమాసికంలో ఇది 5.6 శాతంగా, నాలుగో త్రైమాసికంలో 5.2శాతం ఉండొచ్చని తెలిపింది. లక్ష్యిత పరిధి అయిన నాలుగు శాతానికి ఇంకా చేరుకోవాల్సి ఉందని పేర్కొంది. 2023-24లో దేశ జిడిపి వృద్ధిరేటు అంచనాలను 6.5శాతం నుంచి 7శాతానికి ఆర్‌బిఐ పెంచింది. మూడో త్రైమాసికంలో ఇది 6.5శాతంగా, నాలుగో త్రైమాసికంలో 6శాతంగా ఉండొచ్చని తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.7శాతం, 6.5శాతం, 6.4 శాతంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. వర్ధమాన ఆర్థిక వ్యవస్థ కరెన్సీలతో పోలిస్తే రూపాయి విలువలో ఒడుదుడుకులు చాలా తక్కువగా ఉన్నాయని దాస్ తెలిపారు. 2023 డిసెంబరు 1 నాటికి భారత విదేశీ మారక నిల్వలు 604 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. డిజిటల్ రుణాల్లో మరింత పారదర్శకత తెచ్చేలా రుణ ఉత్పత్తులను అందించే వెబ్ అగ్రిగేటర్ల కోసం ఆర్‌బిఐ మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు.



# ఐపిఒకు ఇండియా షెల్టర్ ఫైనాన్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** గృహ రుణాలు అందించే ఇండియా షెల్టర్ ఫైనాన్స్ ఐపిఒ డిసెంబరు 13న ప్రారంభం కానుంది. డిసెంబరు 15 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ఐపిఒ షేరు ధరల శ్రేణిని రూ.469-493గా నిర్ణయించారు. గరిష్ట ధర వద్ద మొత్తం రూ.1,200 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఈ ఐపిఒలో రూ.800 కోట్ల విలువ చేసే కొత్త షేర్లను ఇండియా షెల్టర్ ఫైనాన్స్ జారీచేయనుంది. మరో రూ.400 కోట్ల విలువ చేసే షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద అందుబాటులో ఉంచుతున్నారు. క్యాటలిస్ట్ ట్రస్టీషిప్ లిమిటెడ్, మ్యాడిసన్ ఇండియా ఆపర్చునిటీస్-4, నెక్సస్ వెంచర్స్ 3 లిమిటెడ్, నెక్సస్ ఆపర్చునిటీ ఫండ్ 2 లిమిటెడ్, ఎంఐఒ స్టారాక్ ప్రమోటర్లు తమ షేర్లను ఆఫర్ ఫర్ సేల్‌లో విక్రయిస్తున్నారు. ఈ ఐపిఒ ద్వారా సమకూరిన నిధులను ఇండియా షెల్టర్ ఫైనాన్స్ తమ భవిష్యత్ మూలధన అవసరాలు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. తాజా పబ్లిక్ ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో సగం వరకు అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించారు. ఇన్వెస్టర్లు గరిష్టంగా 30 షేర్లకు బిడ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ట ధర వద్ద రూ.14,790 పెట్టుబడిగా పెట్టాలి. వెస్ట్‌బ్రిడ్జ్ కేపిటల్, నెక్సస్ వెంచర్ పార్ట్‌నర్స్ మద్దతు ఉన్న ఇండియా షెల్టర్ ఫైనాన్స్, రిటైల్ గృహ రుణాలు జారీ చేస్తుంటుంది. ఈ కంపెనీకి బలమైన టెక్నాలజీ మౌలిక వసతులు, విస్తృత పంపిణీ నెట్‌వర్క్ ఉంది. స్వయం ఉపాధి కస్టమర్లే లక్ష్యంగా ఇది సేవలందిస్తోంది. అల్ప, మధ్యాదాయ వర్గాల్లో తొలిసారి గృహ రుణం తీసుకుంటున్న వారిపై ప్రధానంగా దృష్టిసారిస్తుంది.




# ప్రజ్ ఇండస్ట్రీస్ షేర్లు భారీ పతనం

**ముంబై, డిసెంబరు 8:** దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షభావం కారణంగా ఈ సంవత్సరం చెరకు దిగుబడి తగ్గింది. దీంతో దేశీయంగా చక్కెర కొరత ఏర్పడింది. దీంతో ప్రభుత్వం ఎగుమతులపై ఆంక్షలు విధించింది. అయినప్పటికీ చక్కెర కొరత కొనసాగడంతో చెరకు నుంచి ఇథనాల్ ఉత్పత్తిని అరికట్టాలని భావిస్తోంది. దీంతో చక్కెర నుంచి ఇథనాల్ తయారు చేసే కంపెనీల షేర్లు పడిపోతున్నాయి. శుక్రవారం ప్రజ్ ఇండస్ట్రీస్ దాదాపు 8శాతం నష్టపోయింది. 2023-24లో ఇథనాల్ ఉత్పత్తికి చెరకు రసం లేదా చక్కెర సిరప్‌ను ఉపయోగించకుండా ఉండాలని అన్ని చక్కెర కర్మాగారాలు, డిస్టిలరీలను ఆదేశిస్తూ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. 'గత త్రైమాసికాల్లోఇథనాల్‌లోకి మళ్లించడం చాలా అర్థవంతంగా ఉంది. చక్కెర కంపెనీలకు మార్జిన్ అక్రెటివ్ ఉంది. ఇథనాల్ సేకరణలో మందగమనం ఉన్నందున అటువంటి అభివృద్ధి చక్కెర కంపెనీలకు మంచిది కాదు. ఓఎంసిలు, దాని మార్జిన్‌లపై ప్రభావం చూపుతుంది' అని ఫిస్డమ్ రీసెర్చ్ హెడ్ నిరవ్ కర్కేరా తెలిపారు. అనేక చక్కెర కంపెనీలు తమ ఆదాయాల్లో గణనీయమైన వాటా కోసం ఇథనాల్ ఉత్పత్తిపై ఆధారపడతాయి. ప్రజ్ ఇండస్ట్రీస్ భారతదేశంలో దేశీయ ఇథనాల్ తయారు చేయడంలో బలమైన అధిక వాటా కలిగి ఉంది. ప్రజ్ ఇండస్ట్రీస్ దాదాపు 60-65 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ తన ఆదాయంలో 75శాతం బయో-ఎనర్జీ విభాగం నుంచి ఉత్పత్తి చేసింది. ప్రభుత్వం నిర్ణయంతో ప్రజ్ ఇండస్ట్రీస్ స్టాక్‌పై ఒత్తిడి కొనసాగుతోంది.




# యుపిఐ లిమిట్ రూ.5 లక్షలకు పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** దేశంలో ఆన్‌లైన్ చెల్లింపులు ఏటికేడాది పెరుగుతున్నాయి. అదే సమయంలో మోసాలు కూడా పెరుగుతున్నాయి. దీంతో ఆర్‌బిఐ యుపిఐ చెల్లింపు విధానంలో ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ మార్పులు చేర్పులు చేస్తోంది. ఇదే క్రమంలో శుక్రవారం జరిగిన ఆర్‌బిఐ ద్రవ్య పరపతి సమీక్షలో కీలక నిర్ణయం తీసుకుంది. ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చేసే చెల్లింపుల పరిమితిని భారీగా పెంచుతూ ఆర్‌బిఐ కీలక నిర్ణయం వెలువరించింది. దేశంలో యుపిఐకి సంబంధించి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ రెండు ప్రకటనలు చేశారు. ఇందులో మొదటిది ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థకు సంబంధించి ఓ ప్రత్యేక నిర్ణయం కాగా, మరొకటి యుపిఐ వ్యవస్థకు సంబంధించింది. మొదటి నిర్ణయం ప్రకారం ఇకపై ఆసుపత్రులు, విద్యాసంస్థలకు చేసే




చెల్లింపులను ప్రస్తుతం ఉన్న లక్ష రూపాయల నుంచి 5 లక్షలకు పెంచారు. విద్య, ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాల కోసం ఎక్కువ మొత్తంలో యూజర్లు చెల్లింపులు చేయడానికి ఇది ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మరోవైపు కొన్ని నిర్ణీత వర్గాలకు చేసే రిపీటెడ్ చెల్లింపుల కోసం ఆన్‌లైన్ ఇ-ఇన్‌స్ట్రక్షన్ పరిమితిని కూడా పెంచుతూ ఆర్‌బిఐ మరో నిర్ణయం తీసుకుంది. ఇందులో మ్యూచువల్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్‌లు, ఇన్సూరెన్స్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌లు, క్రెడిట్ కార్డు రీపేమెంట్‌లు ఉన్నాయి. ఇలా రిపీట్ పేమెంట్స్ చేసే పరిమితిని లక్ష రూపాయలకు పెంచారు. ప్రస్తుతం 15వేలకు మించి తరచుగా చేసే పేమెంట్స్‌కు అదనపు ప్రామాణీకరణ అవసరం అవుతుంది. దీన్ని ఇప్పుడు లక్షకు పెంచారు.

# అర్బన్ బ్యాంకు లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బిఐ

**ముంబై, డిసెంబరు 8:** గత కొన్ని రోజులుగా ప్రభుత్వ, ప్రైవేట్ అనే తేడాలేకుండా నిబంధనలు అతిక్రమించిన బ్యాంకుల లైసెన్స్ క్యాన్సిల్ చేయడం, లేదా భారీ జరిమానాలు విధించడం వంటి కఠిన చర్యలు తీసుకుంటున్న రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాజాగా మరో బ్యాంకు లైసెన్స్ రద్దు చేస్తూ, ఉత్తర్వులు జారీచేసింది. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌లోని అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ లైసెన్స్‌ను ఆర్‌బిఐ క్యాన్సిల్ చేసింది. ఈ బ్యాంకుకు సరైన ఆదాయం లేకపోవడమే కాకుండా ఆదాయ మార్గాలు వచ్చే అవకాశాలు కూడా బాగా క్షీణించడంతో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్యాంకు లైసెన్స్ రద్దు చేయడంతో లావాదేవీలన్నీ కూడా వెంటనే నిలిపివేయాలని రిజర్వ్ బ్యాంకు ఆదేశించింది. అయితే కస్టమర్లు ఆందోళన చెందకుండా ఉండడానికి ప్రతి డిపాజిటర్ డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ నుంచి రూ.5 లక్షల బీమా క్లెయిమ్ స్వీకరించడానికి అర్హులని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడం ఇదే మొదటి సారి కాదు, గత కొన్నిరోజులకు ముందు కొల్లాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'శంకర్రావు పూజారి నూతన్ నగరి సహకారి బ్యాంకు లిమిటెడ్' లైసెన్స్‌రద్దు చేస్తూ ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీచేసింది. అంతే కాకుండా బ్యాంకు ఆఫ్ అమెరికా, ఎన్ఎ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు లిమిటెడ్ వంటి వాటికి భారీ జరిమానాలు విధించింది.

# ఉల్లి ఎగుమతులపై కేంద్రం నిషేధం..

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** దేశంలో ఉల్లి ధరలు మళ్లీ మండిపోతున్నాయి. చాలా రాష్ట్రాల్లో కిలో ఉల్లి కనీస ధర రూ.50పైనే పలుకుతోంది. దీంతో వీటి ధరల కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2024 మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫన ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశీయంగా ఉల్లి అందుబాటులో ఉంచడంతో పాటు ధరలు అదుపు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. శుక్రవారం డిసెంబర్ 8 నుంచే ఈ నిషేధం అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అయితే ఇందులో కొన్ని మినహాయింపులు కల్పించింది. ఈ నోటిఫికేషన్‌కు ముందే ఓడల్లో లోడ్ అయిన ఉల్లిని, ఇప్పటికే కస్టమ్స్‌కు అప్పగించిన ఉల్లి లోడ్‌ను ఎగుమతి చేసుకోవచ్చని డిజిఎఫ్‌టి వెల్లడించింది. అయితే ఇతర దేశాల అభ్యర్థనల మేరకు భారత ప్రభుత్వం అనుమతిస్తే, ఆయా దేశాలకు ఉల్లి ఎగుమతులు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. దేశీయ మార్కెట్లలో ఉల్లి ధరలను అదుపు చేసేందుకు ఇటీవల కేంద్రం పలుమార్లు ఎగుమతుల పాలసీని సవరించిన విషయం విదితమే. ఈ యేడాది ఆగస్టులో ఉల్లి ఎగుమతులపై 40శాతం కస్టమ్స్ సుంకాన్ని విధించింది. ఆ తర్వాత అక్టోబర్‌లో దాన్ని సవరిస్తూ, ఉల్లికి కనీస ఎగుమతి ధరలను 800 డాలర్లుగా నిర్ణయించింది. తాజాగా ఎగుమతుల పై నిషేధం అమల్లోకి తెచ్చింది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. కీలక వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించడంతో సూచీలు శుక్రవారం సరికొత్త గరిష్టాలను తాకాయి. చివరికి సెన్సెక్స్ 303.91 పాయింట్లు పెరిగి 69,825.60పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 68.25 పాయింట్లు పెరిగి 20,969.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.38 వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, యాక్సిస్‌బ్యాంకు, ఐసిఐసిఐబ్యాంకు టైటాన్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్అండ్‌టి, ఎస్‌బిఐ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ టాటా మోటార్స్, నెస్లే, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.